ఆంధ్రసచిత్రవార
పత్రిక
9-11-62 25 నయాపైసలు

'వేసక్టమీ'





త్వరలో ప్రారంభం!

డిటెక్టివ్ సీరియల్ కథ!

(వాస్తవమైన కథ)

రచయిత: శ్రీ 'యూ'

మరికొన్ని వివరాలు పైసంచికలో

ఉత్తరాలు

దీపావళి సంచిక

అబ్బ ! ఎంత బావుందండీ దీపావళి సంచిక. ఇంత ఘనంగా వుంటుందని అనుకోనేలేదే ! రమ్యమైన గేయాలు, మధురమైన కథలు, చక్కటి వ్యాసాలు, ముఖ్యంగా బాపుగారి ముఖచిత్రం యీ ప్రత్యేక సంచిక కెంతో వెలుగు తెచ్చాయి. శుభప్రదమైన దీపావళి సందర్భమున యిటువంటి ప్రత్యేక సంచిక అందించినందులకు మీకు అభివందనములు.

యస్. శేషు (వెల్లిమంద)

* * *

దీపావళి ప్రత్యేక సంచిక చూడ ముచ్చటగా ఉంది. ముఖ్యంగా కథలకు వేసిన బొమ్మలు బ్రహ్మాండంగా ఉన్నాయి. ఇక ముఖచిత్రాలకు సినీతారలకు స్వస్తి చెప్పి బాపూగారి బొమ్మలే వేస్తారని ఆశిస్తున్నాను.

కె. యల్. యన్. శాస్త్రి (అయినాపురం)

* * *

మీ ఆంధ్రపత్రిక నేటి దీపావళికి సర్వాలంకార సుందరిలా నాట్యమాడుతూ మా గృహాన ప్రవేశించింది. తక్కువ వెలతో ఎక్కువపేజీలతో, అత్యంత ఆకర్షణతోనిండి, మా ఇంటికి మీ పత్రికయే దీపాల వెలుగు సమకూర్చింది.

కె. పి. రావు (తెలకపల్లి)

* * *

'కథలతో'—కళ, కళలాడుతూ— కార్టూనులతో— కాలక్షేపంచేస్తూ "ఢిల్లీలేఖ"— రాజధాని కబుర్లు"—వర్ణించుకుంటూ 'కథకానికథ''—'కుమారి కళ', 'సరాగమాలతో'— సంతోషపరుస్తూ 'చదువులరావు'— 'చిత్రవ్యక్తులు' 'వింత ప్రదేశములు' విశదపరుస్తూ 'మనం— మనదేహస్థితి'లో 'యువ ప్రపంచం' వూగిసలాడగ 'హమేషా — తమాషా'తో 'పొట్టికథల' 'మడికట్టు' గుట్టులతో 'వనితావాణి తయారంతో వారం, వారం, వచ్చుచుండెదవు— వచ్చి, మాకు విజ్ఞానం, వినోదం, ఇచ్చుచుండే పత్రికామతల్లీ, నీ కివే నాశుభాశీస్సులు.

ఎల్. నరసింహారావునాయుడు (ఇప్పిలి)

ము ఖ చి త్రం

శ్రీ బాపు వేసిన ముఖచిత్రము బాగున్నదనే చెప్పాలి. కాని ఎడమచేతితో ప్రమిదను వెలిగించటము అసమంజసముగా యున్నదంటాము. మీరు ఏమంటారు ?

దుడకా యోగానందరావు (బాపట్ల)

* * *

"ఆకర్షణీయమైన ముఖచిత్రంతో అత్యంత శోభాయమానంగా వెలువడిన ఆంధ్ర సచిత్ర వార పత్రిక దీపావళి ప్రత్యేకసంచిక చాలాబాగుంది. పేజీలు ఎక్కువచేసినా ఖరీదు హెచ్చింపకపోవడం గమనార్హం.

బి. యన్. రావు (కాకినాడ)

క థ లు

దీపావళి కథల పోటీలో మొదటి బహుమతి పొందినకథ "మమత" ఆనందంతో చదివాను. ఈ కథ వాస్తవికతకు చాలా దగ్గరగా ఉంది. కొద్ది కాలం క్రిందట ఏదో పుస్తకంలో చదివినట్లు జ్ఞాపకం, "భార్యప్రేమలో భర్త ఆర్థికోన్నతి ప్రధానం అయితే, తల్లిప్రేమలో పుత్రుని దీనస్థితి ప్రాముఖ్యం వహిస్తుంది" అని. "మమత" కథలో పార్వతమ్మగారు సుందరంమీద మమత పెంచుకొనుటకు అదే కారణం అయివుంటుంది. చక్కని కథ వ్రాసిన "హవిస్" గారికి ధన్యవాదాలు.

ఎ. ఎస్. రావు (అసన్‌సోల్)

* * *

"మమత" కథలో హవిస్సుగారు, మొదటినుండి కథను చక్కగా పోషిస్తూ, చివరకు అర్థంకాకుండా వదలివేసినారు. చివరకు సునంద వెళుతూ "ఇంక రానుగా" అంటుంది. ఆ మాటల్లోని సత్యము రాజారావు, మేరీలు తెలిసిందంటారు. వాళ్ల యిరువురికి గోచరించిన సత్యమేది? ఇంతకు సునంద, రాజారావును ఎందుకు వివాహంచేసికోదు ?

వి. శ్రీదేవి (హైదరాబాద్)

* * *

శ్రీ హవిస్‌గారి రచన "మమత" చాలా బాగుంది. శ్రీ వెంగళేటిగార్కి నా ధన్యవాదములు.

సీతంరాజు శేఖర్ (కాగజ్ నగర్)

* * *

శ్రీ హవిస్‌గారు వారి కథ 'మమత'లో తమ భావములను, చక్కగా మలచగలిగినారు. కాని వారి ఫోటోలో నల్ల కళ్లద్దములు పెట్టుకొని యున్నారు. వారి కలములోని కరుకు, వాడి, ముఖములో కనబడకుండా యుండుటకా?

ఆదిమూర్తి (విజయవాడ)

ఏమో !

* * *

"మమత" మరల మరల చదువ అనిపించేటట్లుగా వ్రాశారు. మొదటి బహుమతి పొందుటకు యోగ్యత వుంది. బిడ్డపై తల్లికిగల మమత చాల బాగా వ్రాశారు. రచయితకు మా ధన్యవాదాలు.

వెంకట నరసింహం (తిరుపతి)

* * *

బహుమతి కథల పోటీలలో మీరు ఎన్నుకొనిన "అనుబంధం" అను కథ ఎంతో చక్కగా నున్నది. ఈ కథ రచయిత మోహన్‌గారికి నా హృదయ పూర్వక నమస్కారములు.

అడ్డగాళ్ళ రామచంద్రరావు (నిడదవోలు)

* * *

రెండవ బహుమతి పొందిన "అనుబంధం" కథ చాలా బాగున్నది. ఈ కథలో రాజాయొక్క విగ్రహాన్ని, సుబ్బమ్మగారి ఆదరణను రచయిత శ్రీ కె. ఆర్. కె. మోహన్‌గారు చాలాబాగా వ్రాశారు. వారికి నా అభివందనములు.

జి. వి. నరసింహారావు (అయినవరము)

* * *

"అనుబంధము" కథ చాలా బాగా వున్నది. ముఖ్యముగా సుబ్బమ్మగారి మాతృవాత్సల్యము, ఆదరణ రాజాయొక్క త్యాగము నన్ను బాగా ఆకర్షించినవి. కథ చదివిన పిదప సుబ్బమ్మగారి కష్టములు తలచుకొని అప్రయత్నముగా నా కళ్లవెంట రెండు కన్నీటిబొట్లు రాలినవి. ఇట్టి కథను సృష్టించిన రచయితగారికి నా అభివందనములు.

లలిత (విజయవాడ)

* * *

రచయిత "అనుబంధం" కథను కళ్లకు కట్టినట్లు, ప్రత్యక్షంగా జరిగినట్లుగా రచించినారు. కథ చదువుచున్నకొద్దీ ఏమి జరుగుతుందో అనే ఆదుర్దా, ఆవేదనా కల్గుతుంది. కథలో ఏదో "అనుబంధం" కన్పిస్తుంది. మాతృ హృదయ వాత్సల్యాన్ని, రాజాలోని "అనుబంధం", మాతృమూర్తిగా భావించి చేసిన త్యాగం కొనియాడతగినది. ఆ మాతృమూర్తికి బాధ కలగకుండా రాజా పడిన 'శ్రమ' ఆవేదన మరవ్వరానివి. నా దృష్టిలో ఈ "అనుబంధం" ప్రథమ బహుమతి బడయవలసిన రచనగా భావించుచున్నాను.

డా. వెంకటేశ్వరరావు (వెంకటపాలెం)

* * *

అనుబంధం కథానిక చదివాను. చక్కగా ఉంది. కాని 6వ ఛాప్టర్‌లో "సముద్రపుటలలు చంద్రకిరణాలచే పడి కరగించిన ఎండల్లే మెరుస్తున్నాయి." అని వుంది. అది రచయిత పొరపాటో ముద్రణ లోపమో అర్థంకాదు. వెన్నెల తెల్లగా వుంటుంది. వెన్నెల రావడమేమిటి? తెల్లని వెన్నెల కరగించిన ఎండలా వుండడమేమిటి ? ఎండకూ వెన్నెలకూ పోల్యం కుదరదు. అందుచేత అక్కడ కరగించిన వెండివలె అని వుండాలి. వెన్నెలకు, కరగించిన వెండి తెల్లగా వుంటుంది కనక పోల్యం కుదురుతుందని గ్రహించగలరు. రచయితగార్కి దీపావళి శుభాభినందనములు —

తాతపూడి బ్రహ్మానందశాస్త్రి (మెదక్)

* * *

శ్రీమతి జె. సుబ్బలక్ష్మిగారు వ్రాసిన 'కాపోయే భార్య నేర్పిన గుణపాఠం' కథ చాలా బాగున్నది. రాధ ప్రకాశంకంటే చదువులో తక్కువ అయినా తెలివిగానే ప్రవర్తించినది. రాధగారి పాత్ర చాలా బాగా పోషించినది. రచయిత్రిగార్కి నా నమస్కారములు. అన్నం పెదవెంకటేశ్వర్లు (సత్తెనపల్లి)

* * *

శ్రీమతి జే. సుబ్బలక్ష్మిగారు వ్రాసిన "కాబోయే భార్య నేర్పిన గుణపాఠము" చాలా బాగుంది.

ఆర్. ఆనంద్ (పెద్దపల్లి)

* * *

దీపావళి కథలలో మూడవ బహుమతిపొందిన కథ బాగానేవుంది. కాని కథ లేని కథ. రచయిత్రిగారు కథను రూపొందించిన తీరు బాగానే ఉంది. కాని కొన్ని పొరపాట్లు దొర్లినయి.

కథలో "మీ కిది మొదటి రొమాన్సుకాదని స్పష్టంగా తెలుస్తూనే ఉంది" అని రాధ, ప్రకాశంతో అన్నది. ప్రేమంటే తెలియని రాధ మొదటి రొమాన్సే లేక రెండవ రొమాన్సే ఎలా పోల్చగల్గింది? యం. జె. బేగం (విజయనగరం) ★

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

విషయానుక్రమణిక

శుక్రవారం : 9-11-62
శుభకృత్ సం॥ కార్తికమాసం శు॥ ద్వాదశి
సంపుటము : 55 సంచిక : 10
స్థాపితము :
1908
*
ముఖ్యసంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
ఒక సంవత్సరం చందా
వివరాలు
ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద (Sea Mail) రూ. 20.00. విమానంద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా: 135.00.)
*
విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13.0.0.
*
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీథి, మద్రాసు-1



బాలయ్య

లోకంపోకడ




"అయ్యా ! మార్క్సుగారూ కులాసా ! చూశారా మీ పైనా భృత్యులను...... హిహిహీ..... వారున్నూ నా పంథాలో నడుస్తున్నారే......"


ప్రావడా
బాకా
చైనా రికార్డులు
క్రుశ్చేవ్
ఇది ముసుగు రూపం
ఇది అసలు రూపం
మంచి అదను ఇదే చేపలవేటకి
భారత్-చైనాలమధ్య సంగ్రామం
పాకిస్తాన్

ముచ్చటైన నగరం జర్మనీలోని మ్యూనిక్!

అందం, కళ-యీ రెండూ స్థానిక వాతావరణంలో కలిసి యిక్కడ వాసమేర్పరుచుకున్నాయా? అనిపించేటంతటి ఆకర్షణగల నగరం జర్మనీలోని మ్యూనిక్ నగరం. ప్రపంచ పటం చూడండి. పారిస్, వియన్నా, మ్యూనిక్-యీ మూడు నగరాలు ఒక్కగీత మీద వుంటాయి అని చెబుతారీ పురవాసులు. రోమ్, పారిస్ నగరాల వంటి అద్భుత పట్టణాలకు మ్యూనిక్ కూడా ఏమీ తీసిపోదు.

హుషారైన పసందైన నగరం యీ మ్యూనిక్ శిల్పవస్తు కళకు ప్రాశస్త్యాన్ని వహిస్తోంది. ప్రపంచంలో ఇతరచోట్ల మ్యూనిక్ వస్తువులంటే, ఆసక్తి, ఆదరణ పెరుగుతున్నవి. దక్షిణ జర్మనీలో గల యీ మ్యూనిక్ బవేరియా ముఖ్యపట్నం. వెనుక ఆల్ప్స్ గంభీరంగా వుండగా వెలసిన యీ నగరం చుట్టూరా పచ్చని ముచ్చటైన వాతావరణం, ప్రశాంత రామణీయక ప్రాంతాలూ వున్నాయి.



మ్యూనిక్ మొదట ఒక చిన్న గ్రామంగా వుండేది. రాను రాను పట్నంగా వృద్ధిపొందింది. అంచేత ఇక్కడ పట్నంలోని సౌకర్యాలు సొగసులూ వున్నాయికూడా. పల్లెటూరి గుంభన, ప్రశాంతతా వున్నాయి.


ఈ ఊరి పేరు 1102 నుంచీ వింటున్నాము. అప్పుడు దీనిని స్థాపించినది కొందరు సన్యాసులని అంటారు.

ముఖ్యంగా ఇక్కడ ఆదికాలం నుంచి వృద్ధిపొందుతున్నది శాస్త్రం. ఇక్కడున్న సైన్సు మ్యూజియం ప్రపంచంలోని మంచివాటిలో ఒకటి.

మ్యూనిక్‌లో నిత్యకళ్యాణంగా ఉత్సవాలు సంబరాలు జరుగుతూనే వుంటాయి. క్రిస్మస్‌కు ఆరంభమైన సంబరాలు ఆటుతర్వాత ఆరు వారాలపాటు జరుగుతాయి. యుద్ధ సమయంలో ఈ నగరంలోని భవనాలు చాలావరకూ దెబ్బతిన్నాయి కాని, ఆనక చాలావరకూ మరమ్మత్తులు పూర్తిచేశారు. కళకళలాడుతూ, నిగనిగలాడే ఇళ్ళూ, భవనాలతో ఉంటుందీ నగరం. యుద్ధ సమయంలో నాశనమైన చిత్రకళా ప్రదర్శనశాలలు మళ్ళీ యిప్పుడు పుంజుకుని అపురూపమైన వస్తువులను చిత్తరువులను ప్రదర్శిస్తున్నాయి. 16-వ శతాబ్దపు వైద్యుల, శాస్త్రకారుల పరికరాలు సహా గల సైన్సు మ్యూజియంలో వుంటాయి.

ఖాద్యపదార్థాలకు యీ నగరం పెట్టింది పేరు. విలాసయాత్రికులు చూసితీరవల్సిన నగరం యీ మ్యూనిక్.

[టెంపిల్ మానింగ్.



చైనా దురాక్రమణనుగూర్చి భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నడీతో చర్చించారు.

మొహమాటంలేని అమెరికా: దేశాన్నిగూర్చి చెప్పని ప్రచారశాఖ

శ్రీకృష్ణ

నేను ఇటీవల విదేశాలకు వెళ్ళాను. అప్పుడు అమెరికాకూడా సందర్శించాను. నా పర్యటనను గురించిన వ్యాసాల్లో అన్నిటికన్న ముందుగా అమెరికా సందర్శాన్నిగూర్చి వివరించ దల్చుకున్నాను. కానీ, ఆ దేశాన్నిగూర్చి చెప్పాలంటే, జేమ్స్ మారిస్ తన 'ఈ ఒడ్డునుండి ఆ ఒడ్డుకు' (కోస్ట్ టూ కోస్ట్) అన్న పుస్తకంలో ఏం రాశారో అది ఇక్కడ పొందుపరిస్తే చాలనుకుంటున్నా. అసలాపుస్తకంలోకన్నా బాగా వర్ణించటం కష్టమేమోకూడా. శ్రీ మోరిస్ ఆయన పుస్తకంలో ఇలా వ్రాశారు:

"ఏ దేశంలో ఉన్నా అమెరికన్‌అని చెప్పుకునే వ్యక్తికి సర్వసాధారణ లక్షణాలు కొన్నిఉన్నాయి. అతని ప్రవర్తన వస్త్రధారణాదులు అభిమానించదగ్గవే అనిపించినా, చంచలమైన మనస్సుతో, లోకంలో గుడ్డిగా ముందుకు పోతుంటాడు. అన్నివిధాల అమెరికా ఆచార వ్యవహారాల ప్రతిరూపంగా వుంటాడన్నమాట. చైనీయులుగాని, నెపోలిషియన్‌లుగా, "అమెరికన్‌లా! అరి భగవంతుడా!" అనుకున్నప్పుడు వాళ్ళ మనస్సులో ఊహించుకునే రూపం ఇదే: అమెరికన్ తనకు కొన్నిటిపట్లవున్న వ్యతిరేక భావాన్ని దాచుకోటంగాని, గొప్పచేసుకోటంగాని చెయ్యడు. అతడికి ఒంటరితనం అన్నా, ఫ్రెంచివాళ్ళన్నా, తాటస్థ్యం అన్నా ఎక్కువసేపు తిండి, ఎక్కువమంది రాజులన్నా, నైరాశ్యం అన్నా బతకలేనివాడన్నా, గిట్టదు. చొరవలేని వ్యాపారి, ఆయశం యువకులు, ఐక్యతలేని ప్రజలు, అభివృద్ధిలేని దేశం అంటే కూడా అతడికి గిట్టవు. అతని భావాలన్నీ సూటిగా తేటగా ఉంటాయి. అమెరికా అనుసరించిందే మాటికి మారుపేళ్ళు మంచిది. అదేసిద్ధాంతం. అవి ఒప్పని వాళ్ళంతా అమెరికా వ్యతిరేకులన్నమాట. చరిత్ర వేది ఓ బడ్డీలాంటి కాదనుకోండి. అమెరికన్ డాలర్‌లే ప్రపంచాన్ని తిప్పివేస్తాయ్. రహస్య రాజనీతి, ఎలాంటిదైనాసరే ప్రజాస్వామ్య విరుద్ధం!"

బహుశా ఈ వర్ణనంతా అతిశయోక్తి అని గాని, ప్రపంచ నిర్వాహకుడననుకునే అమెరికన్ గురించి కాని కావచ్చేమో. వాస్తవానికి కాస్త సంస్కారం, సహృదయం, కారుణ్యం ఇత్యాది గుణాలుగల ఓ ఉత్తమ మిత్రుడు అమెరికను. ఆఫ్రికన్లనో, ఆసియావాసుల్నో దోచేస్తున్నావని తదితర పాశ్చాత్య దేశీయులను నిందించినట్లుగా, అతణ్ణి నిందించేదుకూడా వీలులేదు. అయినా ప్రపంచంలో తనకన్న తక్కువ స్థితిలోఉన్న దేశాలకు సహాయం చేయటానికి తనే పన్నులు వేసుకొని డబ్బు గుప్పిస్తాడు. అయితే అతనిలోఉండే ఈ మంచి గుణాలే ఒక్కొక్కప్పుడాతని ఆశయాలకు ఇబ్బంది కల్గిస్తుంటాయి

—82 వ పేజీ చూడండి

జరిగిన కథ

నిచుళా నగరంలో శృంగారమంజరి కుమార్తె హేమసుందరిని అర్ధరాత్రి కలుసుకోవచ్చి రంగనాయకుడు, కావలివారిని గాయపరిచిపోతాడు. మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకుల రహస్యం హేమసుందరిని వలచిన తన ప్రియుడు తిరుమలరెడ్డికి చెబుతుంది. రంగనాయకుడు, హేమసుందరికోసం ఆలయ గోపురంమీదకిపోయి రెడ్డి పంపిన సింహాచలాన్ని ఎదుర్కొని బలమైన గాయాలతో ఇంటికి చేరుకుంటాడు. తిరుమలరెడ్డి ద్రోహం తెలుసుకున్న మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకులు కలుసుకునే ఏర్పాటు చేస్తుంది. నాంచారమ్మ సాయంతో రంగనాయకుడు హేమసుందరిని కలుసుకుంటాడు. తిరుమలరెడ్డి ఇంట్లో దొంగతనం జరుగుతుంది. రంగనాయకుడు హేమసుందరి శ్రీరంగం పారిపోతారు. హేమసుందరి కన్యకాదని రంగనాయకుడు తెలుసుకుంటాడు. తనని గాయపరచవచ్చిన సింహాచలాన్ని చంపివేస్తాడు. విశాలనేత్రాల మొక్కు చెల్లించి వస్తుండగా హేమసుందరీ రంగనాయకులకు రామానుజ యతీంద్రుల దర్శనం కలిగి గాఢాభిమానంగా మారి అంతేవాసులకు అసూయ రేకెత్తిస్తుంది. యతీంద్రుని దయవల్ల రంగనాయకునికి విశాలనేత్రి దర్శనం కలుగుతుంది.



విశాలనేత్రాలు

పి. గణపతి శాస్త్రి

22

హేమసుందరికి ఆనాటినించిరంగనాయకుని నడవడకలో అంతకుముసు పెన్నడుకని విని ఎరగనంతటి వింత మార్పు గోచరించింది. ఆనాటి కానాటి కతని మద్యపానాసక్తి బాగా మందగించింది. అందుచేత మల్ల మిత్రుల యెడల ఏర్పడిన ప్రగాఢ మైత్రీ సంబంధాలు కూడా క్రమక్రమంగా సడలిపోయాయి. అయితే ఇంటిదగ్గిర ఉన్నంతసేపు ఎడతెగని పరధ్యానంతో ఏదో కలగంటున్నట్టు కనిపించాడు. దేనికోసమయినా పలకరిస్తే ఉలిక్కిపడి, అప్పుడే నిద్ర మేలుకొన్నట్టు ఆంటే అంటనట్టు ప్రతి సమాధానా లివ్వడం ప్రారంభించాడు. కాని స్వామి ఉత్సవాలలో, ఊరేగింపులలో మల్లవిద్యా వినోదాల యెడల అతని ఆసక్తి, అభినివేశము మరింతగా విజృంభించాయి. అంతేకాదు! కొంచెం తీరిక కలిగిన సాయంసమయాలలో శ్రీరంగనగర వీధులలో పెద్ద పెద్ద జెట్టీలతో చేయి, చేయి కలిపి సాము గరిడీల పోటీ పరీక్షలలో పాల్గొన్నాడు. వయస్సులో వా రందరికన్న అతడు బాగా పిన్నవాడే! అయినా ఎప్పుడో సకృత్తుగా గాని ఓటమి ఎదురు పడలేదు! మరికొన్నాళ్ల కాతని ప్రచండ పాండిత్య ప్రతిష్ఠ పాండ్యరాజ్యంలో

54—పేజీ చూడండి



'శ్రీమతి'తో, బాలయ్య.

"అబ్బెబ్బె .... నేను వేషం వెయ్యను. నాకు నాటకాల్లో వేషాలేమిటి?" అన్నాడు బాలయ్య ఆశ్చర్యంగా చూస్తూ, పుస్తకం మూసి.

"నువ్వు వెయ్యకపోతే, నన్ను వెయ్యమంటావా చెప్పు బ్రదర్, నా రూపూ, నా చూపూ" అన్నాడొక మిత్రుడు తనే నవ్వుతూ.

"అరే—అసలు నాకా అనుభవమే లేదంటూంటే—" అన్నాడు బాలయ్య, మొండిగా.

"బ్రదర్, అనుభవం అనేది ఎక్కడినుంచి వస్తుంది ? పుట్టుకతో రాదుగదా—ఎప్పుడో ఒకప్పుడు స్టేజి ఎక్కితేనే గదా అనుభవం అనేది కలిగేది ! అది కలిగేదాకా అందరికీ అది కొత్తే. అందువల్ల—మా ఈ కోరికను నిరాకరించవద్దనీ—నాటకంలో వెయ్యమనీ కోరుతున్నాము" అన్నాడు మరో మిత్రుడు. మిగతా విద్యార్థులంతా చప్పట్లు చరిచారు. ఈ 'బలవంతం' వల్ల బాలయ్య నాటకంలో వేషం వెయ్యక తప్పలేదు. ఈ ప్రకారంగా 1948 వ సంవత్సరంలో, గిండీ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుకొంటున్నప్పుడు ప్రప్రథమంగా బాలయ్య రంగస్థలం ఎక్కి నటించాడు!

ఐతే, ఆ ప్రదర్శనంలో బాలయ్య ఎంతవరకూ నటించాడన్న విషయం అతనికి తెలియనే తెలియదు. నాటకాల్లో నటించాలి, స్టేజి ఎక్కాలి, నలుగురూ నటుడనాలి—అనే కోరిక గలవాడైతే—బాగా వెయ్యటానికి కనీసం ప్రయత్నమన్నా చేసేవాడు. అదేం జరగలేదు. ఏదో మిత్రులు పదిమందీ సరదాగా వేదాం అన్నారు—బాలయ్య సరే నన్నాడు. అంతే! ఆ ప్రదర్శన అయిపోయిన తర్వాత—మిత్రులంతా బాలయ్యను మామూలు పద్ధతిలో అభినందించారు. అప్పుడు వాళ్ళెవరూ ఇతను సినిమా నటుడవుతాడని ఏకోశానా అనుకోలేదు. నటుడిగా వృత్తి స్వీకరిస్తాడని అంతకన్నా భావించలేదు.

"ఫస్టు క్లైమయినా బాగా చేశావు."

"పెర్సనాలిటీ ఉన్నవాడివి—ఏం చేసినా బాగానే ఉంటుంది."

"ఇది నీకు మొదటిసారి అంటే మేం నమ్మలేకుండా ఉన్నాం బాలయ్యా."

ఈ విధంగా మరికొందరు మిత్రులు అభినందించారు. ఇదంతా వింటుంటే బాలయ్యకు ఏమిటోగా కనిపించింది. ఇంతలో ఒక బ్రహ్మాండమైన 'చిత్రం' జరిగింది. బాలయ్యతోనే కృష్ణమూర్తి అనే అతను కూడా చదువుకుంటున్నాడు. అతను ప్రేక్షకుల్లో కూచుని నాటకం చూస్తూ ఉండగా—అతనికి బాలయ్యలో 'సినిమా హీరో' లక్షణాలేవో—మెరుపు మెరిసినట్లుగా కనిపించాయి. "ఇటువంటివాడు సినిమాల్లోకి వెళ్తే ఇంకేమన్నా ఉందీ !" అన్నాడతను.

అనుకున్నవాడు అనుకొని కూచోకుండా, కృష్ణమూర్తి—నాటకం కాగానే గ్రీన్ రూమ్‌లోకి వెళ్ళి బాలయ్యను తెగ అభినందించేసి—"అబ్బాయ్—నువ్వు అర్జెంటుగా సినిమాల్లో చేరిపోవాలి !" అన్నాడు—అంతకన్నా అర్జెంటుగా. ఇదేమిటో, అతనేం మాట్లాడుతున్నాడో బాలయ్యకు అసలు అర్థంకాలేదు ! అతను రంగు తీసేసుకునే కార్యక్రమంలోనే ఉన్నాడు.


"నీకేనయ్యా బాలయ్యా చెప్పేది ! నీవు సినిమా హీరోవి కావాలయ్యా !" అన్నాడు కృష్ణమూర్తి—కొన్ని హైస్వరంలో గొంతు పలికిస్తూ. బాలయ్య కృష్ణమూర్తికి పిచ్చిపట్టిందేమోనని చూశాడు.

"నీకెందుకు—నేను చెప్పినట్టు నీవు చెయ్యి.

—49వ పేజీ చూడండి



"తల్లీ—బిడ్డలు"లో కృష్ణకుమారితో బాలయ్య.



సాధనవారి "తోబుట్టువులు"లో జమున, జగ్గయ్య, కాంతకుమారి, సావిత్రి.

తెనుగు బైస్కోపులు: కొన్ని అపప్రథలు

'పి. కృష్ణానంద్'

ఒక బయిస్కోపు కథ బెంగాలీలో జేష్ అనిపించుకుని అరవంలో ఆహా! అనిపించుకుని లక్షలార్జించుకుంటే తప్ప తెనుగు తెరకు ఎక్కించగల సాహసం తెనుగు నిర్మాతలకు లేదని ఒక అపప్రథ ఉన్నది. ఇందులో నూటికి నూరుపాళ్లు నిజం లేదని కొందరు విజ్ఞు లంటున్నారు. కాని మొహంమీద వీళ్లను కొట్టిపారేయలేకపోయినా, ఆ వెనుకనైనా మనం వీళ్లను గురించి కేవలం పక్షపాతంగా అంటున్నారని అనుకోక తప్పదు.

అఖిలభారత స్థాయి చిత్రాలు అవార్డు మార్కు చిత్రాలు తెనుగులో రావనీ అసలు తెనుగువాళ్లకు సొంతకథలుంటే కదా .... 'మెరిటు' మాట ? అని కొందరు అంటున్నారు. తెనుగు కథలన్నీ సెకండు హాండు వంటున్నారు కూడా మరికొందరు కిట్టని వాళ్ళు.


అయితే అభిమానుల వెర్షను వేరుగా ఉంది. తెనుగు ప్రజ్ఞ తెనుగు ప్రతిభ రకరకాల యితర భాషాయోషల మెడలో కళయై కాన్కయై అల రారుతున్నది. అసలు అరవంలో 'ఓహో!' అనిపించుకుని అవార్డులు సర్టిఫికేట్‌లూ అందుకుంటున్నవాళ్లూ అనేక హిందీ బొమ్మల్లో బ్రహ్మాండమైన విజయాలు సాధిస్తున్నవాళ్లు తెనుగువాళ్లేనని వీళ్లగురించి గర్వపడమని అనేవాళ్లూ, వున్నారు.

ఐతే వీళ్ళు తెనుగులో సినిమా తీయకపోయింతర్వాత తెనుగు భాషకు తొలిసారి వాటిని వాడుకునే సౌభాగ్యం లేకపోయింతర్వాత—ఈ తెనుగువాళ్ల గురించి తెనుగు చిత్రసీమ గర్వపడాల్సింది ఏమిటో అస్మదాదుల కర్థంగాదు.

—53వ పేజీ చూడండి



"మదనకామరాజుకథ"లో మీనాకుమారి


దోషములేని,
మంచి నాణ్యమైన, వజ్రములు -
సరసమైన ధలకు
అందముగా కట్టు
చోటు
వీకమ్‌సీ
మద్రాసు-1
ఆదివారము
పనిచేయును
ఫోన్
32072
V.G.16

హరివంశము

హారీత శివశర్మ శాస్త్రి

ఉజ్జయినీపర్వం-4

"ఇటు! ఇటు! దేవి! ఇటు! ఇటు!" అని మహారాజు ముందునకు దారితీసినాడు.

మహారాణికి నవ్వు వచ్చినది.

"మహారాజ! తమకు వయస్సు వచ్చిన కొలదియు నన్ను పరిహాసము చేయుట యధికమగుచున్నది" అన్నది.

"ఎవరిని! మహారాణులవారినా! యాదవుల యాడబడుచునా! మరియు శ్రీ కృష్ణదేవుని కడగొట్టు మేనయత్తలుంగారినా! ఓసి! రాజాధి! ఇవి రాచమర్యాదలు! అవి మీ పుట్టినింటివారి కెట్టులనులేవు! నీవేల యనుభవించరాదే! మరియు నేను భర్తను. నీవు భార్యవు. భర్త భార్యను సంభావించుటలో తప్పున్నదందువా! ఏమి! వామాక్షి! నీవు చెప్పుము. ఎట్లులైనను నీవు బ్రాహ్మణుల పిల్లవు. మరియు....."

"మరియు......" నన్నది మిత్రవింద.

"మరియు......" నని మహారాజు మందహాసము చేసినాడు. "ఏమి చెప్పమందువా" అన్నాడు వామాక్షినిచూచి .

"మహారాజులుంగారు మరియు వాచాలులైపోవుచున్నారు" అన్నది రాజాధిదేవి.

"ఏమిటి! నేనా! వాచాలుడనా! నీవా! అనుచున్నావు. వామాక్షి! చూడు మీ యత్తకు నామీదనున్న గౌరవము.\ ఇంతమందియెదుట ఎట్టిమాటలనుచున్నదో!"

"ఎంతమంది ఎదుట యనుచున్నది. మనము నల్గురమేకదా యున్నది. మరియు మహారాజా! చిన్నపిల్లలమైన మా ఎదుట నామె నట్టులనవచ్చునా!"

"ఎవరు! నీవా! చిన్నపిల్లవు! ఆచార్య సుదాముడు అట్లు భావించుటలేదు. మరి నేనేల భావించవలయును."

రాజాధిదేవియు, మిత్రవిందయు కిలకిల నవ్విరి. మహారాణి యన్నది. "వామాక్షి! మామగారు నేడేదో మైరేయమును కొంచెమానివచ్చినట్లులున్నారు.అకలేక లేక వారి మాటలు ప్రవర్తించుచున్నవి. నీ వూరకొనుము."

మహారాజామెవంక ఒక విచిత్రముగ చూచి, "ఓసి! రాజాధి! యాదవులు హాలాపానమత్తులు. నీవు వారి ఇండ్లనుండి వచ్చితివి. నీవు నా జీవితమైరేయమువు. మరి ఎచట నీ మైరేయమువాని వాసందువు! నేనే చెప్పుదును. నీ ముఖమునం దానినాను. నీ కన్నులనుండి త్రావినాను. మరియు.....

"చాలు! ఎవరైనను వినిపోదురు! నవ్వుదురు" మహారాజు గల్లున నవ్వినాడు. మిత్రవిందవంకయు వామాక్షివంకయు చూచి "మీకు నా మాటలు వినబడలేదు" అన్నాడు."

మహారాణి మరియు నవ్వినది.

"మహారాజ! తమకు వయస్సు ఎప్పుడు వచ్చును" అన్నది.

"వయస్సులేదు! అత్తా! వ్యక్తత!"

మహారాజు గల్లున నవ్వినాడు.

"వామాక్షి! ఎట్టులైనను ఆచార్యాణివి!" అన్నాడు.

వామాక్షి సిగ్గుపడినది.

"మహారాజ!........"

"ఏమిపిల్లా!"

"మీరు చాలమంచివారు."

"ఈ యాదవుల ఆడపడుచు ఒప్పుకొనుటలేదు."

"ఇదియొక అపవాదు" అన్నది రాజాధిదేవి. మరల అందరును నవ్వుకొనిరి.

అంతలో మహాకాళవనము వచ్చినది. మహారాజా వనాభిముఖముగ తమ్ము ఎందులకు తీసికొనిపోవుచుండెనో వారి కర్థము కాలేదు. మహారాణి మహారాజు దిక్కు ప్రశ్నార్థకముగ చూచినది. ఆయన యేమియు మాటాడలేదు. ఇంతవరకు ప్రగల్భుడై మాటాడిన వాడిప్పుడు మౌనము వహించి ముందునకు నడచుచుండెను. వనములో నొక కాలిబాట వెంట నంటిపోవుచుండెను. చూచుట కావన మరణ్యమువలె నుండినను అందుగల చెట్లన్నియు నాగరికత నెరిగినట్లు నాతిదీర్ఘములు,నాతిహ్రస్వములు సుందరములై పెరిగియుండెను. ఎవరో తమ్ము పోషణలోనుంచి పెంచినట్లు పెరిగియుండెను. మహారాజా చెట్ల నడుమగానున్నదారినిబట్టి ముందునకు పోవుచుండెను. తక్కుంగల వారాయనను అనుసరించి పోవుచుండిరి. ఎందుకు పోవుచుండిరో వారికి తెలియదు. తెలిసినాయన చెప్పుటలేదు. ఆయన ఇప్పుడు మౌని యయ్యెను. మహారాణి యన్నది.

"మహారాజ! ఈ వనము వానప్రస్థమునకు యోగ్యముగ నున్నది."

"ఆ దినములు గూడ మనకు దగ్గరకు వచ్చుచున్నవి" అన్నాడు మహారాజు.

దూరముగ శిప్రమురుర్మరధ్వములు చేయుచు ప్రవహించుచున్న సవ్వడి వినిపించుచున్నది. నదిలోని వాసమున్న హంస కారండవాది జలజంతు సంతానములు చేయు ధ్వనులు సన్నని ఈలలుగా, వనములోని చెట్లకొమ్మలపై, రెమ్మలపై కదులుచున్న గాలులతో విచిత్ర సంగీత ప్రస్తారములనుసరించుచున్నవి. వినుట కా ధ్వనులు, వేదవిప్రులు స్వాధ్యాయవేళయందు అభిహితమైన శబ్దమును, ఉదాత్తానుదాత్త స్వరితప్లుత మర్యాదముగ త్రయీ విద్యను పాఠములుగా వర్ణించుచున్నట్లు లున్నది. దూరమున నెచ్చటనో వీణాస్వనమునుపోలి కంఠముతో నెవరో విప్రుడు వేదమునే వల్లించుచుండెను. హఠాత్తుగా మహారాజు ప్రగల్భునాకొక్క "వామాక్షి! ఆ కంఠ మెవ్వరిది!" అని ప్రశ్నించినాడు.

వామాక్షి సిగ్గుపడినది.

"పసిదాన! ఆచార్యులు! నీకు కాశికయందే ఆచార్య సుదాముల కిచ్చి వివాహము చేయనెంచినారు. అది నాకు తెలియును. అచ్చట బహు కారణములవలన నది సాధ్యము కాలేదు. పిచ్చితల్లి! నేను ఇచ్చట ఆ వివాహము జరిపింతును. మీ దంపతులకై ఇచ్చట ఇల్లు గూడ కట్టించినాను. చూతువుగాని....."

వారు చూచువేళ కచ్చట ఒక్క ఇల్లులేదు. బహు ఇండ్లున్నవి. అచ్చట నొక సమదేశమున, శిప్రయొక్క తీరమున, తెల్లని ఇసుకలలో అల్లనల్లన నొక్క మహాశ్రమము ఉల్లసిత హృదయమై అవతరించినట్లు, మృత్తికాభిత్తికలతోడి, వంశములతో నిర్మితములై, కాశీపలాసాచ్ఛాదితములైన కప్పులతోడి, హృదయ సంతోషణకారి శిల్పి మర్యాదముగ నిర్మింపబడియున్నది. గో సమూహమునడుమ ఇంద్రునివలె, ఆలమందలమధ్య మహా వృషభమువలె నొక్క మహాశాల బహువర్ణ కుటీరముల నడుమ కైలాస శృంగమునుపోలి యొప్పుచున్నది. గాయత్ర్యాది ఛందస్సులతో నొప్పు వేదవిద్యవలె నా ఆశ్రమ భూమి యొప్పారుచున్నది.

మహారాణి ఆశ్చర్యపోయినది. తెప్పరిల్లి మహారాజునకు నమస్కరించినది. "స్వామి! నేను ధన్యను" అన్నది.

"రాజాధి! శిప్రగంగ. మహాకాళవనం ఆనందకాననం, ఉజ్జయిని, కాశిక, త్రివేణి సంగమ పుణ్యావిర్భావ మర్యాదమైన ప్రపత్తి అవంతికి కల్గుచున్నది. మరియు బుభువులతోడి బృహస్పతివలె ఆచార్యులైన సాందీపని స్వస్థానమునకు వచ్చుచున్నారు. వారు కులపతులు. ఉజ్జయినీ మహా విద్యాస్థానము కావలయునని మహా కాళనాథు డనుగ్రహించినాడు. మరి నేను రాజునై చేయవలయున దేమి. రేపాడి ఆచార్య లుజ్జయినిలో ప్రవేశింతురు. నేను, నీవును సపుత్ర బాంధవముగ, సోపాధ్యాయ మంత్రిదండ

—53 వ పేజీ చూడండి

ఆరోజు అక్టోబర్ 20 శనివారం ఇంకా పూర్తిగా తెల్లవార లేదేమోకూడా. ప్రపంచాన్ని ఆవరించిన ఇరుల తెరలను తొలగించుకొని బాలభానుడు అరణ్యప్రాంతాలను అలంకరించబోయే సమయం. ప్రపంచం సంగతి ఎలా వున్నా భారతదేశానికి మాత్రం అగ్నిపరీక్ష ఆరంభమైన సమయం అది. కొంతకాలంగా భారత-చైనాల మధ్య రగుల్తున్న సరిహద్దు సమస్య ఆ రోజు ఉదయం, చైనా యుద్ధోన్మాదానికి చక్కగా సహకరించింది. తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్న భారత సరిహద్దు రక్షకదళంపై చైనాసైన్యాలు తుపాకి కాల్పులు జరిపి దురాక్రమణ సాగించాయి. భారత సరిహద్దులు మొత్తం మీద త్రిముఖంగా జరిపిన ఈ దాడిని భారత సైనికులు ప్రతిఘటించారు.



చైనా చేస్తున్న దౌర్జన్యపూరిత దురాక్రమణనుంచి దేశాన్ని రక్షించవలసిన బాధ్యతను భారత ప్రధాని శ్రీ నెహ్రూ నవంబరు 1 వ తేదీ నుంచీ స్వీకరించారు. ఈ వార్తను రాష్ట్రపతి భవనంనుంచి విడుదల చేయగానే దేశమంతా హర్షం వెలిబుచ్చింది.

ఇంటా బయటా రకరకాలుగా వస్తోన్న విమర్శలు ఆందోళనలు తొలగించేటందుకు ప్రధాని ఈ బాధ్యతను హస్తగతం చేసుకున్నారన్నమాటలో అతిశయోక్తి లేదు.

ప్రజలంతా నేరుగా ప్రధాని ఈ సారథ్యం వహించడంపట్ల ఆనందం ఆమోదం వెలిబుచ్చారు. ఐతే శ్రీమీనన్ కూడా కాబినట్ హోదాలోనే వుండి 'రక్షణ ఉత్పత్తి శాఖను' నిర్వహిస్తారు. ★

చైనా యుద్ధోన్మాదుల దురాక్రమణ: గుణపాఠంతో తిరోగమింపజేయు భారత సంకల్పం

ఇంతవరకు సుమారు 2500 మంది భారత సైనికులను కోల్పోయామని రక్షణశాఖ ప్రతినిధి ప్రకటించారు.

ఇరుగు పొరుగు దేశాలు పరస్పరం సుహృద్భావంతో ఉండాలనే భావంతోపాటు లజ్జకూడా తిలోదకాలిచ్చి దాడిజరిపిన చైనా భారతదేశమే తమపై ఆక్రమణ జరుపుతోందని, తమ సరిహద్దు దళాలపై కాల్పులు సాగించుతున్నదని ప్రచారం చేస్తున్నది. పంచశీలను పంచబంగాళంచేసి, చైనా మొగుణ్ణికొట్టి మొగసాలకెక్కిన తీరులోచేస్తున్న ఈ ప్రచారంచూసి, 'సభ్యత' అన్నమాటకు అర్థం తెలిసిన ప్రపంచమంతా అసహ్యించుకుంటున్నది.

చైనా ఏ ఉద్దేశ్యంతో దాడి జరుపుతున్నదో ఇదమిత్థంగా చెప్పలేకపోయినా సరిహద్దు సమస్య కారణం కాదనిమాత్రం నిస్సంశయముగా చెప్పవచ్చు. టిబెట్ ను చైనా ఆక్రమించినప్పుడు భారతదేశం అవలంబించిన విధానం ఈ అకారణ ద్వేషాన్ని రెచ్చగొట్టింది. ఏవిధంగా నైనా గిల్లికజ్జా పెట్టుకోవటమే చైనా లక్ష్యం. గతంలో చైనా ఎన్నిసార్లు ఇతరదేశాలతో యుద్ధాలు చేసిందో చూస్తే, ఏ కమ్యూనిస్టు దేశానికీ ఉండకూడని సామ్రాజ్య వాదం చైనాలో ఎంతగా పేరుకుపోయిందో తెలుస్తుంది.

ఏదో తాత్కాలికంగా ఏర్పడ్డ కొన్ని పరిస్థితులను చూచి మోసపోయి భారతదేశాన్ని జయించగలమని చైనా భ్రమపడితే అది గగన కుసుమమే అవుతుందనే పాఠాన్ని ఈరోజుకాకపోతే రేపైనా చైనా నేర్చుకోకతప్పదు. భారతీయ సైనికుల కార్యదీక్ష, స్థిరసంకల్పం మృత్యుముఖంలోకూడా తలవంచక

—64వ పేజీ చూడండి



మలయా ప్రధాని శ్రీ తుంకూ అబ్దుల్ రహమాన్‌కు జరిగిన సన్మానంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సతీమణి శ్రీమతి నాగరత్నమ్మగారు శ్రీమతి రహమాన్‌కు నిర్మల ఫలకాన్ని బహూకరించారు.

రాజధాని కబుర్లు

'గలీజే' రివాజైన ఆంధ్రరాజధాని: సరియైన ప్రచారంలేని ప్రచారశాఖ

ఐ. ఎల్. ఎన్.

చారిత్రకంగా ప్రసిద్ధిచెందిన హైదరాబాద్ నగరంయొక్క రూపురేఖలు క్రమక్రమంగా మారి పోతున్నాయి. ఆనాటి వైభవం, కళకళలు ఈనాడు కనిపించటంలేదు. అయితే హైదరాబాదు సంస్థానంగా ఉన్న రోజుల్లో నిజామే ప్రభువు. పట్నాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, ఎప్పటికప్పుడు అభివృద్ధి చెయ్యాలనే తలంపుతో ఒక్కొక్క గొప్ప వ్యక్తి ఈ పట్నాన్ని చూడటానికి వస్తున్నారనంగానే ఒక పెద్ద విశాలమైన రోడ్డును వేయటానికి ఏర్పాట్లు చేసేనాడట. ఎంతసేపటికి ఆయన దృష్టి, పట్నం యొక్క ఆకృతి అందంగానూ, సౌందర్యంగానూ రూపొందించటంలోనే నిమగ్నమయి ఉండేది! అందువలనే స్వచ్ఛందతకుగాని, పరిశుభ్రతకు గాని, హైదరాబాదు పేరు తెచ్చుకుని యావద్భారతంలోనూ వన్నెకెక్కింది. అయితే ఇంకా చెయ్యాలసిందెంతో ఉంది. ఇంటికీ, వంటికీ ఎంత చేసినా, తక్కువే అన్నట్లు పట్నం సంగతి కూడా అంతే!

ఆ రోజులు పోయినాయి; నిజాము ప్రభువు స్థానములో ప్రజలే తమల్ని పరిపాలించుకునే ప్రజాస్వామ్య వ్యవస్థ వచ్చింది. ప్రజాప్రతినిధులు పరిపాలనా ఆధ్వర్యం స్వీకరించారు. సంస్థానంయొక్క ప్రత్యేక ప్రతిపత్తి పోయి, భారతదేశంలో వంలీనమయిపోయింది. సంస్థానం సరిహద్దులు కూడా చెరిగిపోయి, మూడు భాగాలుగా మూడు రాష్ట్రాల్లో అంతర్లీనమయిపోయింది. బాగానే ఉంది. పాలకులు మారారు. పరిపాలనా పద్ధతి కూడా ఎంతో మార్పు చెందింది. ఎన్నిమార్పు లొచ్చినా, ఎవరు పరిపాలిస్తున్నా, ధ్యేయ మొకటే— ప్రజాహిత పరిపాలన. పరిపాలనలో స్వచ్ఛందత, నిజాయితీ ఉండాలి. మనవాళ్లు అంటూఉంటారు—ఇల్లు చూసిన తర్వాత ఇల్లాల్ని చూడక్కర్లేదని. ఆ రీతిగానే పట్నంయొక్క తీరుతెన్నులు చూస్తుంటే పరిపాలన ఏవిధంగా ఉందో యిట్టే బోధపడుతుంది. ఇంత 'గలీజు' పట్నమూ, ఆంధ్రప్రదేశ్ రాజధాని అనిపిస్తుంది. ఈ భావనే పరిపాలనలో కూడా ప్రతిబింబిస్తోంది.

ఒక్కొక్కరింటికి వెళ్లి చూస్తే, ఎంతో ముచ్చటగా ఉంటుంది. ఎంతసేపైనా, అలా కబుర్లు చెప్పుకుంటూ కాలయాపన చెయ్యాలని బుద్ధిపుడుతుంది. నేర్పు, లక్ష్యం, శ్రద్ధ, అసలు మనిషిలో శుభ్రంగా ఉంచాలనే ప్రేరణ—యివన్నీ ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. కొందరిళ్లు మహా ఘోరంగానూ, భయంకరంగానూ కనిపిస్తాయి. బట్టల బీరువాలో ఉంటుంది అట్లకాడ. హాంగర్స్ వంటింట్లో జాడీలమీద ఉంటాయి. టేబుల్‌మీద ఇత్తడిచెంబూ, నీళ్లు తయారు. ఉతికినవీ, ఉతకాలసినవీ అమాంబాపతు బట్టలు కుర్చీల్లో కూర్చుంటాయి. మంచినీళ్లు కావాలంటే గ్లాసు దొరకదు. 'సెర్చ్‌పార్టీ' బయలుదేరాల్సిందే. ఇక వచ్చిన వాళ్లు కూర్చోవటానికని కుర్చీలు వేశారా, మేకులు గుచ్చుకుని, కూర్చున్న పెద్దమనుషులు అటూయిటూ వత్తిగిలలేక అవస్థపడిపోతారు. పోనీ చాపలే వేశారా అంటే, చేపలు పట్టటానికి వలలు వేసినట్లు, చాపల తాళ్లన్నీ వచ్చిన వ్యక్తుల కాళ్లకు బంధాలయి, నలుగురు చూస్తుండగానే అమాంతం బోర్లపడటం జరుగుతుంది. ఇంట్లో వ్యక్తుల్ని చూస్తుంటే వళ్లు జలదరించి, హఠాత్తుగా లేచి పోవాలనిపిస్తుంది.

పెద్ద స్థాయిలో పట్నాలు యింతే. ఎంత క్లీన్‌గా ఉంటే అంత ప్రాణం హాయిగా ఉంటుంది. ఇంకా నాలుగు రోజులు ఉండిపోదాంలే అనే బుద్ధి

60 వ పేజీ చూడండి

భార్యలు బానిసలా?

'రత్నామహీధర్'


పురుషులు కూడా వంటచెయ్యాలని ఒకావిడ అంటే, యింట్లో పనిచేసినంతమాత్రాన ఆడవాళ్ళు నౌకర్లా అని ఈవిడంటూందని పాఠకమహాశయులు మామీద విరుచుకు పడతారేమో! అదేమీ లేదు. జీవితంలో స్త్రీ పురుషులిద్దరూ రెండు కళ్ళలాంటివారు. అందులో ఏ కన్ను లేకపోయినా లోపమేకదా?

దేవుడు సృష్టి చేసేటప్పుడు స్త్రీని వేరుగాను, పురుషుడిని వేరుగాను సృష్టించి ఉండడని నా అభిప్రాయము. మొక్క ముందా, విత్తనం ముందా అని ఆలోచించినట్టు స్త్రీ ముందా, పురుషుడు ముందా; ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ అని ఆలోచిస్తే సమాధానం దొరకదు. ఈ మధ్య మనదేశంలోనే కాదు; ప్రపంచమంతా స్త్రీల హక్కులమీద హోరాహోరీ వాదనలు జరుపుతున్నారు. విడాకుల చట్టం దగ్గర నుంచి ఆస్తి హక్కులవరకు స్త్రీలకు సౌకర్యాలు కల్పించాం అని మనవాళ్ళు పీపులు బాదుకుంటున్నారు. కానీ యివన్నీ అమలులోకి వచ్చినా, లేకపోయినా స్త్రీ పురుషులమధ్య ఉండవలసిన సామరస్యము మాటేమిటి? మన దేశము ఆధ్యాత్మిక దేశము. భారత స్త్రీ పతివ్రత. గృహనిర్వహణ ఆమె జన్మహక్కు అంటూ ఒక మూల గోల. స్త్రీ బానిస కాదు. ఒక యంత్రంకాదు. ఆమె దేశానికి చెయ్యవలసినది ఎంతో ఉంది అని ఇంకొకవాదం. వీటన్నిటి వల్ల కలిసివచ్చేదేమైనా ఉందా అంటే అదిలేదు. ముఖ్యంగా మన స్త్రీలు మగవారికి సౌకర్యాలు చూసే బానిసలలా చూడబడుతున్నారంటే అతిశయోక్తి లేదని నా అభిప్రాయము. నూటికి డెబ్బయి మంది ఇళ్ళలో స్త్రీకి స్వాతంత్ర్యమంటే ఏమిటో తెలీదు. అంతేకాదు. తల్లిదండ్రులు పిల్లలను పెంచటంలోకూడా భేదమే చూపిస్తారు. ఒకమ్మాయి, ఒకబ్బాయి ఉంటే అబ్బాయిని చదివించటానికి, అమ్మాయికి చదువు చెప్పించరు. నిజమే, మధ్యతరగతి కుటుంబాలలో ఆర్థిక లోపం ఎక్కువ ఉండటంవల్ల ఈ చిక్కు వస్తుంది. అయితే ఉన్నంతలో యిద్దరినీ సమానంగా చదివించవచ్చు కదా? మగపిల్లలు తల్లి దండ్రులను ఉద్ధరిస్తారు. కాని అదే ఆడపిల్లలయితే అత్తవారిళ్ళకు వెళ్ళిపోతారు. అందుచేత వారికి చదువులు చెప్పించికూడా లాభం లేదని జవాబిస్తారు. కాలమాన పరిస్థితుల మార్పు వల్ల కుటుంబ వ్యవస్థల రూపమే మారిపోయి సమిష్టి కుటుంబాలు మచ్చుకైనా ఉండటంలేదు. అలాంటప్పుడు భార్యని భర్తే పోషించటంలేదు. భార్యాభర్తలిద్దరూ ఆర్జిస్తే కాని కుటుంబానికి సరిపోని ఈ రోజులలో ఎంతమంది కొడుకులు తమ తల్లిదండ్రులను పోషిస్తున్నారో పరిశీలించాల్సిఉంది. ఈ ఘట్టం తరువాత వచ్చేది వివాహం. ఎంత చదువుకున్నా, ఎంత అందమున్నా, వేలకు వేలు పోసి కొనుక్కుంటే కానీ భర్తలు దొరకరు. కట్నం లేకుండా ఏ ఆదర్శవంతుడేనా చేసుకున్నాడో, ఆ అమ్మాయి రోజుకు కనీసం పదిసార్లన్నా ఆమె భర్తగారి త్యాగాన్ని వినవలసివస్తుంది. ఇక కుటుంబ పర్వం ఆరంభమవుతుంది. ఇద్దరూ ఉద్యోగంచేస్తే కానీ, వచ్చే ఆదాయం సరిపోదు. అందుకని ఇద్దరూ పని చేస్తారు. భార్యకూడా తనలాగే పనిచేస్తోందే; ఆమెకుకూడా తనలాగే అలసట, చికాకూ ఉంటాయన్న గ్రహింపు తక్కువగా ఉంటుంది మగవారికి (మగ పాఠకులు క్షమింతురుగాక). అందుచేత పొద్దున్న వంటచేసి ఆయనకూ, పిల్లలకూ పెట్టి తను తిని ఆఫీసు కెళ్ళాలి. మళ్ళీ సాయంత్రం ఆఫీసునుంచి వచ్చి కాఫీ, టిఫినూ తయారుచెయ్యాలి. మళ్ళీ భర్తగారు క్లబ్బునుంచి వచ్చేసరికి వంటచేసి చిరునవ్వుతో ఎదురువెళ్ళాలి. ఆఫీసు—పని, యింటి పని, చేసిచేసి అలసిన ఆమె ముఖంమీద చిరునవ్వు ఎలా వస్తుంది. చికాగ్గా ఉండి కాస్త అశ్రద్ధగా ఉంటే, యిల్లు ఒక నరకకూపమే అవుతుంది మగ మహారాజులకు. వీటన్నిటికీ ఏమిటి మార్గం అని ఆలోచిస్తే (నాకనిపించినంతలో) స్త్రీ పురుషులు ఈ బాధ్యతలన్నీ సమానంగా పంచుకుంటే బాగుంటుంది. నా స్నేహితురాలు ఒకమ్మాయి యింటి సంగతి చెప్తాను వినండి. వాళ్ళింట్లో ఆమె, భర్త, యిద్దరు మరదులు ఉంటారు. పొద్దున్న లేచి, ఆవిడ కాఫీ, టిఫిన్ తయారు చేస్తుంది. అప్పుడు ఆయన ఆరోజుకు కావలసిన కూర తరిగేస్తారు. స్నానమయినాక వారి బట్టలు అంటే (ఎవరివి వాళ్ళు) ఉతికేసుకుంటారు. అంటే వాళ్ళవి, తనవి కూడా ఆమె ఉతక నవసరం లేదు. తరువాత అంతా కలిసి టేబిల్‌మీద భోజనంచేస్తారు. అంటే వేరే, వారికి వడ్డన తప్పిందన్నమాట.

మధ్యాహ్నంఆయన విశ్రాంతిసమయంలోయింటికి వస్తారు. ఆమెఆఫీసు దూరం. అంచేత కుదరదు. ఆయన 'టీ' పెట్టుకుని తాగేసి ఆమెకు ఫ్లాస్కులో పోసేస్తారు. సాయంత్రం ఆమె రాగానే, అది తాగేసి వంట పూర్తి చేస్తుంది. తరువాత అంతా కలిసి షికారుకో, సినిమాకో పోతారు. ఇంకా యిలాటివెన్నో సరిపెట్టుకుంటారు. అయితే అందరికీ ఈ విధంగానే కుదరకపోయినా, కొన్నైనా కుదురుతాయికదా? ఇక ప్రతిదీ—అంటే స్నానం చేసేటప్పుడు సబ్బు, టవలు దగ్గరనుంచి అందించాలన్న నిబంధనలు కొంచెం సడలించుకోవాలి.

ఒకవేళ భార్య స్నేహితులతో సినిమాకి వెళుతుందనుకోండి. మళ్ళీ ఆమే వచ్చి తనకి పెట్టి తాను తినాలి అని అనుకునేకంటే తన టైముకి పెట్టుక్కు తినేసి కొంత పనన్నా సహాయం చెయ్యగలిగితే ఎంత బాగుంటుంది?

ఇక కొంతమంది పురుషులు ఇంట్లో భార్యకి ఒంట్లో బాగులేకగాని, మరి దేనివల్లకాని వంట చెయ్యలేకపోతే నానా రభసా చేసి హోటలును దర్శిస్తారు. అలాకాక, ఎదిగినపిల్లల సహాయంతో యింటి పని నిర్వహించుకోగల శక్తి ఎంతమంది పురుషులకుంది? అయితే భర్తలంతా భార్యలను బానిసల మాదిరి చూస్తున్నారని నా అభిప్రాయంకాదు. కాని భార్యల మనస్సులో అప్పుడప్పుడయినా ఆ భావం కలగకుండా ఉండాలంటే, ఏ విధంగా ఉండాలో నేర్చుకోవాలని, అవసరావసరాలు స్నేహితులల్లే గడుపుకోవాలని నా అభిప్రాయము. ఇలాగ ఉంటే ఆ ఇల్లు ఎంత ఆనందంగా ఉంటుందో చూడాలే గానీ, చెప్పలేము. ★



రాజకీయాలలో స్త్రీల పాత్ర

మొదటి బహుమతి పొందిన శ్రీమతి ఎ. ఛాయాదేవిగారి వ్యాసం చాలా బాగుంది. రెండవ బహుమతి పొందిన శ్రీమతి పవని నిర్మల ప్రభావతిగారి వ్యాసం కూడా నాకు చాలా ఆనందాన్నిచ్చింది. ఇక పోతే మూడవ వ్యాసం వ్రాసిన కుమారి ఏలూరి భాగ్యలక్ష్మిగారి వ్యాసం విప్లవాత్మకమయిన ప్రవృత్తితో ఉంది. మూడు వ్యాసాలకును తగినట్లుగా బహుమతులు నిర్ణయించిన అధికారులు అభివందనీయులు

శ్రీమతి పరివెల రాధా వెంకటేశన్ (పాలకొల్లు)

* * *

మొదటి బహుమతి పొందిన వ్యాసంలో ఎన్నికల ప్రచారంలో పాత్ర వహించిన స్త్రీలు కొద్దిమంది మాత్రమే కనిపిస్తూ యున్నారు అని వ్రాసినారు. కాని, మా విజయవాడలో గత సార్వత్రిక ఎన్నికలలో పురుషులతో సమానంగా స్త్రీలు కూడా పాటుపడి వారి వారి పార్టీ విజయాలకు కారకులయ్యారు. మా ఊరి కౌన్సిల్ ఎన్నికలలో కూడా స్త్రీలు పోటీచేసి కొంతమంది గెలుపొందారు.

శ్రీమతి బోగాల భ్రమరాంబ (విజయవాడ)

యువతులూ-ఉద్రేకాలూ

'యువతులూ—ఉద్రేకాలూ' ఈమధ్య వెలువడిన వనితావాణి రచన లన్నిటిలోనూ అత్యుత్తమంగా ఉన్నది. స్త్రీ—సహజమైన బలహీనతకు గురియగువారికి కనువిప్పు కలిగించునని తలంచుచున్నాను.

మిసెస్ సామగిరి (తుమ్మూర్కోడు.)

* * *

మారుతిగారు వ్రాసిన వ్యాసం వాస్తవానికి చాల దగ్గరగా ఉన్నది. యువతీ యువకులు క్షణికోద్రేకాలకి లోనయితే అన్ని విధముల పతనమయ్యేది స్త్రీ జీవితం.

అనాఘ్రాత పుష్పముగా ఉన్నప్పుడే యువతికి సమాజంలో విలువా, ఆకర్షణా ఉంటుంది. ప్రేమ అనే బురఖా వేసి, కన్యల మనస్సులను దోచుకొని, తరువాత ఆఘ్రాణించి, మోజు తీరగానే తప్పించుకొని తిరిగే యువకులు అనేకమంది. అంతేగాని పతన మవబోయే యువతికి యుద్రేకమువలన కలుగు అనర్థములను నచ్చజెప్పి వంపే పురుష పుంగవులు ఉన్నారంటే అది అనుమానాస్పదమే!

సిద్దాబత్తుల దుర్గాబాయి (సామర్లకోట)

* * *

వ్యాసం వస్తువుతో ఆకర్షింపచేసినది. నిజంగా ఇప్పటిలో జరుగుచున్న సంఘటనలను గుర్తించి చక్కని వ్యాసాన్ని వ్రాసి మాకు అందచేసినందులకు మారుతిగార్కి నా అభివందనములు. ఇలాంటి వ్యాసాలే వనితావాణిలో ప్రచురించగలరని ఆశిస్తున్నాను.

కరుసోది రాజకమల్ కుమారి (అనకాపల్లి)

* * *

వ్యాసం చాలా బాగుంది. ప్రస్తుత ప్రపంచములో కుమతులైన యువతులకు—యువకులకు ఒక గొడ్డలిపెట్టు వంటిది. రచయిత్రి గారికి పత్రికద్వారా నా హృదయ పూర్వకాభివందనములు. "మనసు మానవాధీనంలో ఉండాలి కాని, మానవులు మనస్సధీనంలో ఉండ కూడదు" అనే పదజాలములు వ్యాసానికే వన్నెతెచ్చినవి.

కాంతం (వెల్లిమర్ల)

* * *

కన్య జీవితం ముళ్లలో కాలుపెట్టిన విధంగా ఉంటుంది. అందుకే పెద్దలు అన్నారు: "అన్నీ చక్కగా అమరితే అదది; లేకపోతే ...." అని. మారుతిగార్కి నా హృదయపూర్వక వందనాలు.

కుమారి నందారపు పార్వతి (సి. బి. బళ్ళారి)

* * *

వ్యాసం చాలవరకు ప్రస్తుత ప్రపంచంలో జరిగే నిజ పరిస్థితులను తెలియజేయుచున్నది. పై వ్యాసములో ఆడవారి బాధ్యతలు ఎంతో చక్కగా వివరించబడ్డవి. ఈ నాగరిక ప్రపంచంలో ఆడా, మగా కలిసి తిరగడం తప్పుకాదు. అటువంటి పరిస్థితిలో ఆడవారి బాధ్యత ముఖ్యంగా వేషభాషలందు ఎక్కువగలదు. వస్త్రము అనేవి శరీరమును కప్పుకొనుటకే గాని, శరీరమును కవ్వర్పుకొనుటకు కాదనే విషయం స్త్రీ గమనించాలి. రచయిత్రి వ్రాసినట్లు మనస్సు మానవాధీనంలో ఉండాలి కాని మానవులు మనస్సధీనంలో ఉండరాదు. స్త్రీ మనస్సు అతి బలహీనమైనది. కనుక ఆమెను కాపాడుటకు చిన్నతనంలో తల్లితండ్రులు, పెండ్లయాక భర్త ప్రహరిగోడలంటూ వ్రాసిన వ్యాసం చాల సమంజసంగా ఉంది.

ఇటువంటి ఆదర్శమైన వ్యాసం వ్రాసి, స్త్రీజాతికి జ్ఞానోపదేశం గావించిన రచయిత్రికి నా హృదయపూర్వక అభివందనాలు.

కుమారి శాంత (నాగపూర్)

* * *

"యువతులు—ఉద్రేకాలు వ్యాసము చాలా బాగుగా యున్నది. చదువుకున్న స్త్రీలు కూడ చాలా చెడు మార్గములలో ప్రవర్తించుచున్నారు. అటువంటి వారికి ఇది కనువిప్పు కలిగించునట్లుగా, చాలా విపులముగా వ్రాసినారు. ఈ వ్యాసం వ్రాసిన మారుతి గారికి మీ పత్రికద్వారా మా ధన్యవాదములు.

శ్రీమతి రాములు (గొల్లపల్లితాండ)

"పిల్లల విషయంలో...."

విజయలక్ష్మిగారు వ్యాసం చక్కగ వ్రాశారు. ఈ వ్యాసం చదివిన తరువాత ఒక సంఘటన జ్ఞాపక మొచ్చింది. మా యింటి ప్రక్కనే ఒకాయన ఉన్నాడు. ఆయన భార్యచేతిలో కీలుబొమ్మ కాని వట్టి త్రాగుబోతు. ఒక రోజున అతడు (సారాయి) దుకాణము దగ్గర (సారాయి) సేవిస్తుండగా తన ఎనిమిదేండ్ల కొడుకు బడినుంచి వస్తూ చూశాడట. వెంటనే అతడు భయపడి తన భార్యతో ఎక్కడ చెబుతాడోనని కొడుకుని తీసుకొనివెళ్లి, భయపెట్టి, బలవంతాన సారా పట్టించి (కొంచెం) మీ అమ్మతో చెప్తావంటే నీవుకూడా త్రాగావని చెప్పి కొట్టించేస్తానన్నాడట. ఆ కుర్రవాడు ఇంటికి వచ్చి గుప్‌చుప్‌మని ఊరుకొన్నాడు. మాకు తెలిసిన తరువాత నవ్వాలో, అతనిని కోప్పడాలో తెలిసిందికాదు. ఈ వ్యాసం ఇటువంటివారికి కనువిప్పేమో.

మోటూరు సన్యాసిరావు (మామిడివాడ)

* * *

వ్యాసము చాలా బాగున్నది. బాధ్యతాయుతము గల తల్లి దండ్రులకు కనువిప్పు కాగలదు. పురోగమిస్తున్న చిరంజీవుల భావి జీవితమునకు, మనస్తత్వాలకు ఈ వ్యాసం క్రొత్త వెలుగు నివ్వ గలదు. రచయిత్రి విజయలక్ష్మిగారికి నా ధన్యవాద ములు.

కోకా అరుణకుమారి (విశాఖపట్నం)

భారత స్త్రీ - స్వేచ్ఛ

"హనీమూన్‌వెళ్ళి తిరిగిరాగానే విడాకుల కోర్టు కెక్కడం మన సాంప్రదాయానికి విరుద్ధం" అన్న వాక్యాన్ని వ్రాయటానికి ముందుగా రచయిత్రిగారు ఆ విషయమై రెండువేపులా పరిశీలించినట్లు లేదు. ఏ విషయాన్నైనా విమర్శించి, మంచి చెడు లను తేల్చేటప్పుడు దాని విషయమై రెండువేపుల నుండి పరిశీలించాలనుకుంటాను. విడాకుల కోర్టు కెక్కటం మన సాంప్రదాయానికి విరుద్ధమని అందరు అంటుంటారు. కాని కార్యం మించిపోయినప్పుడు...... తప్పదనుకుంటాము. రచయిత్రిగారికి విడాకులంటే అసహ్యభావన యున్నది. అది అన్యాయమే. కాని, స్త్రీ భూమాతలాంటిదని పెద్దలమాట. భూమాత మాత్రం ఎంతవరకు ఓర్చుకోగలదు. భర్త పాప భూయిష్టుడై అమృతాన్ని బదులు విషాన్ని చిలక రిస్తున్నప్పుడు జీవితంమీద విరక్తి కలిగి స్త్రీలు ఆత్మహత్యకు పూనుకుంటున్నారు. అటువంటప్పుడు "విడాకుల చట్టం" మంచిదేమోనని నా ఉద్దేశ్యం.

శ్రీమతి రాజా (అజ్జంపూడి)

* * *

మన్నేపల్లి మహాలక్ష్మిగారు వ్రాసిన వ్యాసం చాలా బావుంది. ప్రపంచంలో స్త్రీ స్థానం చాలా గొప్పది. అది తెలుసుకోలేక కొందరు బానిసలుగా భావించుకొంటున్నారు. స్త్రీ లేనిదే ఏ పురుషుడూ ఏ విషయంలో కూడా వృద్ధిలోకి రాలేడేమోనని నా ఉద్దేశం. కుటుంబానికి పేరు ప్రతిష్ఠలు వచ్చాయంటే అది ఎక్కువగా స్త్రీమీదే ఆధారపడి ఉంటుంది. "స్త్రీ" అనే పదానికి సరియైన అర్థం చెప్పారు రచయిత్రి.

వక్కలంక కనకదుర్గాదేవి (తమ్మిరెడ్డిపాలెం)


* * *

మన్నేపల్లి మహాలక్ష్మిగారు వ్రాసిన భారత స్త్రీ - స్వేచ్ఛ అను వ్యాసము చక్కగా ఉన్నది. స్టేజిమీద నిలబడి ఉపన్యాసము ఇచ్చినట్లు ఎన్నిసార్లు చదివినా తనివితీరడంలేదు. ఇలాటి విజ్ఞానదాయకమైన వ్యాసాలు రచయితలు వ్రాయాలని ఆశిస్తున్నా.

ఎం. మణి (మధిర) ★

ఇదీ వరస—13

సుందర్



వేసక్టమీని గురించిన ఆధారం లేని అపోహలు

డాక్టర్. హెచ్. టి. వీరారెడ్డి (F. R. C. S.)

Clinical Professor of Surgery, Govt. Stanley Hospital, Madras.

కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు రోజురోజుకీ వ్యాప్తిని పొందుచున్నాయి. దేశఆహార సమస్యను పరిష్కరించటానికి ప్రభుత్వము ఈ చికిత్సలకు ప్రోత్సాహమిస్తోంది. అయినప్పటికి, ఈ శస్త్ర చికిత్సలగురించి అనేకమందికి అనేకమైన అపోహలున్నాయి. ఆ కారణంగా చాలామంది చికిత్స చేయించుకోటానికి వెనుకాడుతున్నారు. ముఖ్యంగా పురుషులు చేయించుకునే చికిత్సను గురించి అపోహలు ఎక్కువ. అది ఖచ్చితంగా పని చేయదనీ, మగతనము పోతుందనీ, దృఢకాయాల మవుతామని, మానసికమైన మార్పులుకూడా రావడం కద్దని జనసామాన్యంలో చాలామందికి అనుమానమున్నది. కాని ఇలాంటి అనుమానానికి తావులేదని వ్యాసకర్త సహేతుకంగా ఈ వ్యాసంలో నిరూపించారు. ఈ శస్త్ర చికిత్స ఎక్కడైనా ప్రమాదం తెచ్చిపెట్టినా, విఫలమైనా, అది శస్త్రచికిత్సకుని లోపమేకాని, శస్త్రచికిత్స లోపంకాదని తెలియజేశారు. అది తెలిసికోనేందుకే ఈ చికిత్స ఎలా చేసేది, ఎందుకు చేసేది అందరికీ తెలిసేటంత సుబోధకంగా వ్రాశారు. ఈ వ్యాసం అనుభవంలేని డాక్టర్లకు కూడా ఉపకరిస్తుందని మా ఆశ.

వ్యాసకర్త పేరు, ప్రజ్ఞగల సర్జను. వెయ్యికిపైగా వేసెక్టమీ ఆపరేషనులను జయప్రదముగా చేశారు. కాబట్టి ఆయన చెప్పినది అధికారంతోనూ, అనుభవంతోనూ కూడినది.

వేసెక్టమీతోపాటు స్త్రీలు చేయించుకొనే స్టెరలైజేషన్ చికిత్సనుకూడా వీరు వివరముగా వివరించారు. సం.

దేశ ఆహార సమస్యను పరిష్కరించటానికి కుటుంబ నియంత్రణ అనేది అవసరమని, అధికారరీత్యా కూడా అంగీకరించబడినది. అందుకనే భారత ప్రభుత్వం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొనేవారికోసం కొన్ని కోట్ల రూపాయలను కేటాయించి, రాష్ట్ర ప్రభుత్వాలద్వారా ఖర్చుచేస్తోంది. కాబట్టి ఈ శస్త్ర చికిత్సం గురించి, జన సామాన్యానికీ, తెలియజేయటం అవసరం.

కుటుంబనియంత్రణకు శస్త్ర చికిత్సలే కాకుండా, ఇతర సాధనాలు కూడా ఉన్నాయి. అవి ఏవీ వీటితో సరిసమానమైనవికావు. అంటే, ఈ శస్త్రచికిత్స లంత నమ్మకంగానూ, ఖచ్చితంగానూ అవి పని చేయవు. అందుకని వాటిని గురించి చెప్పను.

అంతేకాకుండా శస్త్రచికిత్సలలో కూడా స్త్రీ గర్భకోశాన్ని తీసివేయటంవంటి పెద్ద శస్త్ర చికిత్సల ప్రసక్తి కూడా వదిలివేస్తాను. కేవలం సులభమైన రెండు రకాల చికిత్సలను గురించి మాత్రమే చెబుతాను. అవి (1) వేసక్టమీ, (2) స్టెరలైజేషను అనేవి. పురుషులకు చేసేదానిని వేసక్టమీ అంటారు. స్త్రీలకు చేసేదానిని స్టెరలైజేషను అంటారు.

ఈ రెండు రకాల చికిత్సలూ ఏమీ ప్రమాదం లేనివి. తప్పకుండా నమ్మకంగా పనిచేస్తాయి. పైగా వీటికి ఖర్చు కూడా చాలా తక్కువవుతుంది. అంతే కాకుండా పురుషులకు శస్త్రచికిత్స జరిగిన తరువాత కదలకూడదు, తిరుగకూడదు పడుకొనే ఉండాలి అనే ఇబ్బందిలేదు.

ఈ శస్త్రచికిత్సలను, దాని పద్ధతిని సరిగా అర్థం చేసుకోవాలంటే గర్భకోశాలు ఎలా ఉంటాయి, అవి ఎలా పనిచేస్తాయనేది తెలుసుకోవడం అవసరం. అలాగే పురుషుల జననేంద్రియాలను గురించి కూడా తెలుసుకోవడం అవసరం. ఈ వ్యాసంలో ప్రకటితమైన రెండు చిత్రాలు స్త్రీ, పురుష జననేంద్రియాలను విడి విడిగా చూపిస్తున్నాయి. ఈ జననేంద్రియాలలోవున్న లోపలి భాగాలను, వాటి పేర్లను కూడా శ్రద్ధగా చూడండి.


బాలికకు యుక్తవయస్సు రాగానే రజస్వల అయింది అంటాము. అంటే ఆమె గర్భాశయంలోని అండకోశాలు శోణితకణాలను ఉత్పత్తిచేసే స్థితికి వచ్చాయన్నమాట. రజస్వలానంతరం దాదాపు పక్షంరోజులకు ఆ కణాలు గర్భకోశాన్ని చేరుకుంటాయి. పురుష జననేంద్రియంనుంచి ఉత్పత్తి అయ్యే శుక్లకణాలతో కలియడానికి సిద్ధంగా ఉంటాయి. స్త్రీ గర్భకోశంలో ఉద్భవించే ఒక శోణితకణం పురుషుని జననేంద్రియంనుంచివచ్చే ఒక శుక్లకణంతో కలిసిపోగానే గర్భోత్పత్తి అవుతుంది. ఆతర్వాత మిగిలిన శుక్లకణాలు, శోణితకణాలు నిర్వీర్యమైపోతాయి.

ఈ శుక్లకణాలూ, శోణితకణాలూ, అణువు కంటె చిన్నవి. మామూలు కంటికి కనిపించనంతటి సూక్ష్మమైనవి. పురుషుని అండములలో మెలికలు తిరిగి, సన్నవీ, చిన్నవీ అయిన గొట్టాలున్నాయి. ఈ గొట్టాలలో శుక్లకణాలు పుడుతాయి. ఇవి అండాలనుంచి పొడుచుకువచ్చి, కలసి, ఒకే గొట్టం అవుతాయి. ఈగొట్టాన్నే "వేసాడిఫరెన్సు"అంటారు. ఇది అండముదగ్గర మొదలుపెట్టి అంగములోకి చేరుతుంది. దీని పొడవు 10 అంగుళాలు.


ఆ గొట్టాలలో తయారైన శుక్లకణాలు వాటిద్వారానే "వేసాడిఫరెన్స్"ను చేరుతాయి. ఈ వేసా, అండకోశం (స్క్రొటం) గుండానూ, గజ్జలగుండానూపోయి, పొత్తికడుపులోనికి చొచ్చుకొనిపోతాయి. ఇలా చొచ్చుకొని పోవడమనేది, సరిగ్గా మూత్రకోశం వెనుక భాగందాకా సాగుతుంది. అక్కడ ప్రోస్టేట్ గ్రంధిని చీల్చుకొని, మూత్రపుమార్గం (యురిత్రా)లోనికి ప్రవేశిస్తాయి. దీని ద్వారానే పురుషుల మూత్ర విసర్జన, ఇంద్రియ విసర్జన

46-వ పేజీ చూడండి

స్త్రీ జననేంద్రియ భాగాలు




పురుష జననేంద్రియ భాగాలు



ఇంటిల్లిపాదికీ ఆనందం కలిగించే
ఆంధ్రసచిత్ర వారపత్రికను తప్పక చదవండి.







చిక్కు ప్రశ్న

ఒక ఇంటిని 7 గురు దొంగలు ముట్టడించిరి. పోలీసులు చూసినందున 6 గురు పారిపోయిరి. అయితే ఒక్కడు ధైర్యము చేసి లోపలికి పోయి ఒక పెట్టె తెచ్చెను. దాని యందలి వజ్రములను ఒక నిర్జన ప్రదేశమునకు తీసుకు వెళ్ళి లెక్క పెట్టు చుండగా పారిపోయిన 6 గురు దొంగలలో ఒకడువచ్చి 'నాకుకూడా నగ భాగము ఇమ్మనెను.' ఆ విధముగా వా రిద్దరు పంచుకొను చుండగా ఒక వజ్రము మిగిలెను. మరియొక దొంగవచ్చి తన కిమ్మనెను. ముగ్గురు పంచుకొనగా ఒకటి మిగిలెను. 6 గురు దొంగలు అగు వరకు ఒకరత్నము మిగులుచుండెను. 7 వ వాడు వచ్చిన తర్వాత 7 భాగములుగా పంచుకొనిన, వారందరికి వజ్రములు సమానముగా వచ్చెను. వజ్రముల సంఖ్య ఎంత? ఒక్కొక్కనికి ఎన్ని వచ్చెను?

ఎస్. రంగనాయకమ్మ (ఖమ్మం)

* * *

జవాబు:

వజ్రముల సంఖ్య 301

ఒక్కొక్కనికి 43

* * *

ఇవికూడా చిట్కా లేనుట!

అబ్బాయ్‌ని నిరుద్యోగంలో
అమ్మాయ్‌ని కాలేజీలో పెట్టండి
ఆ యిద్దర్నీ మాజిక్‌గా
బస్టాండ్‌లో కలపండి
ఒహోయ్! అదేకథ! అదే తమాషా!
అబ్బాయికి హిందీ వేషమ్
అమ్మాయికి జిప్సీ వేషమ్ ఇవ్వండి
ఆ యిద్దర్నీ ఓ డ్యూయట్‌లో
కలపండి
ఒహోయ్! అదే సిన్మా! అదే
హమేషా.
ప్రేమంటే ఇద్దరు చాలరు
ఆ యిద్దరికి వీలుంటే కథ నడవదు.
అందుకే యిద్దరికీ మధ్యను విలన్‌ను
పెట్టండి!
అదేగా హమేషా తమాషా!


'క్రిటిక్' (నిర్దాక్షిణ్యాపురం)

కాకా మహిమ

కాకారాయుడు
కాకలు తీరిన
కాకతీయుల కంటెన్
కడు సమర్థుడు,
కాకా పట్టిన
కామితార్థము లన్నియు
నీ జేరునని
తెలిసికొను 'ముద్యోగి!'
లంచము కంచములోని
బువ్వకంటె కడుతీపి
కనుక, సందేహించక
ఎక్కడనైన తెచ్చి సమర్పించి
కడతేర్చుము నీ
కష్టాలను నిరుద్యోగీ!

ఎస్. దుర్గాదాసు (గూడూరు)





ప్రనకచీకట్లు మసగ్గా లోకమంతా పరుచుకుంటున్నవేళ.

"ఇదుగో, మీ కెక్కడ్నుంచో టెలిగ్రాం !" వళ్లోకి విసిరింది రాధ.

"క్రింద సంతకమెవరిదో చూడు !" గోపాలం సోఫాలో వాలిన మత్తులోంచి అడిగాడు.

"టెలిగ్రాంలో సంతకాలుండవు, పేర్లు రాస్తారంతే !" రాధ టెలిగ్రాం విప్పుతూ నవ్వింది.

"పరాచికాలు తర్వాతగాని, ఎవరి కొంప మునిగిందో చూడు ముందర !" గోపాలం కళ్ళు తెరవకుండానే మొగం చిట్లించి విసుక్కున్నాడు.

"నాన్న దగ్గర్నుంచి, మన్నిద్దర్నీ ఉన్న పళంగా వచ్చెయ్యమంటున్నారు."

గోపాలం, నాలుగడుగులు దూరంలో ఆటం బాంబు పేలినట్టు ఉలిక్కిపడి లేచాడు, "ఏదీ ఏదీ" అంటూ.

"పాపతో వెంటనే వచ్చెయ్యి — మామ"

"ఈ మధ్యెప్పుడూ పెళ్ళి, పండగ, బారసాల, వగైరాలేం లేవే ? ఎందుకు రమ్మంటున్నట్టు ?" గోపాలం తనలో తానే అనుకుంటున్నట్టు బయటికనేశాడు.

గోపాలం చాలా అవసరంగా ఆమెతో మాటాడాలనుకున్నప్పుడు రాధ చెట్టెక్కి కూర్చుంటుంది. ఆవేళకూడా సరిగ్గా అలాగే తన కేం పట్టనట్టు వంటింట్లోకెళ్లి ఏదో సర్దడం మొదలెట్టింది. మామూలుగానే గోపాలం కాళ్ళీడ్చుకుంటూ వెనకాలే పోయి గడపమీద కూలబడ్డాడు.

"అదికాదు రాధా !"

"ఏదికాదు ?" విసురుగా తిప్పికొట్టింది.

"ఇప్పుడెందు కెళ్లడం, అక్కడికి ?"

"ఎందుకంటే ఏం చెప్పను ! పోనీ, రావడం లేదని రాసిపారెయ్యండి."

గోపాలం తికమక పడ్డాడు. రాధ సరిగా సహకరించడంలేదు. ఇంక ఆమెని దార్లోకి తీసుకురావడం బ్రహ్మతరంగాదు; తన తరం అంతకన్నా కాదు.

పెద్ద మామంటే గోపాలానికి హడల్. ఆయన మాట కెదురుచెప్పి ఎవరూ నిలబడలేరు; గోపాలం అసలు బతకలేడు. వెళ్లక తప్పలేదు.

"ఏంరా బడుద్ధాయి ! అలా చిక్కిపోయావు ? ఊరుమీదపడి అడ్డగాడిదలా తిరుగుతున్నావా ?" యింట్లో కడుగు పెడుతున్న గోపాలాన్ని చూసి పలకరించాడు, మామ.

ఆయన మాట కొంచెం పెళుసుగాని, హృదయం నవనీతం అనుకున్నాడు గోపాలం. హిహిహి భాషలో సమాధానంలాంటిది వదిలి లోపలికి వెళ్లిపోయాడు.

మామయ్య ధోరణి చూస్తే మూడ్స్‌లో ఉన్నట్టు లేదు. ఎదటబడ్తే తను ఫస్ట్‌ఫారంనుంచి బార్ కౌన్సిల్‌దాకా ఏ పరీక్ష ఎన్నేళ్ళు కష్టపడి నెట్టుకొచ్చిందీ, ఎప్రెంటిస్‌గా కోర్టులో చేసినదంతా అందరి యెదటా వల్లిస్తాడు. ఎందుకేనా మంచిదని, మధ్యాహ్నం భోజనం, నిద్ర, మూడు గంటల కాఫీ, అన్నీ మేడమీదే కానిచ్చేసి మొహం చాటేశాడు గోపాలం.

ఏ మాట కా మాట చెప్పుకోవాలి, రాధ యింటి దగ్గరైతే అప్పుడప్పుడు కొంచెం మోతాదుమించిన తిక్కలో పోతూంటుంది. కాని యిక్కడైతే సిసలైన అర్ధాంగి. తనేం చెప్తే అంతే. తనే జీవితసర్వస్వం అన్నట్టు కనబడుతుంది. ఒక్క మామయ్యని తప్పించి యింట్లో యింకెవర్నీ పల్లెత్తు మాట అననీయదు తనమీద. అసలు రాధే లేకపోతే తన బతుకు అంధకార బంధురం, చీకటి గుయ్యారం, తిమిరలోక విహారం. ఇంకా యిలాంటిదే యేదో అయిపోయేదనుకునేంతలో —

"నాన్న మిమ్మల్ని పిలుస్తున్నారు !" అంటూ రాధ వచ్చి గుమ్మంలో నిలబడింది.

"నిద్ర పోతున్నానని చెప్పక పోయావా ?"

"ప్రొద్దున్న రాగానే, అడిగితే అదే చెప్పాను. మధ్యాహ్నం అంతే. ఇంకెప్పుడూ అలాగే అంటే యిదేదో జబ్బనుకొని ఆయనే పైకొస్తారు." రాధ నవ్వింది.

అంతకన్నా ఘోర ప్రమాదం యింకోటుండదు! ఈ సిగరెట్ టిన్ను, హాలివుడ్ మాగజిన్లు, హాల్యా సాహిత్యం—యిదంతా చూస్తే .... బాబోయ్,

గోపాలం గబగబా దిగి వెళ్లాడు. హాల్లో యింకెవరూ లేరు. ఆయనొక్కడే ముసిలి సింహంలా వాలుకుర్చీనిండా సాగి పడుకొన్నాడు. మొగం ప్రశాంతంగా ఉంది. కళ్లు అర్ధనిమీలితాలయి గోడమూలకేసి చూస్తున్నాయి.

"గాడ్ యీజ్ గ్రేట్ ! గాడ్ యీజ్ గ్రేట్! దేవుడు నిజంగా చాలా గొప్పవాడు !" అనుకొని గుండెలమీద బొత్తాంలు సలుపుకుంటూ ఎదురుగ్గా ఓ కుర్చీలో కూలబడ్డాడు. పదడుగుల దూరంలో రాధ నిలబడింది.

"ఇలా వచ్చి కూచో అమ్మా!" రాధని దగ్గరకి పిల్చాడు ముసలాయన. రాధ తండ్రిపక్క కుర్చీలో కూర్చుంది. అలాంటి పరిస్థితుల్లో రాధ నిజంగా బుల్లి పాపాయిలాగే అమాయకంగా ఏమీ ఎరగని దానిలా నడుచుకొంటుంది.

కాసేపు భయంకర నిశ్శబ్దం. గోపాలం 'గోళ్ళు కొరుక్కుందా' మనుకొన్నాడు కాని మామయ్య మండిపడ్తాడని గోడమీద బల్లికేసి చూడసాగాడు.

"చూడు మామా ! ఆ బల్లి పురుగుల్నెలా తింటోందో!......దేవు డిలా ఒకర్ని మింగి యింకోర్ని బతకమనెందుకు రాశాడో ?" గోపాలం ఏదో మాట్లాడాలని కొంచెం ఉన్నత స్థాయిలోనే మొదలెట్టాడు.

"ఊర్కే కబుర్లు చెప్పక, నేను చెప్పేది జాగ్రత్తగా విను." మామయ్య లేచి తిన్నగా కూర్చొని మొదలెట్టాడు: "రేపు ఆదివారం యిక్కడికి మంత్రిగారొస్తున్నారు. ఆయనా, నేనూ గాంధీ గారి టైంలో ఒకే జైల్లో పక్కపక్క గదుల్లో మకాం. ఇద్దరికీ అక్కడే బాగా జతకలిసింది. ఆయన చాలా గొప్పవాడు, ఖచ్చితమైన మనిషి. ఆ తర్వాత యిద్దరం ఉమ్మడిగా చాలా సత్యాగ్రహాల్లో పాల్గొన్నాం. ఉత్తర హిందూదేశమంతా ఇద్దరం కలిసి తిరిగాం. అయిందా ! ఇప్పుడిక్కడి కాయన రెండు రోజులు విశ్రాంతికని వస్తున్నారు. మొన్నలా ఢిల్లీకి పోయినప్పుడు కలుసుకున్నాను. ఇన్నాళ్లైనా, తనిప్పుడు పెద్దపదవిలో ఉన్నా, పాపం, చాలా మర్యాదగా, నిరాడంబరంగా గౌరవించాడు. ఏదో పిచ్చాపాటీ మాట్లాడుకుంటూంటే ఆయనొక మంచి



నమ్మకస్తుడైన పర్సనల్ సెక్రటరీకోసం వెతుకుతున్నట్టు తెలిసింది. నువ్వెంత బడుద్ధాయివైనా లాయరు వనిపించుకుంటున్నావు గాబట్టి, ఏ సంగతి గుర్తుకొచ్చి వెంటనే చెప్పాను. ఆయన అంతకన్నా కావల్సిందేమిటన్నట్టు, చాలా ుుదయ్యారు. రేపిక్కడికి వచ్చినప్పుడు చూస్తారని పిలిచా నిన్ను. నువ్వు కాస్త వళ్ళు దగ్గరపెట్టుకుని పెద్దమనిషిలా నడ ుకో, ఆయనున్న నాలుగు రోజులైనా !''

మామయ్య లార్డ్ కర్జన్లా ఠీవిగా ఏకబిగిన దంచి మాట్లాడేసి, ఇంక చెప్పాల్సిందేంలేదన్నట్టు ఊరుకున్నాడు. గోపాలం బిక్కచచ్చిపోయి తలొంచుకున్నాడు. కాసేపంతా నిశ్శబ్దం.

"ఆయన కుద్యోగమెందుకు నాన్నా! ఇప్పుడేం తక్కువైంది వాళ్ళవెనక, వీళ్ళవెనక పడి తిరగడం?''

రాధ నాన్నని సవాలు చేసింది.

గోపాలం రాధకేసి చూడకుండానే మనసులో కొన్నివేల కృతజ్ఞతలు, ఇంకెన్నో అవీ ఇవీ ఇచ్చుకున్నాడు; ఇంతటాపద సమయంలో అడక్కుండానే శరణిచ్చినందుకు.

"ఎందుకంటావేం తల్లీ! మామయ్య గడించి పడేసింది ఉందే అనుకో. అయితేమాత్రం ఇంత మంచి అవకాశాన్ని జారవిడుచుకోడం ఎందుకు? ఆ మహానుభావుడి వెనకాల తిరిగితేనన్నా కాసిని మంచి గుణాలు అలవడతాయేమో! కోర్టుకెళ్ళి మెమ్మెమ్మే అనడం తప్పించి ఇంకో మాట రాదాయెను! ఇంకెంత సేపూ కోర్టు వరండాల్లో, కాఫీహోటళ్ళలో, చెట్లకింద బాతాఖానీ కొడ్తూ 'వాళ్ళు బాగున్నారు' 'వీళ్ళు బాగున్నారు' అంటూ వ్యాఖ్యానాలు చెయ్యడం, గ్రామ ప్రదక్షిణం తప్ప, వేరే పనేముంది? అంతకన్నా కాస్త ఇది అన్నివిధాలా ఉపయోగపడే మార్గం!'' మామయ్య రాధతో మాట్లాడుతున్నప్పుడు పిడుగులు కురిపించడు సరి కదా; వెన్నెంత మెత్తగా; మొగం చిట్లించి కాస్త పరుషంగా మాటాడితే కూతురెక్కడ కందిపోతుందో అన్నంత మంచిగా మాట్లాడతాడు.

రాధ ఇంకేమన్నా చెబుతుందేమోనని ఆశగా చూశాడు గోపాలం. రాధ మాట్లాడలేదు. గోపాలానికి రాధమీద బోలెడు కోపమొచ్చింది. కసిదీరా బుగ్గలు మెలేయాలనుకున్నాడు.

"ఆ తర్వాతేమైనా, ముందర పోనీ; ఆయన దగ్గిర కాస్త బుద్ధిమంతుడని మాటదక్కించుకోగోపీ!'' మామయ్య చివరి మాటలు ఖచ్చితంగా అనేసి వెళ్ళిపోయాడు బైటికి. మామయ్య కొంచెం తగ్గినట్టు కనబడినా లోపల ఇదివరకటంత గట్టిగానూ ఉన్నట్టు తెలుస్తూనే ఉంది. గోపాలం నెమ్మదిగా రాధదగ్గిర చేరి బతిమాలుతున్నట్టు చెంపలు నిమురుతూ అడిగాడు.

"ఎలాగే పాపాయి, ఇంత గండం వచ్చిపడ్తుందనుకోలేదు!''

"ఎందుకురా ఏడుస్తున్నావంటే 'ఎల్లుండి మా వాళ్ళు కొడతా'రన్నాట్ట! అలా ఉంది మీ ధోరణి!'' రాధ వక్రోక్తిలో సహాయ—నిరాకరణ చేసింది.

గోపాలం విసురుగా బయటికెళ్ళి, తోటలో తలొంచుకొని, శ్మశానం సీన్లో హరిశ్చంద్రుడిలా విషాదంగా అడుగులు వెయ్యసాగాడు.

గౌరవ మంత్రిగారిని "అచ్చం గాంధీ", "శుద్ధ ఖద్దరు", "పెద్ద వకోడీ", అనటాని, ఎవరి స్థాయిలో వాళ్ళు పిల్చుకుంటూంటారు. ఎనభై ఏళ్ళ ముసిలి. పొగ పీల్చరు, వేడి పానీయాలు ముట్టరు, పరస్త్రీలని కన్నెత్తి చూడరు, బద్ధకం అనేది ఎరుగరు, సహించరు—ఇంకా తనలాంటి నడుచువాళ్ళకి నరిపడని ఎన్నో లక్షణాలున్నాయి. వాటన్నిట్నీ తనాచరించి ఊరుకుంటే బాగున్ను. ఆయన వాటిని దేశంలో ప్రచారంచేసి, సంఘాన్ని ఓ అర గజం ఉద్ధరించాలని కంకణం కట్టుకున్నారు. సరే, ఇంక వెంటనున్నవారు తప్పనిసరిగా ఆయన్నన్నిట్లోనూ అనుసరించాల్సిందే. ఆ మంత్రిగారి ఆంతరంగిక కార్యదర్శి అయితే ఇంకేముంది! ఈ గోపాలం చచ్చిపోయి, మరో కొత్త వ్యక్తి అవతరిస్తాడు. గోపాలం గుండె ఆలోచించినకొద్దీ పసిఫిక్ మహాసముద్రంలోతుకి దిగిపోతోంది.

— 43వ పేజీ చూడండి



జరిగిన కథ

రామచంద్రపురవాస్తవ్యుడు ప్రసాదరావుగారి కుమార్తె, నిర్మలను అజంతా విహారాలు చూచేందుకు సహాధ్యాయినులతో కళ్యాణంగా ప్రోవలో కారు చెడిపోయి ప్రయాణంసాగక బాధపడుతున్న వి. శేఖరక్ కుటుంబులతో పరిచయం ఏర్పడుతుంది. ఆ శేఖరక్ భార్య చిన్నమ్మగారు నిర్మలను తన అక్కగారి కుమారుడు ప్రకాశ్‌తో, వసంతకు పెట్టుకానుకలోని ఐదువందలతో వివాహం జరుగుతుంది. శశి, కుసుమలకు కూడా ప్రసాదరావుగారు వివాహాలు చేస్తారు. కోడంటికం భరించలేని కుసుమను భర్త అనుమతిలో ప్రసాదరావుగారు ఇంటికి తీసుకువస్తారు. ప్రకాశ్ మన స్థిమితం తప్పగా కాంకాయి పిచ్చి ఆస్పత్రిలో చేరుస్తారు. రాజారావుగారు తను తాతగారికి పిచ్చి ఉండేదన్న విషయాన్ని వెల్లడిస్తారు. భర్త వ్యవహారాలకు లోనయ్యాడని విని కుసుమ ఆత్మహత్యకు పూనుకుంటుంది.

8

ఉత్తరం చదివి చదవకముందే ఒక్క పరుగున ఇంజనీరుగారి సెలవు తీసుకుని—సుబ్బారావు వాయువేగంతో ఇంట్లోకొచ్చి పడ్డాడు. తలుపుమీద భారంగా గుద్దుతుంటే పిడుగులుగాని పడటం లేదుగదా—అనుకుంటూ తలుపు తీసింది తల్లి.

కొడుకు వాలకం చూసి ఆమె నిర్ఘాంతపోయి నిర్జీవ ప్రతిమలా నుంచుండిపోయింది.

"అమ్మా—ఇక ఆగను .... నీ ఇష్టం చెప్పు .... వాడు-నా అన్న—ఇక్కడుండేందుకు వీలులేదు. వాడి వెంట వెడతావా వెళ్ళు .... ఇక్కడే ఉంటావా ఉండు .... నీ ఇష్టంగానీ ఇంకోసారి వాడు ఈ ఇంటి గడప తొక్కితే వూరుకోను. ఓర్చుకుని .... ఓర్చుకుని, నా ఓర్పంతా నశించింది .... నీ ఇష్టం. ...నాన్నా! నీకూ చెబుతున్నా .... నా దగ్గరుంటే మీ కేవిధమైన కష్టం కల్గించను .... మిమ్మల్ని పోషించటం భారంకాదు .... వాడితో వెడతా నంటారా వెళ్లండి...." సుబ్బారావు ఆయాసపడుతూ చెమటలు కారుతున్న ముఖంలో రెండు కళ్ళు చింతనిప్పుల్లా ప్రకాశిస్తూ సూర్యకాంతి మెర పించేట్లుగా ఉంటే, ఉద్రిక్తుడై అంటున్నాడు.

ఈ హఠాత్సంఘటనకు తల్లిదండ్రులు పాలి పోయిన ముఖాలతో బిక్కపోయి చూస్తున్నారు. ఎడమచేతి అరచేతిలో కుడిచేతి పిడికిలితో గుద్దుతూ ఇంట్లో విసురుగా పచార్లు చేస్తున్నాడు. కాల భైరవుని అవతారమా! అన్నట్లున్న కొడుకు ప్రవర్తన వారికేం అర్థంకాలేదు. "చెప్పండి త్వరగా ఇవ్వాళే తేల్చుకోవాలి" అన్నాడు నడుం మీద చేతు లుంచుకుని వారిద్దరిముందుకెళ్ళి.

"అసలే చత్వారంతో కళ్లగుపించక చస్తున్నా. గుడ్డివాడితో సమానంగా ఉన్నానురా నాయనా! ఈ వయస్సులో ఈ స్థితిలో ఎక్కడికి వెళ్లను? ఏమన్నాగానీయ్ ఇక్కడే ఉంటా .... మరి మీ అమ్మ సంగతేమిటో నువ్వే తేల్చుకో" అన్నాడు తండ్రి.

"అమ్మా! ఇక నువ్వు చెప్పు. నీ అండ చూచుకునే అన్నయ్య ఇంతగా విజృంభిస్తున్నాడు. ఇంత కాలం వార్ధక్యంలో ఉన్న మీకు మనఃక్లేశం కల్గించ కూడదని—చివరికి సంసార సుఖాన్ని కూడ దూరం చేసుకున్నాను. ఇక ఆగటం కలలో మాట .... చెప్పు .... వెళ్తానంటావా — చిల్లికాని, పయాసైసా కూడ పంపను .... నా కనవసరం .... ఇక్కడే ఉంటావా! నేను, కుసుమ నిన్ను మంచం దిగనివ్వం .... చెప్పేసెయ్ త్వరగా" అంటూ అవసర పెడుతున్నాడు.

ఆమె కన్నీరు మున్నీరుగా ఏడుస్తోంది. ఇద్దరి కొడుకుల మధ్య నలిగిపోతోంది; పగిలిపోతోంది.

88 పేజీ చూడండి

సరిగమలు

వి ఎ కె రంగారావు

అనుకరణ సంగీతం అందించడంలో గమనించవలసినది ఒక ముఖ్యాతిముఖ్యమైన విషయం: కొందరి పాటలు అనుకరించడం సులభం. దీనికి చాల మట్టుకు కారణం వారి వరుసలలో కేవలం రాగానికే ప్రాధాన్యత ఎక్కువగా ఉండటం. ఉదాహరణకు నౌషాద్ పాట లేవైనా తీసుకోవచ్చు. ("అమర్" లోని "ఉమంగోఁ కో సఖి", "ఇలవేలుపు" లోని "వీవె భారతస్త్రీ పాలిట") కంఠం తిరిగే పాటకులు ఉంటే పైమాదిరి పాటలు అనుకరించడం సులభసాధ్యమే. మరికొందరి పాటలు ఉంటాయి. వాటిలో వాద్యగోష్ఠికి చాలా ప్రాముఖ్యత ఇవ్వబడి ఉంటుంది. ఉదాహరణకు ఒ. పి. నయ్యర్ చేసిన పాట లేవైనా తీసుకోవచ్చు. నేర్పరులైన వాద్యగాళ్లు ఉంటే ఇటువంటి వరుసలను అనుకరించడం కూడ ఏమంత కష్టంకాదు. ("ఛూ—కె—మల్ మల్"లో "జాదూగర్ సావరియా", "అబ్ తో తుమ్ సంగ్ నైనా లాగే", "బండరాముడు" లోని "రారా ఇక ఓ రసికా", "పూలో యమ్మ పూలు") మాతృకలోని అందం రాకపోయినా, కొట్టవచ్చినట్టు వెలితి కనపడదు. ఈ రెండు విధాలకు చెందని మరొక తరగతి సంగీత కృతులున్నవి. వీటి ధ్వనే వేరుగా ఉంటుంది. ఏమాత్ర మాత్రలో కర్తలాఘవం కనపడుతుంది ఈ పాటలు వింటుంటే. సి. రామచంద్ర పాటలు ఇటువంటివి. వారి సంగీతమంటే ప్రాణాలిచ్చేవారు చాలామంది. కొందరు అంతగా మెచ్చుక పోవచ్చు. కాని విశేష మేమిటంటే వారూ వీరూ కూడా ఒకచో ఏకీభవిస్తారు. సి. రామచంద్ర సంగీతంలో దశాబ్దాలు శ్రమించి తవదిగా చేసుకున్న శబ్ద సరస్వతి విశిష్టమైన ధ్వని ఉంటుందని. ఇటువంటి మేధావుల కృతులు అనుకరించబూనటం దుస్సాహసం. అలా చేయ ప్రయత్నించినవారంతా (ఒక్కరు తప్ప) పప్పులో కాలు వేశారు.

పై దుస్సాహసాన్నే సుసర్లవారు ఇంతకు ముందు రెండు మార్లు తలపెట్టారు. "సంతానం' లో "సంగీతమేలా" అన్నది. "మబాకాతారా" లో టైటిల్ సాంగ్ వింటూంటే ఇటువంటి సంగీత మేలా అనిపించింది. రెండవది : "ఇలవేలుపు" లోని "నీవుము విడి". దీనికి మాతృక "వాస్తిక్" లోని "దేఖ్ తేరే సంసార్‌కి హాలత్." దీనిని వింటుంటే అయ్యో! మన సంగీత దర్శకులు ప్రతిభాన్వితులై యుండి కూడ నీవుము విడి ఇటువంటి పనులు చేస్తున్నారే అనిపిస్తుంది. పై రెండు మాతృకలు సి. రామచంద్ర మధుర సంగీత ఖేంకే. వారిని అనుకరింత రెండుసార్లు ప్రయత్నించి ఘోర పరాజయం పొంది కూడ మూడవసారి ఆ అకృత్యమే తలపెట్టారంటే ఏమనుకోవాలో, వారిని ఏమనాలో తెలియటంలేదు. ఈ ఆఖరిదే నేను చిత్రీకరణ చూసిన పాట.

ఈ మూడవ పాటకు మాతృక "పర్‌చ్ఛాయి" లో లతా పాడిన "కట్‌తీహై దుఖ్ మే దిల్" అనే పాట సి. రామచంద్ర అపూర్వసృష్టి. ప్రియుడు ఎటుపోయాడో, ఎక్కడున్నాడో తెలియక ఎడబాటుతో కుందుతూ నాయిక పాడే పాట అది. పలికిన ప్రతి స్వరానికి అనుస్వరంగా అపారమైన విషాదం ధ్వనించేటట్టు వాద్యగోష్ఠి అమర్చి రామచంద్ర ఈ పాటను హరి కాంభోజి మేళంలో చేశారు. రామచంద్ర పట్టుదలలలో ఒకటి కేవలం రాగంతోనే భావం వ్యక్తం చేయాలని. ఆ విషాద సూచకమైన రాగాన్ని, వరసని తీసుకొని దక్షిణామూర్తి ఏమిటి చేశారో తెలుసా ? ఒక మొదటి రాత్రి దృశ్యంలో జొనిపారు. అది మాతృకతో పరిచయం ఉన్నవారికి ఎంత జుగుప్సాకరంగా, ఎంత హాస్యాస్పదంగా ఉంటుందో నే నూహించగలను గాని చెప్పలేను. సముద్రాల వారి సాహిత్యం, సుశీల ఘంటసాలల కంఠాల సుగంధం గడ్డివాముకు పూసిన శ్రీగంధ మైనవి.


ఈ విధమైన అనుకరణ సంగీతం అందించే సంగీతదర్శకు లందరికీ ఒక సాకు ఉంది. ఏ నిర్మాతో, దర్శకుడో చేయమన్నాడని నేరం వాళ్ల నెత్తిమీద రుద్దేస్తారు. నిజంగా దర్శక, నిర్మాతలు ఆ విధంగా నిర్బంధించినా వారు భరించవలసిన నింద అందులో కొంత మాత్రమే. వారు చూపిన హిందీ పాటకన్న మంచి వరసకట్టి వారల మనస్సు మార్చే బాధ్యత సంగీత దర్శకునిది. అది తమ చేతకాకపోతే మరొక హిందీ వరస, సన్నివేశానికి అతికేది, చూపాలి. ఈ రెంటికీ ఒప్పుకోని పాషాణ హృదయులు ఆ దర్శక, నిర్మాతలైతే వారికి పనిచేయడం మానుకోవాలి. కాని ఇటువంటి కాని పనులు చేసి, ఉన్న పేరు ఉడిగించుకోవడ మెందుకు ?

ఇప్పుడు సుసర్ల "వేములవాడ భీమకవి", "విరాటపర్వం" వంటి నాలుగైదు ముఖ్యమైన చిత్రాలకు పనిచేస్తున్నారు. వాటిలోనైనా తమ స్వంత కల్పనాశక్తిని చూపించి ఇమిటేషన్ దక్షిణామూర్తి అని ఇప్పుడు అంటున్నవాళ్ల నోళ్లు మూయించి సంగీతప్రియుల మన్నన లందమని వారికి విన్నపం.

రికార్డింగ్ జరుగుతుండగా నేను విన్న రెండో పాట గురించి: ఇది బి. ఎన్. రెడ్డి సారథ్యాన శంభూ వారు నిర్మిస్తున్న "పూజాఫలము" చిత్రానికి రాజేశ్వరరావు సంగీత సారథ్యాన జానకి పాడిన "శివదీక్షాపరురాలనురా" అనే ప్రఖ్యాత జావళి. దీని కర్తలైన విఖ్యాత వాగ్గేయకారులు శ్రీ ఘనం శివయ్య రెండు వందల ముప్పదియేండ్ల క్రిందట దివంగతులైనారు. అప్పటినుంచి ఈ జావళి శాస్త్రీయ సంగీతాధ్యయనాసక్తుల ప్రశంసలనేగాక, ఘన పంచమ వేదాభ్యసనా ప్రసక్తుల ఆసక్తిలోన, ఉన్నదే. "ఈ రచనలోని వ్యంగ్య విలాస మేమిటంటే—శైవ దీక్షాపరురాలైన సామాన్య నాయిక వైష్ణవమూర్తియైన మన్నారు రంగని—శ్రీ వైష్ణవుడంటే చేరనురా—అని, పడిగ జొచ్చి మతము చౌరవకు—శివార్చనవేళ—అని, పోపొరా మన్నారు రంగా—మల్లాడకురా—అని నిరాకరించడం" (రజని—ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర.)

ఈ శృంగార శ్లేషాలంకారాలంకృతమైన జావళి నేటికీ సంగీత సభలలో రాణిస్తూ ఉంటుంది. రాగం కురంజి. రాజేశ్వరరావు దీనికి అమర్చిన వరుస సాంప్రదాయాన్ని సన్నిహితంగా అనుసరిస్తూ రెండవ చరణం కడ మాత్రం కొత్త పుంతలు త్రొక్కింది. ఈ పాట పాడటంలో హాయి కాదు ముఖ్యం—ప్రౌఢజాణతనం. అవి రెండూ పలుకు పలుకునా కులుకులు చిల్కరించి విన్నవారి మేనులు పుల్కరలెత్తేటట్లు జానకి పాడారు. ఆఁ అవును. జానకి "ఏవో లైట్‌సాంగ్స్ కాని, హెవీ కర్నాటకం పాడలేదండి" అని పుల్లవిరుపుగా పెదవి విరిచే పెద్దమనుషు లెవరూ అక్కడ కనబడినట్లు లేదు. అలాంటి వారికొక ఒక మారు రెడ్డిగారిని ప్రార్థేయంబు సేసి, ఆ పదంబును ఆమూలాగ్రంబుగా విని తమ ఉద్దేశంబును మార్చుకొనియెదరా ! సంతసంబు.

పై పాటకు మధ్యలో తబలా వరసలు కూర్చటమే కాక, చివరన జానకితోబాటు నోటితో దరువులు పలికిన నాట్యాచార్యులు పసుమర్తి. ఇప్పాట యందు ప్రతిబింబించిన వారి నృత్య చాతుర్యము కొద్దిగాదు. ★



దైవజ్ఞ పొతూరి శ్రీరామమూర్తి

9-11-1962 శుక్రవారము మొదలు
15-11-1962 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రస్తుతం గ్రహబలం తక్కువ. వృత్తిలో మీరు శ్రమ పడతారు. కాని, ఎదటివారిని సంతృప్తి పరచటం అసాధ్యంగా తోస్తుంది. వస్తువులు పోగొట్టుకొనటం, సమయానికి ఆలోచన తోచకపోవటం వీటివల్ల చేసిన పనినే తిరిగి చేయవలసివస్తూ ఉంటుంది. దూరమందున్న బంధుమిత్రులవద్ద నుంచి అనుకూల వార్తలు తెలుస్తవి. వారం రెండవభాగంలో అనారోగ్యంవల్ల బాధపడతారు. స్థిరాస్తులకు సంబంధించిన కార్యకలాపాలు సవ్యంగా సాగుతవి. మొత్తంమీద దుబారా ఖర్చు అధికం అవుతుంది. కుటుంబంలోనివారి అభిప్రాయాలు తలొక విధంగా ఉండటంవల్ల మీరు నలగవలసి వస్తుంది. పట్టా [?] వ్యాపారం వంటి వాటిలో గాని, వ్యవహార రంగంలో గాని నిర్లక్ష్యంగా ప్రవర్తించవద్దు. 12, 13 తేదులలో ధనలాభం, సంఘంలో కీర్తి.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఎప్పటికప్పుడు నిష్కర్షగా మాట్లాడి ముందు ముందు చిక్కులు రాకుండా పనులు పూర్తి చేసుకొనగలుగుతారు. తాత్కాలికంగా ఆదాయం మాత్రం తగ్గుతుంది. రాజకీయాలవంటి బాహ్య విషయాలలో అంతస్తు, హోదా బాగుంటవి. బంధుమిత్రులకు సహాయం చేయువలసి రావచ్చు. ప్రస్తుతం అవకాశం లభించదు. స్వంత వృత్తి ఉద్యోగాలలో శ్రద్ధ వహించటానికి అవకాశమూ, మనస్థిమితము కూడా లోపించే సూచనలున్నవి. నౌకరులు మొదలయిన వారితో స్పర్థలు వచ్చి తిరిగి సమసిపోతూ ఉంటవి. కుటుంబ బాధ్యతలు పెరుగుతవి. స్నేహితులను నమ్మి ఏ పనిలో ప్రవేశిద్దామనుకున్నా సమయానికి నిరుత్సాహం తోస్తుంది. వారాంతంలో వ్యవహార సంబంధమైన చికాకు కలుగవచ్చు. 9, 10 తేదులలో లాభ, శుభవార్తలు, ప్రయాణ సూచన.

> **గ్రహస్థితి**
>
> కర్కాటకంలో అంగారక రాహువులు; తులలో సూర్య బుధ శుక్రులు; మకరంలో శని కేతువులు; కుంభంలో గురువు; మీన మేష వృషభ మిధునాలలో చంద్రుడు

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ సమయంలో ప్రతి చిన్న విషయంలోను వ్యతిరేకధోరణి కనిపిస్తూ ఉంటుంది. నిష్కపటంగా ఉన్నదున్నట్లు మాట్లాడేవారు తక్కువ. అనుకున్నదానికంటె అధికంగా ఖర్చుపెట్టీ కూడా మాట దక్కకుండా పోయే అవకాశాలున్నవి. మంచి మాటలతో భారం మీమీద వదలి తమాషా చూచేవారు ఉంటారు. ప్రయాణాలకు ఆటంకం రాగల అవకాశాలున్నవి. తలవనితలంపుగా ధనాదాయం లభిస్తుంది. విద్యారంగంలో శ్రమ అధికంగా ఉంటుంది. కాని, పెద్దల, తోటివారి ప్రోత్సాహము బాగుంటవి. వృత్తిలో క్రొత్త అవకాశాలు కనుపించగలవు. పిల్లల మూలంగా ఆనందం లభిస్తుంది. మొత్తంమీద ఈ వారం అపవాదులు గాని, కలహప్రసంగాలు గాని రాకుండా చూసుకొనటం మీ కర్తవ్యం. 12, 13 తేదులలో అధిక శ్రమ, నిరుపయోగమైన ఖర్చులు

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

పోటీని ఎదుర్కొని జయం పొందగలుగుతారు. సంఘంలో మిమ్ములను ఆదరించి సహాయం చేసేవారు లభిస్తారు. వారం ఆరంభం మంచి క్రమక్రమంగా వ్యాపార వృత్తులలో అభివృద్ధి లక్షణాలు కనుపిస్తవి. బంధువులవద్ద మంచి ఆదుర్దాతో కూడిన వార్తలు వింటారు. ఈ వారములో పెద్ద మొత్తాలుగా ధనం చేతికి వస్తుంది. అకస్మాత్తుగా ఇతరుల కలహ ప్రసంగాలలో దిగటం జరుగుతుంది. వృత్తిలో మీ మాటను కాదనే వారు తటస్థపడతారు. దూరపు ప్రయాణాలు చేయవలసివస్తుంది. ఇతరుల చేతికి పోయిన ధనం గాని, వస్తువులు గాని, సులభంగా తిరిగి వస్తవని అనుకోవద్దు. వారాంతంలో సుఖభంగం, 10, 11 తేదులలో వ్యవహార జయం, ధర్మకార్యాలు, క్రొత్తవారితో స్నేహం.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ప్రస్తుతం మీరు ఏ విషయంలో నైనా చొరవతో ముందుకు పోగలుగుతారు. ఒకరి సహాయాలను అంతగా వాంఛించవలసిన అవసరం ఉండదు. ఒక్క

క్కప్పుడు పరిస్థితుల ప్రభావంవల్ల కోపం వస్తూ ఉంటుంది. అయితే సమయంలో నిగ్రహించుకొని గౌరవం పొందగలుగుతారు. మీ ఆరోగ్య స్థితి ఇంతకుముందుకన్నా తృప్తికరంగా ఉంటుంది. అనవసరంగా మీ స్వంత విషయాలలో ఇతరుల జోక్యం ఎక్కువ కాగల అవకాశాలున్నవి. వ్యవహార రంగంలో మీ జాగ్రత్తవల్ల కష్టనష్టాలు తొలగిపోతవి. ఇతరులకు సహాయం చేదామనే భావంతో ఏ పని ప్రారంభించినా ప్రస్తుతం అనుకూలించే సమయంకాదు. అధికారులతో సంబంధించిన పనులు కొంత శ్రమకరంగా ఉంటవి. 14, 15 లలో శుభకార్యాలు, వృత్తిలో తోటివారి సహాయం.

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఈ వారం అంతా ఆరంభ శూరత్వం అన్నట్లుగా ఉంటుంది. ధనాదాయం విషయంలో పెద్ద మార్పు ఏమీ ఉండదు. మీ బుద్ధిబలంతో వ్యవహార సమస్యలను పరిచేసుకొంటారు. మీరు ఎంతో ఆడంబరంగా చేదామనుకున్న పనులు ప్రశాంతంగా పూర్తి అవుతవి. వృత్తిలో తోటివారి ప్రోత్సాహము, మంచి పేరు లభిస్తవి. విలువగల వస్తువులమీదా, స్థిరాస్తుల మీదా మీ డబ్బును వినియోగించవలసిన సమయం. కుటుంబంలోని వాతావరణం ప్రస్తుతం మీ మానసిక స్థితికి సంతృప్తికరంగా ఉండదు. మీ నిత్యకృత్యాలలో మార్పు అవసరం అవుతుంది. సాహిత్య విద్యా విషయాలపైన శ్రద్ధ వహించలేకపోతారు. అధికారులతో క్రొత్త కాంట్రాక్టులు మొదలయినవి నిర్ణయించుకొనతగిన సమయంకాదు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఈ సమయంలో మీ మాటలు, మీ పనులు ఎదుటివారికి ఆశ్చర్యంగా తోచవచ్చు. యథార్థంతో **బాటు అవతలివారి మనస్సును కూడా తెలుసుకొని మాట్లాడటం అవసరం. ఇంతకుముందు జరుగ** లేదని ఎదురుచూస్తున్న శుభకార్యాలు చురుకుగా అనుకూలిస్తవి. పుణ్యకార్యాలు సులభంగా నెరవేర్చగలుగుతారు. మిమ్ములను అపార్థం చేసుకొని, ద్వేషిస్తున్న బంధుమిత్రులు మిమ్ములను ఆదరంతో చూస్తారు. ప్రయాణాలు చేయవలసి రావచ్చు. దొంగతనంగా వస్తువులు పోయే సమయం. ఒక్కొక్క సమయంలో మూడు, నాలుగు రకాల పనులను నిర్వహించవలసివస్తుంది. అకస్మాత్తుగా మానసికంగా భయము, దేహబాధలు కలుగగల సమయం. సుబ్రహ్మణ్యపూజ, స్తోత్ర పారాయణము చేసుకొనండి. క్షేమారోగ్యములు కలుగుతవి. ముందు వాగ్దానాలు మంచివికాదు. 9, 10 తేదులలో **అనారోగ్యం**, కలహ ప్రసంగాలు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4–వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

కొన్ని విషయాలలో శ్రమకరంగా ఉన్నా, ఈవారం శుభ సంతోష ప్రసంగాలతో కాలం జరుగుతుంది. వృత్తిలో కూడా లాభసాటి పనులు ఆరంభించగలుగుతారు. ధైర్యంతో మీ కార్యకలాపాలను సాగించటానికి మార్గం లభిస్తుంది. అధికారులవల్ల తగినంత అనుకూలత కనుపించదు. కాని, ప్రతికూల ధోరణి మాత్రం ఉండదు. కుటుంబంలోనివారి ఆరోగ్యం సరిగా ఉండదు. సాధారణంగా మీ పనులలో త్రిప్పట విశేషంగా ఉంటుంది. బంధువులవలన ఖర్చులు అధికం. ఆరోగ్యం లోగడ **కన్నా బాగుంటుంది. డబ్బు సర్దుబాట్లు కష్టసాధ్యంగా తోచగల సమయం. ముందు జాగ్రత్త అవసరం. 14, 15 తేదులలో మనస్సులో అధైర్యం, అభిప్రాయభేదాలు.**

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

మీకు అసాధ్యం అనేది ఉండదు. కుటుంబంలో సుఖము, శాంతి లభిస్తవి. శత్రుబాధ తొలగిపోతుంది. విశ్వాసంలేని వారివల్ల ధన నష్టము, అపవాదులు రాగల పరిస్థితులు ఏర్పడుతవి. కాని, దైవానుగ్రహంవల్ల మీ గౌరవం నిలబడుతుంది. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. స్థిరాస్తులవల్ల ఆదాయం పెరుగుతుంది. కొనటం, అమ్మటం మొదలయిన వ్యవహారాలు సుఖంగాను, లాభదాయకంగాను జరుగుతవి. ప్రస్తుతం అనుభవంలో **అనేక** ముఖ్య సమస్యలను పరిష్కరించుకొనే **మార్గం** లభిస్తుంది. మాట—నేర్పువల్ల పది **మందినీ** ఆకర్షించ గలుగుతారు. ప్రయాణాలు **సుఖంగా జరిగే అవకాశాలు తక్కువ.** వారాంతంలో ఆందోళనకరమైన వార్తలు వింటారు.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఈ వారం ముందు జాగ్రత్తతో వ్యవహరించవలసిన సమయం. ధన సంబంధమైన లెక్కలు, వృత్తి వ్యాపారాలలో, మీరు చేయవలసిన పనుల విషయంలోను పొరపాటు రాకుండా చూచుకొనండి. మీతో మంచిగా మాట్లాడుతూ, వ్యతిరేకంగా పని చేసేవారుంటారు. మీవల్ల పొరపాటు లేకపోయినా బంధువర్గంలో నిష్ఠురాలు అధికమవుతవి. ప్రత్యక్షంగా చిక్కు కనబడకపోయినా మానసికంగా రుణ భారాన్ని గురించిన ఆందోళన ఉంటుంది. వ్యవహార చిక్కులనుంచి ఏదోవిధంగా బయటపడగలుగుతారు. పదిమందితో కలిసి పని చేయవలసిన సందర్భాలలో తరచు నిరుత్సాహం తోస్తూ **ఉంటుంది. ఆరంభించిన పనులు ఏదోవిధంగా పూర్తి చేసి భారం తగ్గించుకొంటారు. 10, 11 తేదులలో మిత్రలాభం, స్వల్ప ఫలితం.**

ఈ వారము ధరలు

బంగారు ధర గతవారంకన్నా స్వల్పంగా తేజీ వచ్చి తగ్గుతుంది. వెండి ధర ముందు మందీ కనుపించి వారం రెండవ భాగంలో పెరుగుతుంది. మిర్చి ధర పెరిగే అవకాశా లున్నవి. చింతపండు, బెల్లము ధరలు కొద్దిగా తగ్గుతవి. నూవుల ధర హెచ్చుతగ్గులు లేకుండా నిలకడగా ఉంటుంది. ప్రత్తి, నూలు ధరలు క్రమంగా పెరుగుతవి.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ప్రస్తుతం మీ స్థితి కొత్త వాతావరణంలో ఉన్నట్లుగా ఉంటుంది. లోగడ అనుకున్నదానికి, ఈ సమయంలో జరిగేదానికి పోలిక కనుపించదు. సంఘ కార్యాలలో వ్యతిరేక లక్షణాలు ఆరంభమవుతవి. దేహ సౌఖ్యం తగ్గుతుంది. విశ్రాంతి లేకుండా కార్యభారం పెరుగుతుంది. అదృష్టవశాత్తు కావలసిన ధనం సమయానికి లభిస్తూ ఉంటుంది. వృత్తిలో పై అధికారులవల్ల వత్తిడి, నిష్ఠురాలు రాగల అవకాశాలున్నవి. మిత్రులతో విరోధాలు వచ్చి, మీకు రావలసిన ఆదాయానికి ఆటంకాలు ఏర్పడుతవి. కుటుంబంలో సుఖ, సంతోషాలు లభిస్తవి. మీరు వ్రాసే వ్యవహార పత్రాలలో పొరపాట్లు రాకుండా జాగ్రత్త వహించండి. ఈ సమయంలో ఎన్నో పనులు పూర్తి చేయవలయుననుకొంటారు. కాని, ఆలస్యం తప్పదు.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

ఎత్తుకు పైఎత్తు వేసుకొంటూ ముందుకు సాగవలసిన సమయం. తలచుకొంటే, కాని పని అంటూ ఉండదు. అయితే ముందుగా మాటలలో జాగ్రత్త వహిస్తూ గౌరవంకోసం పాటుపడవలసి ఉంటుంది. క్రమక్రమంగా ఒక్కొక్క ఘట్టంలోనూ విజయం సాధిస్తారు. ప్రస్తుతం ధన వ్యయాన్ని, కార్యభారాన్ని ఎంత తగ్గించుకొంటే ముందు అంత మేలు పొందగలుగుతారు. పిల్లల ఆరోగ్యం బాగుండదు. ఈ సమయంలో విద్యా సంబంధమైన పరిశ్రమ బాగా సాగుతుంది. ప్రోత్సాహము కూడా లభిస్తుంది. కొన్ని వార్తలు తాత్కాలికంగా ఆందోళనను కలిగించినా మీ స్థితికి ఏవిధంగాను లోపం రాదు. 11, 12 తేదులలో ఆదాయ వృద్ధి, మంచివారితో స్నేహం. ★

పంటినొప్పితో బాధపడుతూ ఉంటే...



సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహము కలిగించును

సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిశ్చయముగా, నిరపాయముగా, స్వస్థతకలిగించును. పంటినొప్పి, ఒంటినొప్పి, తలనొప్పి, జ్వర చిహ్నములు, మామూలు అస్వస్థతలకు సారిడన్ వేసుకోండి.



ఒకే ఒక బిళ్ల చాలును

ఒక బిళ్ల ఖరీదు 13 నయా పైసలు

పెద్దవారికి: 1 బిళ్ల.
పిల్లలకు: ¼ నుండి ½ బిళ్ల వరకు.

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు:
వాల్లాస్ లిమిటెడ్.

JWT/VT-3529

మనము - మన దేహస్థితి

డా॥ గాలి బాలసుందరరావు

రక్తవాంతి; రక్తభేది

వాంతిని గురించి వివరిస్తూ, నోటినుండి వచ్చేదంతా "వాంతి" కాదనీ, జఠరాశయంనుంచీ దాని క్రిందిభాగముల నుంచీ వచ్చేవిమాత్రమే వాంతి అనబడుతోందనీ తెలియజేశాను. జఠరాశయం, డయాఫ్రం వద్ద ఆరంభమై పైలోరస్ వద్ద అంతమవుతుంది. ఈసోఫెగస్‌లో కొన్ని మార్పులు ఏర్పడ్డప్పుడు, అక్కడనుంచే ఆహారం తిరిగి పోవచ్చును. అక్కడ మ్యూకస్ మెంబ్రేను చిట్లి రక్తం రావచ్చును. అయితే ఆ రక్తం ఎర్రగా ఉంటుంది.

జఠరాశయం నుంచి, దాని క్రింది భాగముల నుంచీ వెళ్లిపోవడమునే వైద్య సాంప్రదాయరీత్యా "వాంతి" అంటారు. 'హెమా' అంటే 'రక్తం' 'ఎమెసిస్' అంటే వాంతి. రక్తం వాంతిచేసుకోవడమును హిమటెమెసిస్ అంటారు. 'మేలాన్' అంటే నలుపు. ప్రేగులలో రక్తస్రావం అయినప్పుడు, అంత్రరస ప్రభావంతో వికృతులు పొందిన రక్తం కాఫీపొడరులాగా నల్లబడిపోతుంది. అప్పుడు విరేచనమూ ఆ రంగుతోనే అవుతుంది. కాఫీరంగుతో విరేచనము కావడమును మెలీనా (Malaina) అంటారు. మూలవ్యాధి ఉన్నవారిలో ఎర్రని రక్తం బయటికి వస్తుంది. అల్లాగే మూలస్థానానికి ఎంత సమీపంలో రక్తస్రావం జరిగితే రక్తం అంత ఎర్రగా ఉంటుంది. రక్తగ్రహణిలో ఎర్రని రక్తంతో కలిసి విరేచనములు అవుతవి. ఆ స్థితిని మెలీనా అనరు.

రక్తవాంతి సాధారణంగా ఈసొఫెగస్‌లోనో డుయోడినంలోనో బహుకాలంగా ఉన్న అల్సరు చిట్లి రక్తం బయటికి వచ్చినందున ఏర్పడుతుంది. జఠరాశయంలోనో, డుయోడినంలోనో మానని అల్సరు ఉన్నప్పుడు గేస్ట్రో జెజూనాస్టమీ (Gastro Jejunostomy) అనే శస్త్రచికిత్స చేస్తారు. గేస్ట్రియం అంటే జఠరాశయం. జెజూనం చిన్నప్రేగు మొదటిభాగం. ఈ రెంటిలోనూ రంధ్రములు చేసి, వాటి అంచులను కలిపి కుడితే వాటిమధ్యన ఒక నూతన ద్వారం ఏర్పడి, జఠరాశయంలో అధికామ్ల పూర్ణములయిన పదార్థములు, క్షారముయమైన డుయోడినంలో అల్సరు మీదుగా పోకుండా నేరుగా జెజూనంలోకే పోతవి. ఇందువల్ల డుయోడినంలో ఉండే అల్సరువల్ల బాధ ఉండదు. అయితే ఈవిధంగా జఠరాశయమూ జెజూనమూ కలిసినచోట కొంత కాలానికి, మళ్లీ అల్సరు ఏర్పడవచ్చును. ఆ అల్సరు చిట్లినప్పుడు కూడా రక్తవాంతి ఏర్పడవచ్చును. జఠరాశయంలో కేన్సరు ఏర్పడినప్పుడు కొద్ది పరిమాణములలో రక్తస్రావం ఏర్పడవచ్చు. అప్పుడు కాఫీనీళ్ల వంటి వాంతి అవుతూ ఉంటుంది. ఈ స్థితిలో జఠరాశయం మ్యూకస్ పొర, మృదుత్వమును కోలుపోయి, ముట్టుకుంటే కచ్చికలాగ చితికిపోతూ ఉంటుంది.

కొందరికి కొన్ని మందులు పడవు. అన్ని నొప్పులలోనూ అందరూ వాడే ఏస్పిరిన్ కొందరికి వికటిస్తుంది. ఇటువంటివారి జఠరాశయము మ్యూకస్ పొరలో ఏస్పిరిన్ ప్రభావంవల్ల రక్తస్రావం ఏర్పడవచ్చును. స్త్రీలలో బహిష్టు కాలంలో రక్తవాంతి తరుచు జరుగుతూ ఉంటుంది. గర్భాశయమును క్రమ్మి ఉండే మ్యూకస్ పొర, మాసం ఆఖరువారంలో రక్తపుష్కలమై ఉబ్బి, అక్కడ రక్తనాళములు చిట్లి బహిష్టు సమయంలో రక్తస్రావం ఏర్పడుతుంది. కొంతమందిలో ఇలా జరుగక, ముక్కు రంధ్రములలోనూ ఈసొఫెగస్‌లోనూ ఉండే వెయినులు ఉబ్బి, ఋతుకాలంలో అవి చిట్లి రక్తస్రావం ఏర్పడుతుంది. ఈ విపరీత పరిస్థితిని వికేరియస్ మెన్‌స్ట్రువేషన్' (Vicarious Menstruation) అంటారు. ఈ పరిస్థితి జఠరాశయంలో ఏర్పడదు. స్త్రీలలో రక్తవాంతి సాధారణంగా ఋతుకాలంలోనే ఎక్కువగా సంభవిస్తూ ఉంటుంది. లివరులో బల్ల ఏర్పడి పోర్టల్ వెయినుకు ఆటంకం ఏర్పడినందువల్ల ఈసొఫెగస్ క్రిందిభాగంలో ఉండే వెయినులు ఉబ్బి చిట్లి రక్తస్రావం ఏర్పడవచ్చును. హృద్రోగంలో శరీర భాగముల నుండి రక్తమును గుంజుకునే శక్తి పోయి ఊపిరితిత్తులూ, జఠరాశయమూ, ప్రేగులూ లివరూ ఇతర భాగములలో నంజు ఏర్పడి రక్తనాళములు చిట్లి రక్తవాంతి ఏర్పడవచ్చును. చిగుళ్ల నుండి రక్తం రావడం సాధారణం.

రక్తనాళములు తెగినప్పుడు రక్తంలో దానిని గడ్డ కట్టించే పదార్థములు తయారై శీఘ్రకాలంలో రక్తస్రావం నిలిచిపోతుంది. కొందరిలో ఈ పదార్థములు ఉత్పత్తికాక, గాయంనుంచి రక్తస్రావం నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది ఈ స్థితిని హెమోఫిలియా (Haemophilia) అంటారు. ఈ వ్యాధి ఉన్నవారిలో జీర్ణ నాళంలో ఉన్న రక్తనాళములకు అపాయం ఏర్పడ్డప్పుడు రక్తవాంతి ఏర్పడవచ్చును. ముక్కులో ఉండే రక్తనాళములు చిట్లి రక్తస్రావం ఏర్పడడమును ఎపిస్టాక్సిస్ (Epistaxis) అంటారు. ఆ రక్తం గొంతులోకి పోయి రక్తవాంతి అయినట్లుగా తోచవచ్చును. ఊపిరితిత్తులలోనుండి రక్తం ట్రాకియాలోకి (ప్రధాన శ్వాసనాళం) వచ్చి నోటిగుండా బయటికి రావచ్చును. ఆ స్థితిని హెమోప్టిసిస్ (Haemoptysi) అంటారు. అది రక్తవాంతి కాదు.

వాంతి అయిన రక్తము వర్ణము, స్వరూప స్వభావ పరిమాణములనుబట్టి అది ఏ శరీర భాగము నుండి వస్తున్నదో గ్రహించవచ్చును. కాని ఆ వివరణ వైద్యుల నిధి. స్థూలంగా, నల్లగా కాఫీ రంగుతో వచ్చే రక్తం జీర్ణకోశంలో నుంచి వచ్చేది. ఎర్రనిరక్తం ఇతర ప్రదేశములనుండివచ్చేది. ఈరెండు స్థితులూ ప్రమాదకర పరిస్థితులే! అయినా, నల్లని రక్తం మరీ ప్రమాదకర పరిస్థితులను సూచిస్తుంది. రక్తం విపరీతంగా పోయినప్పుడు ప్రాణాపాయమే రావచ్చును. అప్పుడు వెంటనే రోగి రక్తంతో అనుగుణమయిన రక్తమును రోగినరములద్వారా సరఫరా చేయకపోతే శీఘ్రకాలంలో రోగి మరణం తటస్థిస్తుంది. ఒకరి రక్తమును మరొకరికివ్వడమును ట్రాన్స్‌ఫ్యూషన్ (Transfusion) అంటారు. ఈ చికిత్సా విధానం కేవలం ఆధునిక వైజ్ఞానిక విధానంవల్ల, పరిణతి పొందింది. ఈవిధానము రాకముందు రక్తస్రావం విధిగా ప్రాణాపాయం కలిగించే ప్రమాదంగా ఉండేది.

మెలీనా సాధారణంగా టైఫాయిడ్ జ్వరంలోనూ ప్రేగులకు పట్టిన కేన్సరులోనూ అక్కడే ఏర్పడిన క్షయ వ్యాధిలోనూ తటస్థిస్తూ ఉంటుంది.

శరీరంలో రక్తనష్టం జరుగుతున్నదని, రక్తవాంతి, రక్తభేదీ సూచిస్తవి. కానీ ఆ రక్తనష్టం ఆగిందీ లేనిదీ తెలుసుకునే సాధనము లేమీ లేవు. నాడీ వేగము, నెత్తురుపోటు కొలవడము, ఆయాసము — ఈ లక్షణములనుబట్టి శరీర స్థితిని ఊహించవలసిందే.

రక్తవాంతి, రక్తభేదీ కనుపించగానే ఎంత శీఘ్రంగా ఆ విషయమును వైద్యుడి దృష్టికి తీసుకువస్తే అంత మంచిది. రోగిని మంచంమీద ఉంచి, పరిపూర్ణ విశ్రాంతి యివ్వాలి. ఆ స్థితిలో ప్రాణరక్షణ చేసేది రక్తదానము. ఇది ఇళ్లల్లో ఇవ్వడం చాలా కష్టం. నగరాల్లో నిపుణులు ఇళ్లకే వచ్చి యిస్తారు. కాని, ఆస్పత్రులలో గానీ, నర్సింగ్ హోంలలో గానీ ఈ రక్త ప్రదాన కార్యక్రమమును సాగించడం మంచిది. రక్తనష్టం జరిగినప్పుడు విపరీతమయిన మానసికాందోళన, ప్రాణభీతి ఏర్పడి హృదయస్పందనం యింకా వేగమై రక్తనష్టం ఇంకా వేగంగా జరుగుతుంది. మనస్సును స్థిమితపరచే మార్ఫియా వంటి ఇంజెక్షన్ ఇవ్వడం అత్యవసరం. రోగిని ఎంతమాత్రమూ కదలనివ్వగూడదు. నోటిద్వారా కొద్ది కొద్ది పరిమాణములలో నీటిని తాగిస్తూ ఉండాలి. వాంతి వస్తున్నప్పుడు ఇది మంచి పని కాదు. రక్తం సిరచోట నరంద్వారా గ్లూకోజు, ఉప్పు కలిసిన ద్రావణమును ఇవ్వాలి. అది కేవలం నిపుణులయిన వైద్యులు అందుకు అవసరములయిన పరికరములతో చేయవలసిన పని.

ఆకలి వేస్తున్నప్పుడు ఆకలికి ప్రేగుల్లో తరంగ చలనం అధికంగా ఉంటుంది. అందువల్ల రక్తనష్టం అధికమవుతోంది. కడుపునిండా ఆహారం ఉంటే ఈ విధంగా రక్తనష్టం కావడం తగ్గుతుంది. రక్తనష్టం అల్సరువల్ల జరిగినప్పుడు, మంచినీళ్లు తప్ప ఇంకేమి ఇవ్వరాదు. రక్తస్రావం ఆగేవరకు ఏమీ ఇవ్వరాదు. రక్తం గడ్డకట్టడానికి సహకరించే విటమిన్ కె, కోయాగ్యులెన్, క్లాడెన్, హెమోప్లాస్టిక్ సీరం వంటి ఔషధము లున్నవి. అవి ఈ స్థితిలో చాలా ఉపయోగకరములు. కాని వాటి వినియోగం కేవలం డాక్టర్ల పని. విటమిన్ కె మాత్రలు పూటకు ఒకటి యివ్వవచ్చును.

రక్తస్రావం నిలచిన తరువాత లివర్ సారము, ఇనుము ఉన్న ఔషధములు రోగిలో ఏర్పడిన పాండు రోగమును నివారించడంలో సహకరిస్తవి. విటమిన్ సి పుష్కలంగా వాడవలసి ఉంటుంది. ★

గమ్యన ద్రోహం

అడుసుమిల్లి వెంకటేశ్వరరావు

రాణీపూర్‌రోడ్డు దగ్గర నన్నూ, నా సామాన్నీ దించేసి బస్సు దుమ్ము లేపుకుంటూ సాగిపోయింది. నిర్మానుష్యంగాఉంది ఆ ప్రదేశమంతా. మా కాలేజి వాన్ ఆ చుట్టుప్రక్కల ఎక్కడయినా ఉందేమోనని చూశాను. ఉన్న జాడేమీ కన్పించలేదు. కొంచెం ఆందోళన పడ్డాను.

సాయంత్రం అయిదున్నరయింది. శీతాకాలపు సూర్యుడు అప్పుడే అస్తమిస్తున్నాడు. రాణీపూర్ అక్కడకు అయిదారు క్రోసులుంటుంది. ఆ ఊళ్లో మశూచి ఉధృతంగా ఉందని రిపోర్టులు రావటంతో ప్రభుత్వం మా మెడికల్ కాలేజీనుంచి సహాయం కోరింది. ఫైనలియర్ నుంచి పదిమందిని ఎన్నిక చేసి, అనుభవమున్న డాక్టరుతో ఆ ఊరికి బయల్దేరమని ప్రిన్సిపాలు ఆదేశించారు. ఏభయిమైళ్ల దూరంలోఉన్న పల్లెటూరుకు పోవటానికి ముందు ఇష్టపడకపోయినా, స్వంత బాధ్యతమీద కొన్ని కేసులు కుదిర్చే అవకాశం దొరుకుతుంది కదాన్న సంతోషంతో బయలుదేరాము. కొన్ని మందుల నిలవ తక్కువగా ఉండటం మూలాన, వాటిని కొని మర్నాడు తీసుకువచ్చేందుకు నన్ను వదిలేసి, మిగతావాళ్ళు కాలేజి వ్యానులో బయల్దేరి వెళ్ళిపోయారు. నేను వచ్చే సమయానికి రోడ్డుదగ్గర వ్యాను సిద్ధంగా ఉంచుతామన్నారు. మరెందుకనో ఇంతవరకూ రాలేదు.

ఏం చేయాలో నా కేం పాలుపోవటంలేదు. రాత్రికి తలదాచుకునేందుకయినా చుట్టు ప్రక్కల కొంప యినాలేదు. పైగా నాతో మందు పెట్టెలు. చీకటి పడుతూన్నకొద్దీ ఆందోళన పెరుగుతోంది. చలి మొదలయింది. ఓవరుకోటు తీసి వేసుకున్నాను.

ఇంతలో ఆపద్బాంధవుల్లా నలుగురు పిల్లలు పందుల్ని తోలుకుంటూ వస్తున్నారు. వాళ్లను చూడగానే ప్రాణంలేచివచ్చినట్లయింది. నా ఓవరు—కోటూ—అదీ చూసి, కబుర్లాపేసి నా వంక ఆశ్చర్యంగా చూస్తున్నారు దూరంగా నుంచుని. దగ్గరకు పిలిచి, వాళ్ల నడిగాను, ఆ పరిసరాల్లో పల్లె ఏదయినా ఉందేమోనని. అక్కడకో అరమైలు దూరంలో ఉందన్నారు. నా గోడులంతా చెప్పగానే ఆ ఊళ్లోనే ఒక హోటలుందనీ, రాత్రికి అక్కడే ఉండవచ్చుననీ చెప్పారు. ఇంతసేపూ నా భాష వాళ్లకర్థమయిన మాట ఎలా ఉన్నా, వాళ్ళ మాటలు అర్థం చేసుకోవటానికి చాలా ఇబ్బందిపడ్డాను. గడచిన నాలుగయిదు సంవత్సరాలు ఉత్తరదేశంలోఉన్నా, ఈ విధంగా గ్రామాలకేసి వచ్చిన పాపాన పోలేదు. ఇప్పుడు అనుభవం అయింది పట్టణాలలో మాట్లాడే హిందీ భాషకూ,పల్లెల్లో వాడే వ్యావహారిక భాషకూ ఉచ్చారణలోనూ, అర్థంలోనూ ఎంత భేదం ఉంటుందో. సైన లిస్తానవేసరికి పెట్టెలు తలలమీద కెత్తుకున్నారు నన్ను హోటలుకు చేర్చేందుకు. వాళ్ల వెనకే బయల్దేరాను బ్రతుకు జీవుడాని.

ఊళ్లోకి చేరేప్పటికి బాగా చీకటి పడిపోయింది. అక్కడ అక్కడ కొందరు మండుతున్న కుంపట్ల చుట్టూ కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఓ ఇంటిముందు పెట్టెలు దించి, నలుగురు కుర్రాళ్లూ లోపలికి పరుగెత్తారు పోటీలు పడుతూ. అదే నను కున్నాను వాళ్ళు చెప్పిన హోటలు. పల్లెటూళ్లలో ఉండే టీ కొట్టులాగే ఉంది. కొట్టు యజమా కాబోలు లాంతరుతో బయటకు వచ్చాడు కు ళ్లతోపాటు నమస్కారంచెప్పి, ఎంతో వినయ మాట్లాడుతూ, నాలాంటివాళ్ళు తన హోటు రావటం మహా భాగ్యమనీ, ఆ రాత్రికి న కొ కానీయననీ చెప్పాడు. కుర్రాళ్ళు పెట్టెలు లో పెట్టారు. తలో పావలా చేతుల్లో వేయగానే 'ధ ము' చెప్పి పరుగెత్తారు హుషారుగా.

ఆ కొట్టు యజమాని తన పేరు రాంభాయ్ చెప్పుకున్నాడు. ప్రయాణంలో అలసిపోయి ఉం నని బిస్కట్లూ, 'చాయ్' తెచ్చిపెట్టాడు. భో ఓ అరగంటలో అయిపోతుందని చెప్పి, నా ద కూర్చున్నాడు కబుర్లు చెబుతూ. తన కుటుం విషయాలూ, ఊరి విషయాలు చెప్పాడు. సటగా ఉన్నా, నేనూ కుతూహలంగా అక్కడి ప్ర జీవితాల గురించీ, ఆచార వ్యవహారాల గురించీ తెలుసుకున్నాను. డాక్టరీ చదువుతున్నానని తెలి కుని మరింత గౌరవం చూపించాడు. వాళ్ళ చిన్నపి యికి జర్వరంగా ఉందనీ, ఏదయినా మందివ్వ మని కోరాడు. బ్యాగు తెరచి కొన్ని బిళ్ళ లిచ్చి ఎలా వాడేదీ వివరంగా చెప్పి. వెంటనే, లోపలికివెళ్ళి ఇచ్చివస్తానని.

చుట్టూ పరికిలిస్తూ కూర్చున్నాను. గదికి మ లాంతరు వ్రేలాడుతోంది. గోడల ప్రక్కనే బల్ల వాటికి ముందు 'టేబిల్సు' లాగా కొంచెం పె బల్లలు అమర్చబడి ఉన్నాయి. ఒక మూలగా ఏ యున బల్లమీద గ్లాసులూ, కప్పులూ, ప్లేట్లూ ఉన్నాయి. దాని ప్రక్కనే బీరువాలో ఏవో తినుబం రాలు అద్దంలోంచి కనిపిస్తున్నాయి. క్రింద అర చిన్నవీ, పెద్దవీ సీసాలు వరసగా పర్చబడి ఉన్నాయి అవెందుకో నా కర్థం కాలేదు.

ఇంతలో నా నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ అయిదా గురు వ్యక్తులు బిగ్గరగా నవ్వుకుంటూ వచ్చి, రెం బల్లల్ని ఆక్రమించారు. వాళ్ళేం మాట్లాడుకుం న్నారో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించేంత రాంభాయ్ త్వరగా నా దగ్గరకు వచ్చి, నెమ్మది చెప్పాడు: ఇకనుంచి అలగా జనం రాగటానికి వస్తా నన్ను పై గదిలో విశ్రాంతి తీసుకోమని. నెమ్మ జ్ఞప్తికి వచ్చింది ఆ ప్రాంతంలో ప్రోహిబిష లేదని. బీరువాలో సీసాల ఉపయోగమూ తెలిసిం లేచి రాంభాయ్‌ని అనుసరించాను.





నమ్మక ద్రోహం

చెక్కలతో అమర్చబడిన మెట్లమీదికి దారి తీశాడు. ఎక్కుతూంటే ఎక్కడ కూలిపోతాయో అన్నంతగా ఊగుతున్నాయి అవి. పైన కూడా బల్లలు, టేబిల్సు అమర్చబడి ఉన్నాయి, క్రింద లాగానే. కాకపోతే ఇవి కాస్త మంచివి. ఎవరైనా నాబోటివాళ్ళు వచ్చినప్పుడు ఉపయోగిస్తూంటా డట ఆ గదిని. లాంతరు గది మధ్యలో వ్రేలాడదీసి క్రిందికి వెళ్ళిపోయాడు భోజనం త్వరగా తీసుకు వస్తానంటూ.

గోడలు చెక్కతో అమర్చబడ్డాయి, ఎక్కడా సందు లేకుండా. కిటికీ తలుపులు తెరచి బయటకు చూశాను. చిమ్మచీకటిగాఉండి ఏమీ కన్పించలేదు. చలిగాలి జివ్వుమని వీస్తూంది. తలుపులు మూసేసి పచార్లు చేస్తున్నాను, భోజనానికి ఎదురు చూస్తూ. ఏవో ఆలోచనలతో ఓ అరగంట గడిచిపోయింది. ఆలస్యానికి మన్నించమంటూ, భోజనంతో తయా రయ్యాడు రాంభాయ్.వేడి వేడి రొట్టెలూ, కూరలూ చూచేసరికి కాస్త రిలీఫ్‌వచ్చినట్టయింది. అన్నీ సిద్ధంగా అమర్చి వెళ్ళిపోయాడు.

భోజనం చేస్తున్నాను. క్రింద కోలాహలం కొంచెం తగ్గింది. ఇంతలో బలంగా అడుగులువేస్తూ మెట్లెక్కుతున్న చప్పుడైంది. అది రాంభాయ్ వస్తున్న ధ్వనికాదు. ఆ భారానికి మెట్లు కూలి పోకుండా యెలా ఉన్నాయో అని ఆశ్చర్యం వేసింది. నేను కూర్చున్న స్థలం కూడా అదురుతోంది. ఎవరా అని విస్మయంతో చూస్తున్నాను. యాభై అయిదేళ్ళ వయస్సుంటుంది. దృఢంగా ఉన్నట్టగు పిస్తున్నాడు చూట్టానికి. తలమీది 'హేటు' తీసి బల్ల మీద విసిరికొట్టి, విసుగుతో పెద్దగా ధ్వనిచేస్తూ, కూర్చున్నాడు. పాతకాలపు మిలిటరీ—కోటు వేసు కున్నాడు.పాంటూ అలాంటిదే.బాగా మాసిపోయాయి. బొద్దుమీసాలు. బాగా మాసిపోయిన గడ్డం. ఆశ్చర్యంగా చూస్తున్న నన్నుచూసి,పెద్దగా ఛీత్కారం చేశాడు. అతని ముఖం చాలా క్రూరంగా, భయం కరంగా ఉంది. కళ్ళల్లో కన్పించే కాఠిన్యం పన్నేకాదు, ఎవరినయినా బెజారెత్తించేట్టుగాఉంది. ఎడమవైపు కణతమీది మచ్చా, సగం తెగిపోయిన చెవీ వికృతంగా కొట్టవచ్చినట్టు కన్పిస్తున్నాయి. రొట్టెలు తింటూనే అతనివైపు అదే పనిగా చూస్తున్నాను. ఆ వ్యక్తి కూడా నా యోక్యం ఏమీ పట్టించుకోనట్లు కన్పించినా, మధ్యలో నావంక చూస్తూనే ఉన్నాడు.

అతని సంగతి బాగా తెలుసు కాబోలు. చాల త్వరగా తెచ్చాడు రొట్టెలూ, గుడ్లూ,రెండు పీసాలూ. మౌనంగా తీసుకువెళ్ళిపోయాడు రాంభాయ్ నా ముందు నుంచి ప్లేట్లూ, గ్లాసూ. నాకో కప్పు టీ తెచ్చి పెట్టమని చెప్పాను.

ఆ విచిత్రవ్యక్తి వంకే చూస్తూ కూర్చున్నాను టీ వచ్చేంతవరకూ. చాలా ఆతృతగా తింటున్నాడు రొట్టెలు. లోపల గుండెలు పీచుమంటున్నా, అతని గురించి తెలుసుకోవాలన్న కుతూహలంగాఉంది నాకు. తినటం ఆపి, రెండు గుక్కల్లో పూర్తి చేశాడు ఓ పీసాని. ఇంతకుముందున్న విసుగు అతని ముఖం

లోంచి మాయమయింది. కళ్లల్లో ఇందాకటి క్రూరత కన్పించలేదు. నా వంక అసహ్యంగా చూడటం మాని వేశాడు.

ఇద్దరిమధ్యా నిశ్శబ్దాన్ని తొలగిస్తూ, తనే అడిగాడు: "ఈ ఊరేం పనిమీద వచ్చా వబ్బాయ్?" అని. అనుకోకుండా ఆ వ్యక్తే మాట్లాడించటం మూలాన ఆశ్చర్యంతో తడబడుతూ సమాధానాలు చెప్పాను. ఆ తర్వాత నా గురించిన అన్ని విషయాల్నీ సేకరించుకున్నాడు. అతని బొంగురుగొంతు వినడానికి దుర్భరంగానేఉంది. నాతో మాట్లాడుతూనే, తింటూ తాగుతున్నాడు.

భోజనం పూర్తిచేసి నా ఎదురుగా వచ్చి కూర్చున్నాడు. దూరానికి గంభీరంగా కన్పించినా, అతని ముఖంలో చాలాకాలంగా నిలిచిపోయిన విచారరేఖలు దగ్గరగా పరిశీలించాను. ఆరోగ్యం సరిగ్గా ఉన్నట్టు లేదు. ఆయాసంగా ఊపిరి పీలుస్తున్నాడు. అతను తాగే నాటుసారాయి ప్రభావం అయిఉండవచ్చు. కళ్లు మత్తుగా, ఎర్రగా ఉన్నాయి. చేతి వేళ్లతో లయగా బల్లను మ్రోగిస్తున్నాడు. రాంభాయ్ టీ తెస్తూ, నా వంక ఆశ్చర్యంగా చూశాడు. ఆ వ్యక్తితో మాట్లాడటం అతనికి వింతగా ఉన్నట్టుంది. దిగి వెళ్తున్న రాంభాయ్‌తో 'మరో రెండు' అన్నాడు ముక్తసరిగా. సాసరులో సగం టీ పోసుకుని మిగతా కప్పు అతనిముందుకు తోశాను మర్యాదపూర్వకంగా. భోజనం అయ్యాక 'చాయ్' తాగే అలవాటు లేకపోయినా, మర్యాదకోసం తాగుతున్నానంటూ చేతిలోకి తీసుకున్నాడు కప్పు. రాంభాయ్ సీసాలు అతని ముందుంచి వెళ్ళిపోయాడు.

తెగిన అతని చెవివంక చూస్తున్నకొద్దీ అదెలా జరిగిందో తెలుసుకోవాలనిపించింది. ఉండబట్టలేక అడిగాను. నా ప్రశ్న వింటూనే అతని ముఖంలో ఛాయామాత్రంగా భయమూ, బాధా కదిలాయి. బరువుగా నిట్టూర్చి అన్నాడు, "ఈ విషయం నువ్వడక్కుండా ఉండవని ముందుగానే ఊహించాను. నా ప్రవర్తనను చూసి ఎవరూ నాతో చనువుగా మాట్లాడటానికి సాహసించరు. సాహసించి అడిగినవాళ్లకు ఈ విషయంలో యథార్థాన్ని ఎవరికీ చెప్పలేదు. ఇవాళెందుకనో నీతో ప్రశాంతంగా మాట్లాడగలుగుతున్నాను. అలాగే జరిగింది జరిగినట్టుగా ఈ విషయాన్ని చెప్పాలనిపిస్తోంది. ఇవాళ కాకపోతే మిగిలిన కొద్ది జీవితంలో ఎవరికీ చెప్పే అవకాశం దొరకదేమో."

ఆగాడు సీసా మూత తీస్తూ. వినటానికి కుతూహలంగా అతనివంక చూస్తున్నాను. నాలుగు గుక్కలు తాగి, కళ్ళు మూసుకుని చెప్పటం మొదలుపెట్టాడు.

"మా దాడులన్నీ గెరిల్లా పద్ధతిలోనే జరిగేవి. బ్రిటిషు ప్రభుత్వాన్ని సాధ్యమైనంతవరకూ సాగనీకుండా, భారతదేశంనుంచి త్రోలివేయాలనే మా ఆశయం. ఎదురుబడి సైన్యాన్ని ఎదిరించేశక్తి మా దళానికి లేదు. అన్ని హంగులతోఉన్న ఇంగ్లీషు ప్రభుత్వాన్ని పడగొట్టటం మా మారుమంది తిరుగుబాటుదారులకు సాధ్యపడనిదయినా, మా ప్రయత్నాలు మేం చేస్తుండేవాళ్లం. దేశంలో ఇతరచోట్ల లాగే నాలుగు దళాలుగా విడిపోయి పోలీసు స్టేషన్లను, ప్రభుత్వానికి మద్దతునిచ్చే ధనికుల ఇళ్లను దోచుకుంటూ, తుపాకులు, చేతిబాంబులు, వైర్‌లెస్‌సెట్లూ, డబ్బూ, మా దాడులకు పనికివచ్చే ఇతర సామగ్రి సమకూర్చుకుంటూండేవాళ్లం. ఇదే విధంగా ఆయుధాల్ని నిలవచేసి, సభ్యుల్ని, దళాల్ని బాగా వృద్ధిచేసి, ఒకేసారి పెద్ద ఎత్తున ప్రభుత్వం మీద దెబ్బతీయాలని మా ఉద్దేశ్యం. ఉన్నది కొద్దిమందిమయినా ప్రాణాలకు తెగించి, దాడులకు సిద్ధపడుతూండేసరికి, ప్రాంతంలో అధికారులకు ప్రక్కలో బల్లెంగా తయారయ్యాము.

"ఆ సారి మా దళాలు బస్తరు రాజ్యపు సరిహద్దుల్లో కార్యక్రమాలు కొనసాగించటానికి నిశ్చయించుకున్నాం. కార్యక్రమాన్ని తయారుచేసి, తిరిగి సమావేశమయ్యే సమయాన్ని నిర్ణయించుకుని నాలుగు దళాలుగా విడిపోయాం. మా దళానికి నాయకుడుగా నే నెన్నుకోబడ్డాను.

"సామాన్యంగా మా దాడులు రాత్రిపూటే జరుగుతూండేవి. పగలంతా—శిక్షణా, రాత్రికి జరగవలసిన దాడిని గురించి చర్చా, విశ్రాంతి—వీటిలో గడచిపోయేది. కార్యక్రమాలన్నీ విజయవంతం అవుతూండేసరికి మరింతగా విజృంభించేవాళ్లం. పది రోజులు గడిచేసరికి సరిహద్దు ప్రజలలోనూ, అధికారులలోనూ ఆందోళన రేగింది. ప్రత్యేక సిబ్బందులు రప్పించబడ్డాయి మమ్మల్ని అరికట్టేందుకు. మా ఉనికిని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాము. కొన్నాళ్లపాటు దాడుల్ని కూడా ఆపక తప్పలేదు. ఖాళీగాఉన్న రోజుల్లో మామూలుగా గ్రామాల్లో ప్రజలమధ్య తిరుగుతూ పరిస్థితులూ, అనుపానులూ తెలుసుకుంటూండేవాళ్లం.

"అప్పుడే నాకు దేశాయితో పరిచయమైంది. ఇరవై సంవత్సరాలుంటాయి. బలిష్టంగా, ఆరోగ్యంగా ఉండేవాడు. దాడుల్లో అతనికి జోక్యం వుందన్న అనుమానంతో ఊరినుండి వెళ్లగొట్టబడ్డాడట. ఒంటరివాడు. కొత్తసభ్యుల్ని చేర్చి, దళాన్ని పెంచాలన్న ఉద్దేశ్యంతో, అతను ఒప్పుకోవటంతో మాలో ఒకణ్ణిగా చేసుకున్నాము.

"తుపాకులు కాల్చటమూ, బాంబులు విసిరే పద్ధతి, వైర్‌లెస్‌ను ఉపయోగించే విధమూ—అన్నీ ఒక్కొక్కటే నేర్చుకున్నాడు. మా అందరిలోనూ అతనే చిన్నవాడు. చాలా అమాయకుడిలా కన్పించేవాడు. ఏది చెప్పినా సులభంగా ఆకళించుకొంటూ, త్వరలోనే అందరి సభ్యులతో సమానమయ్యాడు. ఏ కారణంతోనైనా గాని నాకు అతనంటే అభిమానం యేర్పడింది. అతనిగురించిన అన్ని విషయాల్లోనూ ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తుండేవాణ్ణి. ఆ కొద్ది రోజుల్లోనూ నా సోదరుడికంటే మిన్నగా ఆత్మీయత చూపాను.

"ప్రజల్లో రేగిన భయమూ, అలజడీ తగ్గాయి. ప్రత్యేక సిబ్బందులు ప్రభుత్వంచేత ఉపసంహరించబడ్డాయి. ఈ అవకాశం తీసుకుని మళ్లీ మా కార్యక్రమాలు ప్రారంభించాము. దేశాయికూడా మాతోపాటు పాల్గొనేవాడు. ఎల్లప్పుడూ అతన్ని నాతోనే ఉంచుకుని, యెలాంటి అపాయమూ వాటిల్లకుండా జాగ్రత్త తీసుకుంటూండేవాణ్ణి. మేం జరిపిన ఏడెనిమిది దాడుల అనుభవంతోనూ బాగా ఆరితేరాడు.

నమ్మక ద్రోహం

"ప్రభుత్వం ఈ సారి మా ఆటల్ని కట్టిపెట్టా లన్న దృఢ నిశ్చయంతో గట్టిగా బందోబస్తు చేసింది ప్రతిఊళ్లో పోలీసులు, సైనికులు రాత్రింబవళ్లు ప్రత్యేకంగా గస్తీలు తిరుగుతున్నారు. ధనవంతుల యిళ్లకు సెంట్రీలను నియమించారు. మా తిరుగుబాటుదార్లలో యే ఒక్కణ్ణి పట్టుకు అప్పగించినా వేయి రూపాయలు బహుమానంగా యిస్తామని ప్రకటించింది ప్రభుత్వం. ఏమయినా మా కార్యక్రమాలు యిదివరకటిలా సులభంగా నెరవేరటంలేదు.

"ఇతర దళాలతో నిర్ణయించుకున్న సమావేశానికి గడువుకూడా దగ్గరకువచ్చింది. ఆ ప్రాంతంలో మా ఆఖరి దాడిగా ఓ పట్టణంమీద జరపా లనుకున్నాం. అది విజయవంతం అయితే పెద్ద మొత్తంలో యుద్ధపరికరాలు, ఆహారవస్తువులు దొరుకుతాయి. దాంతోపాటు దళనాయకుడుగా నా ఘనత యినుమడిస్తుంది. ఏ విధంగానైనా జయప్రదం చేయాలన్న పట్టుదలతోనూ, ఉత్సాహంతోనూ బయలుదేరాము ఆ రాత్రి.

"ఊరు మాటుమణిగే సమయానికి, పట్టణ పొలిమేరల్లోకి జేరుకుని అవకాశంకోసం యెదురు చూస్తున్నాం. మా దాడి జరగటం అంత సులభంగా కన్పించలేదు. అయినా ధైర్యంచేసి ముందుకు సాగాము. అతి జాగ్రత్తగా సైనిక స్థావరపు పరిసరాల్లోకి ప్రవేశించాం. ఆతరువాత కాలు ముందుకు కదిపేందుకు యెలాంటి అవకాశం దొరకలేదు. దళంఅంతా యెదురు చూస్తోంది నా సంజ్ఞకోసం. ధైర్యంచేసి ముందుకు సాగటం అంత శ్రేయస్కరం అనిపించలేదు. సెంట్రీలు చాలా అప్రమత్తతతో ఉన్నారు.

"దూరాన వచ్చే మోటారులైట్లు మా మీద పడకుండా ఆదుర్దాగా వెనక్కు జరగటంలో ఒకరి కాళ్లక్రింద యెండుటాకుల చప్పుడయింది. చప్పుడవటమూ, కారు లైట్లు మామీద పడటమూ ఒకేసారి జరిగిపోయింది. సెంట్రీలు మమ్మల్ని పసికట్టేశారు. ఊపిరి ఆగినంత పనయింది. మరేమీ ఆలోచించకుండా వెనక్కు తిరగమని సంజ్ఞ చేశాను. ఊరంతా విజిల్సుతో మారుమ్రోగిపోయింది. వెనక్కుతిరిగి సందులగుండా అడవివైపు పరుగెత్తాము. నా ఈ చర్య పిరికితనంతో చేసిందికాదు. అలాంటి క్లిష్ట సమయంలో వెనక్కి తిరగకుండా ప్రతిఘటించటం అంత శ్రేయస్కరంకాదు. ఎదురుతిరిగి నిలబడి-యెదుటివాళ్లను ఓడించగల అవకాశం ఉన్నప్పుడే ప్రతిఘటించాలని మా దళం యిదివరకే తీర్మానించుకున్నాం. అలా కాకపోయినట్టయితే దళంలో యే ఒక్క సభ్యుడు మిగిలే అవకాశం ఉండదు. తుపాకుల కెర అవటమో, అరెస్టు కావటమో జరిగిపోతుంది. ఇంకా ప్రాథమికావస్థలోనే ఉన్న మా దళాల కార్యక్రమాలు దెబ్బ తినటమూ, ప్రణాళికలన్నీ విచ్ఛిన్నం అయిపోతాయి.

"సభ్యులంతా దాటిపోయారు. దేశాయి పరుగెత్తలేక పోతున్నాడు త్వరగా; అతనితోపాటే నెమ్మదిగా పరుగెత్తుతూ, అడవి సమీపంలోకి వచ్చేశాము. అంధకారంగా ఉంది. సైనికులు మమ్మల్నింకా వెంటాడుతున్నారు. టార్చిలైటు వెలుతురులో దూరాన పసికట్టి మా లైటువైపు కాల్పులు సాగించారు. మరో వంద గజాలు దాటితే అడవిలోకి ప్రవేశించవచ్చు. గత్యంతరంలేక నేల మీద ప్రాకుతున్నాం. ఉన్నట్టుండి తుపాకి మోతలు ఆగిపోయాయి. అనుమానంగా కాసేపు ఆలోచించి, మళ్లీ లేచి త్వరత్వరగా నడుస్తున్నాం అడవివేపు. అకస్మాత్తుగా మళ్లీ తుపాకులు మోగటమూ, దేశాయి 'అబ్బా' అంటూ కూలిపోవటమూ ఒకేసారి జరిగిపోయాయి. మరో రెప్పపాటులో అతన్ని భుజం మీద వేసుకుని అడవిలో చెట్లమధ్యగా మాయమయ్యాను. బాగా అడవి మధ్యలోకి వచ్చి, దేశాయిని క్రిందికి దించాను. బాగా అలసిపోయాను. అతని కుడికాలిగుండా దూసుకుపోయింది తుపాకిగుండు. చీకట్లో యే ఆకుపసరూ పిండి కట్టుకట్టేందుకు వీల్లేక పోయింది. అతనేమాత్రం నడిచే స్థితిలో లేడు. కాసేపు విశ్రాంతి తీసుకుని, మళ్లీ అతన్ని భుజంమీద వేసుకుని స్థావరానికి జేరాను తెల్లారేప్పటికి.

ఒక వ్యాపారస్థుడు తన కుమారుడికి బోధించిన వ్యాపార సూత్రాలు.

"నాయినా వ్యాపారంలో నీతి నిజాయితీ కావాలి. అన్నమాట" నిలబెట్టుకోటం నిజాయితీ. అసలు మాటివ్వక పోవడం నీతి."

"మా ఆఖరి దాడి విజయవంతం కాలేదే అని బాధగాఉన్నా, అంతటితో మా కార్యక్రమాల్ని ఆపేసి, సమావేశానికి వెళ్ల దలుచుకున్నాం. దేశాయి మాకు సమస్యగా తయారయ్యాడు. అతనప్పుడే ఎక్కడికీ కదిలే పరిస్థితిలో లేడు. మరొకర్ని అతనికి తోడుగా ఉంచి వెళ్లేందుకు ఇష్టంలేక, నేనేఉండి అతని జాగ్రత్త తీసుకోవాలనుకున్నాను. అతని మీది వాత్సల్యమే నన్నలా వెళ్లనీయలేదు. మిగతా వాళ్లందరినీ పంపేసి, నేనూ, దేశాయి అక్కడే ఉండిపోయాము ......"

ఆయాసంగా ఆగాడు. ఇంతసేపూ చెబుతూనే మధ్యలో తాగుతూ మరో సీసా పూర్తిచేశాడు. అంత విపరీతంగా తాగుతూ యిన్నాళ్లు యెలా బ్రతకగలిగాడో నా కాశ్చర్యం వేసింది. నిషా ఆవరించినా, చైతన్యంగానే ఉన్నాడు. మళ్లీ మొదలుపెట్టాడు.

"పదిరోజులు గడిచిపోయాయి. దేశాయి గాయం కూడా కొంచెం కొంచెం మానుతోంది. మరో నాలుగయిదు రోజుల్లో కేంద్ర స్థావరానికి బయల్దేరదా మనుకున్నాము. కాని అనుకోకుండా అతనిలో మార్పు వచ్చింది. తనింక ఈ విధంగా దోపిళ్లూ దాడులూ వేయలేనన్నాడు. అంతటితో తనను వదిలేస్తే జీవితంఅంతా కృతజ్ఞుణ్ణిగా వుంటానన్నాడు. అతని పరివర్తనకు ఆశ్చర్యపోయాను. మళ్లీ ఆ విధంగా బాహ్య ప్రపంచంలోకి వదలటం అతనమీది మమతకన్నా, మా దళశ్రేయస్సు రీత్యా నాకిష్టంలేకపోయింది. మా రహస్య కార్యక్రమాలన్నీ అతనికి తెలుసు. మమ్మల్నిగురించి ఎలాంటి ఆచూకీ బయటపెట్టినా, మా దళాన్ని నాశనం చేసేంతవరకూ ప్రభుత్వం ఊరుకోదు. వీలు కాదని ఖచ్చితంగా చెప్పేశాను దేశాయితో. తనకెలాంటి ప్రమాదం రాకుండా చూసుకుంటానని భయం వద్దనీ అతనికి నచ్చజెప్పాను. మౌనంగా ఊరుకున్నాడు. ఇష్టంలేకపోయినా అందుకు సమ్మతించాడనుకుని, సంతృప్తిపడ్డాను.

"అప్పట్నించీ దేశాయి యెప్పుడూ తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు కన్పించేవాడు. తప్పించుకుపోతాడేమో నన్న అనుమానంఉన్నా, కాలి గాయంతో యెక్కడికీ కదలలేడన్న ధైర్యంతో ఉన్నాను. ఒకరోజు అతను నిద్రపోతున్నాడన్న నమ్మకం కలగాక, తుపాకి పుచ్చుకుని వేటకోసమని బయటకు వెళ్లాను.

"తిరిగి వస్తూండగా దేశాయి యెవరితోనో మాట్లాడుతూండటం వినబడింది. ఆశ్చర్యంగా ఆగి విన్నాను. వైర్‌లెస్‌లో మాట్లాడుతున్నట్లున్నాడు. మధ్యలో నా పేరు వినవచ్చింది. పూర్తిగా వినకుండానే నిశ్చేష్టుణ్ణయి పోయాను.

"దుర్మార్గుడు యెన్నాళ్లుగా జరుపుతున్నాడో ఈ మంతనాలు. అప్పటికే సైన్యం పరిసరాల్లోకి వచ్చేసి ఉంటుంది. ఇన్నాళ్లనుంచీ యెంతగానో వాత్సల్యం చూపించి, అభిమానించినందుకు ఎంత ద్రోహం తలపెట్టాడు! వేయి రూపాయలకోసం నన్నే యెరగా పెట్టాడు. మోసం చేశాడన్నకోపంతో వణికిపోయాను. అతనిమీది అభిమానం, ఆత్మీయత ఒక్కసారిగా మాసిపోయాయి. ఒక్క దెబ్బతో హతం చేయాలన్న కోపంతో, బలంగా కత్తి విసిరాను. అదృష్టవంతుడు. గురితప్పి కణత మీదుగా, చెవి తెగిపోయింది. 'అబ్బా' అంటూ మూలిగాడు దుర్మార్గుడు.

"సైనికులు చుట్టూ వచ్చేస్తున్నారు. వణికిపోయాను. నా ప్రాణాలకోసంకాదు. నేను ప్రాణాలతో పట్టుబడ్డా, మిగతా అందరి ప్రాణాలకూ మోసం. పరుగెత్తాను తప్పించుకు పోవటానికి."

మిగిలిన సీసాని గబగబా తాగేశాడు. అతని కళ్ల వెంబడి నీళ్లు కారుతున్నాయి. బాధగా బల్లమీద తలవాల్చేశాడు. తర్వాత యేమయిందన్న ఆతృతతో, "అయితే ...." అనే నా మాట పూర్తి కాకుండానే, బల్లమీదే ముఖంఉంచి గొణిగాడు రుద్ధమైన గొంతుతో, "తుపాకిమోతలు, దూరాన బాధగా అరచిన అరుపూ దేశాయికి వినబడ్డాయి."

నా కేమీ అర్థం కాలేదు. కలవరపడ్డాను. ఆ వ్యక్తి పరిస్థితి క్షీణించి పోతున్నట్టనిపించింది. తట్టి లేపాను అనుమానంగా.

"డాక్టరు బాబూ, నన్ను క్షమిస్తావా ? నేనే దేశాయిని ...." అంటూ లేవబోయి, కుప్పగా కూలిపోయాడు బల్లమీద.

భయంగా పిలిచాను రాంభాయ్‌కోసం. ★

బంగారు పంజరం

26-వ పేజీ తరువాయి

హృదయం వేయి వ్రక్కలైతే పీడ విరగడై పోతుంది. .... కానీ చావు అంత సులభంగా మనం కోరినప్పుడొస్తుందా ?

"ఇవ్వాళ ఇలా మాట్లాడుతున్నావేంరా ! వాడు పరాయివాడా చెప్పు ? నువ్వు కాదంటే వాడి నెవరు చూస్తారు ? ...."

అతని కోపం తారాజువ్వలా లేచింది "చాలమ్మా — .... నీ మాట కాదనలేకనే ఈ రెండేళ్ళూ నోరు మూసుకున్నాను. నాకు తెలుసు నీ వెంతగా బాధ పడ్తున్నావో .... కానీ, అమ్మా! ఒక కొడుకు నాశన మైపోయాడు .... నేను గూడ అలా కావటం నీ అభిమతమా ? .... పేకాట, త్రాగుడు అలవాటు చేసుకుని, బల్లెపు పోటుతో బాధపడ్తున్న నీకు తోడుగా నీ గుండెల్లో కత్తి దూసుకు పోయేలా చేస్తే నీ కెలా ఉంటుంది చెప్పమ్మా .... ! నేను బాగుపడి పచ్చగా ఉంటే నీ కిష్టంలేదా అమ్మా .... ! మా ఇద్దర్నీ వేరుచేసిన పాపం నిన్నే మాత్రం అంటదా .... కనీసం నే నన్నా సుఖించటం ఓర్వలేవా .... చెప్పమ్మా .... మాట్లాడవేం" సుబ్బరావు బొంగురుపోయిన కంఠంతో, కన్నీళ్ళతో నిండిన కళ్ళతో తల్లికి దగ్గరగా కూచుని హృదయం ద్రవించిపోయేలా అడుగుతున్నాడు.

కొడుకు ప్రశ్న లొక్కొక్కటి ఆమె హృద యాన్ని సమ్మెటతో కొట్టినలా కొట్టుతున్నాయి. ఆమె వెక్కివెక్కి ఏడుస్తోంది ....

"బాబూ .... అలా అనకు .... కొడుకు సుఖం ఏ తల్లి కోరదు ? మీ శ్రేయస్సుకోసం సర్వ సుఖా లను త్యజించగల్గేంత ధైర్యం మాతృ హృదయాని కుంది. నాయనా ! నీ సంసారంలో కారుచిచ్చులా ఉన్న అన్నయ్యని గూర్చి నేను చింతించని క్షణం ఉందా ? వాడివల్ల నీ జీవితం కూడ ఎందుకు కాకుండా పోతోందే అని పరితపించని ఘడియ ఉందా ? మమ్మల్ని అర్థం చేసుకోలేవు తండ్రీ. రక్తమాంసాల నిచ్చి ప్రసవవేదన ననుభవించిన కన్న—తల్లికే తెలుస్తుంది ... మీ రిద్దరూ సుఖంగా ఉండాలని సదా భగవంతుని కోరుతుంటాను. వాడు చేతకానివాడు, దుర్మార్గుడు — మనం కాదంటే తిండిలేక మాడిపోతాడు. అలాంటి సమయంలో నా కడుపులో మంటలు రేగుతుంటే వాడిని కాదని తినగలనా ? తనకు లేకపోయినా బిడ్డకు పెట్టే టంత విశాల హృదయం, ప్రేమగల తల్లి, తన కొడుక్కు మ్రింగను మెతుకులేక అల్లాడుతుంటే కడుపునిండుగా తినగలదా బాబూ ! .... నా బుద్ధి హీనతే ... ఇంతకాలం నిన్నుకూడ శ్రమపెట్టాను. .... సమయం మించిపోయింది .... నీ ఇష్ట ప్రకా రమే కానియ్ .... వాడ్ని వెళ్లగొట్టు, ఏమన్నా చెయ్. కానీ .... ఒక్క చిన్న కోరిక బాబూ" అందామె ఎంతో దీనంగా.

సుబ్బారావు అంతా విన్నాడు. ఎంతో పరిత పిస్తున్నాడు. .... కానీ .... అమ్మ కోరిక ఏమిటో ?

'చెప్పమ్మా" అన్నాడు.

"చిన్నవాడిని మాత్రం పంపకు .... పసివాడు .... అనాథైపోతే ...... " ఆమె మాట్లాడలేక పోయింది.

సుబ్బారావు తల్లిని పట్టుకుని అన్నాడు "వాడు నా పెద్ద కొడుకమ్మా. అన్నయ్య ఏ అభ్యంతరం చెప్పకపోతే వాడిని కన్నకొడుకులా పెంచుతాను. నీ చేతుల్లోనే పెంచుదువు గానిలే" అన్నాడు.

ఆమె కన్నీళ్ళు తుడుచుకుంది. ఆమె దృష్టి శూన్యంలోకి చూస్తోంది.

"ఏతే .... ఈవేళప్పుడిలా పరుగెత్తుకు వచ్చావే, ఏం జరిగిందేమిటి ?" అన్నాడు తండ్రి.

"జరుగవలసిందే జరిగింది" అన్నాడు.

"ఏం జరిగింది" అంది తల్లి ఆత్రంగా.

"కుసుమ ఉరిపోసుకుందట" ఆపాడు—

"ఆ" అన్నా రిద్దరూ ఒక్కసారి .... వారి ముఖాల్లో ద్యోతకమైన భయాందోళనలు చూచిన అతడు వెంటనే అన్నాడు "కానీ .... చావలేదు. ఉచ్చు తగిలించుకుని వ్రేలాడే సమయానికంతా రక్షించారు. నాల్గురోజు లైందిట. ఎంతో ఉపచారం చేశాక కాస్త బాగుందట. నన్ను వెంటనే రమ్మని రాశారు. అంతేకాదు, రెండు రోజుల్నుంచి అన్నయ్య అగుపించటంలేదు గదా ? ఇంటికే రాకుండా ఉంటే మనమేం అనుకోలా. కానీ రామచంద్రపురం వెళ్ళి అక్కడేదో రౌడీతనం చేయబోతే చుట్టుపక్కలవాళ్ళు నాల్గు తన్ని పంపారట. కుసుమ విషయం పాడు పుకారు పుట్టించేందుకొచ్చినట్లున్నాడు .... అని ఆ తన్నినవాళ్ళన్నారట .... ఎందుకెళ్ళంటాడో మనం ఊహించుకోవచ్చు .... అక్కడుంటే మరీ అవమానమని చార్జి యిచ్చి రైలెక్కించారట .... ఏకీ ఇంతవరకు రాలేదు. ఉత్తరమే మొదట వచ్చింది.

తల్లి గుడ్లప్పగించి వింటోంది. ఆమె ముఖం భయంతో పాలిపోయింది. తండ్రి తల పట్టుకుని కూచున్నాడు.

"పెద్దకోడలు, పరమ పతివ్రత .... విషం త్రాగింది .... చిన్న కోడలు కూడ ఇలా చేయబోయింది. ఎంత హతాశులై జీవితాన్నే త్యజించా లనుకున్నారో .... పాపం .... వెళ్ళిరా తండ్రీ .... వెళ్ళు .... కుసుమను తీసుకురా .... నా జీవితశేషాన్ని మీతో గడిపి తృప్తి చెందుతాను .... మాకున్నది ఒక్క కొడుకే అనుకుంటాను ...... సంసార తాపత్రయం .... బాధ్యతలు నాకిక అనవసరం .... అమ్మాయిని త్వరగా తీసుకురా .... మనవడ్ని చూడాలన్న కోరికను చంపుకుని, కొడుకు మీది మమకారంకొద్దీ ఇంత కాలం ఉండగల్గాను. నా ప్రాణం నిలవదు .... త్వరగా పోయిరా ...." అంటూ ఆమె కన్నీరు కారుస్తూ వ్యథతో మాట్లాడుతోంది.

సుబ్బారావు పెట్టె సర్దుకున్నాడు. గుమ్మంలో కెళ్ళాడు. పెరటి తలుపు నెవరో దబదబ బాదారు. పెట్టె అక్కడే ఉంచేసి తలుపు తెరచాడు. మాసిన బట్టలు, పెరిగిన గడ్డంతో అసహ్యంగా ఉన్న అన్నను చూచి సుబ్బారావుకు నోరారి పోయింది! తను చేసుకొన్న నిర్ధారణ, అప్పుడున్న ధైర్యం మంచుగడ్డలా కరిగిపోయాయి. అచేతనంగా నుంచుండిపోయాడు.

"లే—అడ్డం!" హుంకరించాడు అన్న.

ఒక చేత్తో గుమ్మాన్ని పట్టుకుని అలా నుంచున్న కొడుకును చూచి తల్లి అంతా గ్రహించింది. క్షణంలో ఆమె పెద్దవాడి నాహ్వానించి మురిపెంగా భోజనం పెట్టాలని ఉబలాట పడింది. కాని మరు క్షణంలో కోడలి శరీరం అచేతనంగా వ్రేలాడుతున్నట్లుగా భ్రమ కల్గింది. పెద్దవాడామెకు అగుపించటంలేదు. అంతా క్షణాల్లో జరిగిపోయింది.

"సుబ్బులూ—వాడితో చెప్పు. ఈ ఇంట్లో తనకు కావలసినవారెవరూ లేరని .... అమ్మ, నాన్న, తమ్ముడు, కొడుకు అంతా. చచ్చిపోయారని చెప్పు .... " ఆ మాటలు బిగ్గరగా స్పష్టంగా అనేసి బద్దలౌతున్న గుండెల్ని ఒక చేత్తో పట్టుకుని రెండవ చేత్తో నోట్లో గుడ్డ కుక్కుకుని మంచంమీద పడిపోయింది.

ఆ మాటల్లోని శక్తి యేమో .... తల్లి హృదయంలోంచి పెల్లగించుకొచ్చిన ఆ శిలాక్షరాల మహిమ ఏమో .... అన్న దిగ్భ్రాంతితో చూస్తూ మెట్టుమీద కూలబడ్డాడు. మరు క్షణంలో అతని కళ్ళు రక్తం క్రక్కేవంతగా ఎరుపెక్కాయి.

పంతులుగారు : ఒరే భాస్కరం! 'మొగుణ్ణి కొట్టి మొగసాల కెక్కటం' అనేదానికి ఉదాహరణ చెప్పరా!

భాస్కరం : మమ్మల్ని కొట్టి, మీ పిల్లాడు చదవడం లేదని ఇంట్లో మీరు ఫిర్యాదు చెయ్యటం.

భాస్కరరావు (భీమవరం)

"అన్నయ్యా .... విన్నావుగా .... మే మెవ్వరం నీకు లేవన్నే."

అంత త్వరగా అలా జరుగుతుందని ఎవరూ అనుకోలేదు. పెద్దవాడు లేచి, తమ్ముడిని బలంగా ప్రక్కకు త్రోసి లోపలి కెళ్ళాడు. నిర్జీవంగా ఉందా అన్నట్లు మంచంమీద పడివున్న తల్లిని చూచాడు. కుర్చీమీద తల పట్టుకుని కూర్చుని కన్నీరు కారుస్తున్న తండ్రిని చూచాడు. గిరుక్కున వెనక్కు తిరిగాడు. పినతండ్రిని గట్టిగా పట్టుకుని భయంతో వణికిపోతున్న కొడుకును చూచాడు. అతని కోపం కట్టలు త్రెంచుకుంది. వాడు తన కొడుకు. తనతో రావాలి .... అన్నట్లు రెక్కపుచ్చుకుని లాగాడు. వాడు వదల్లేదు. కాలెత్తి తన్నాడు. చిన్నవాడు గుండె పగిలిపోయేలా ఏడుస్తున్నాడు కాని పినతండ్రిని వదల్లేదు. "రావూ... రావూ" అంటూ పిచ్చిగా అరుస్తూ అడ్డగిస్తున్న తమ్ముడ్ని, చుట్టుప్రక్కల వాళ్ళని కూడ లెక్క చేయకుండా బిడ్డను కొడుతున్నాడు.

"తీసుకెళ్ళి అన్నం పెట్టలేక మాడ్చి చంపుదామనా ?"—"నీలా దొంగ వెధవగా తయారు చేద్దామనా" .... "తనకు లేదుగాని మెడకొక డోలన్నట్లుంది" .... "ఆగు ఆగు ఏం కొడతావ్ గాని" .... "నీలాంటివాడికో బిడ్డ కూడా కావాలా" .... "అడుక్కుతినటం నేర్పుదామనా ?" చుట్టుప్రక్కలవారి మాటలు వింటూ ఆయాసపడుతూ నుంచున్నాడు. వారంతా కలసి పట్టుకోకపోతే బిడ్డను చంపేసేవాడే.

బిగ్గరగా ఏడుస్తూ—పినతండ్రిని పట్టుకుని నించున్న బిడ్డ—తండ్రి తిరిగి చెయ్యెత్తటం చూచి భయంతో స్పృహతప్పి నేలమీది కొరిగిపోయాడు.

ఆ దృశ్యం చూచి తండ్రి జుట్టు పీక్కున్నాడు. మరు క్షణంలో కూడిన జనాన్ని త్రోసుకుని, ఆ వేసవి గాడ్పులను దూసుకునిపోతూ క్షణంలో మాయమయ్యాడు.

"ఫరవాలేదు .... భయపడ్డాడు" అంటుంటే డాక్టరు—అక్కడ కూడినవారి హృదయాలు తేలికపడినై.

మంచంమీద పడుకుని దిక్కులు చూస్తున్న బాబుకు తండ్రి తప్ప, మిగతావారంతా అగుపించేసరికి ముఖం కాస్త వికసించింది. పినతండ్రి చేయి గట్టిగా పట్టుకున్నాడు.

"పిచ్చి తండ్రీ" అంటూ బామ్మ ఒళ్ళు నిమురుతోంది.

పినతండ్రి పక్కలో కూచుని చిన్నతమ్ముడెప్పు డొస్తాడో, వాడితో తనెలా ఆడాలో చెబుతున్నాడు.

అంతా వింటూ బాబు నిద్రపోయాడు కాని జ్వరం తీవ్రరూపం దాల్చింది. కొంతసేపటికి పలవరించటం మొదలెట్టాడు.

సుబ్బారావు ప్రయాణం వాయిదా పడింది. త్వరలో వస్తున్నానని టెలిగ్రాం యిచ్చి—జరిగిన కథనంతా వివరిస్తూ ఉత్తరం వ్రాశాడు. బాబుకు త్వరగా నయం కావాలని భగవంతునికి మ్రొక్కుతూ కూచుంది తల్లి.

బాబుకు వారంరోజులకు కాని జ్వరం తగ్గిందికాదు. బోలెడన్ని వస్తువులు కొని, సగం బాబుకిచ్చి మిగతావి తీసుకుని రామచంద్రపురం బయలుదేరాడు. అతని హృదయం ఆనందంతో గంతులు వేస్తోంది. ఆ రైలు కూతలో, చక్రాల ఒరిపిడి శబ్దంలో—పిల్లనగ్రోవి మూరు—పలికినట్లూ, వేయి వీణలు శ్రావ్యంగా పలికినట్లుంది. శ్రవణపేయంగా ఉన్న నేపథ్య సంగీతంలా ఉంటే జోకొట్టినలా హాయిగా నిద్రపోయాడు.

ప్రేమ పండి, హృదయా న్నాక్రమిస్తే ప్రతిదీ ప్రియంగానే అగుపిస్తుంది. ప్రేమపూరితమైన హృదయంలో ఆనందం, కాంతి కిరణాల్లా ప్రకాశిస్తుంటుంది. ఆనందం చిలికించే రెండు అమృత భాండా లతని హృదయంలో వెలిసి ఉన్నాయి.

బంగారు పంజరం

తిరిగి భార్యను, బిడ్డను చూడబోతున్నాడు. అతని ఆనందాని కవధుల్లేవు.

* * *

భర్తతో, కొడుకుతో బండెక్కి వెడుతున్న కుసుమను కనుమరుగయ్యేంతవరకు చూస్తుండిపోయారు నిర్మల, కమలమ్మ, వసంత. పెద్ద భారం దిగిపోయినలా భావిస్తోంది కమలమ్మ. తేలికపడ్డ హృదయంతో "హమ్మయ్య" అంది ఆనంద బాష్పాలని తుడుస్తూ.

నిర్మల మనోఫలకంపై ఆ దృశ్యం చెరగని ముద్ర వేసింది. తనూ వెళ్లిపోవాలి. ఇక్కడ ఎంత కాలమున్నా తన స్థానం అక్కడే .... అంతేకాదు, మానని పుండుపై కారం, ఉప్పూ చల్లుతోంది స్త్రీ పటాలం.

నిర్మల వచ్చి, పక్షం రోజులు దాటాయి. ఆమెను చూచేందు కెందరో వస్తున్నారు, పోతున్నారు "కొడుక్కు పిచ్చిగా—కోడలితో ఏంపనని పంపించేశారు కాబోలు", "ఏమ్మా నిర్మలా! ఎంతకాలం ఉంటావేమిటి ?", "అయ్యో—మీ ఆయనకు పిచ్చటగా .... ఎలా ఉందమ్మా—పాపం", "అప్పుడే అనుకున్నా పిస్నీ! లక్షాధికార్లు మీతో వియ్యమందుతున్నారంటే ఏదో ఉండితీరాలని .... ఇదన్న మాట", "ఏమైనా ఆస్తి రాసిచ్చారా అమ్మాయీ? "పోనీలే కమలమ్మా—అసలే సగం ఊపిరి దానివి. నిర్మల నీకు చేదోడుగా ఉంటుంది. అక్కడ ఉండందే మంచిదిలే."

అసలే జ్వాలలా మండుతూ శాంతిలేని నిర్మల హృదయంలో ఆజ్యం పోసినలా ఉన్నాయి యీమాటలు. ఎదిరించి జవాబివ్వాలని భావించినా అలా కఠినమైన జవాబు చెప్పలేక పోయేది. అలా మాట్లాడితే వారి మాటలు మరీ హద్దు లేకుండా పోతాయి. తత్ఫలితంగా తనకే బాధ కల్గుతుంది. భగభగ మండే హృదయాన్ని చల్లార్చుకుని చిరుగా నవ్వేది. సరైన సమాధానం చెప్పదన్న నేరం కూడ ఆరోపించారు.

కుసుమ వెళ్లిపోయింది. వసంత వెళ్తుంది. తనకీ వాతావరణం భరింపరానిదిగా అయిపోయింది. ఆలోచిస్తూ కూచుంది. వసంత అక్క దగ్గర మౌనంగా కూచుంది.

వంటింట్లో కెళ్తున్న కమలమ్మ గోడ నానుకుని—చేరగిలబడి దీర్ఘాలోచనలో మునిగున్న నిర్మలను చూడగానే లోపలి కెళ్లటం మానేసి అలా కూతురివంక చూస్తూ అంది.

"నిర్మలా చెప్పావుకాదేమమ్మా .... ?"

నిర్మల వర్తమానంలో కొచ్చింది. చటుక్కున తల్లివైపు చూస్తూ అంది "ఈ విషయం నాన్నతో కూడ చెప్పకమ్మా — అనుమానం తట్టలేదు మొన్నటి వరకు .... మూడు—నాల్గు—మధ్యలో."

"ఎందుకు ? అంత రహస్యం దేనికి ?"

నిర్మల కాసేపటి వరకు మౌనం దాల్చింది. ఆమె కళ్లలో కన్నీరు ముత్యాలై జలజల రాలాయి. కమలమ్మ గాద్గదికంగా అంది "ఎందుకో బాధ .... చెప్పవుగా?" ".... అమ్మా రేపు వెడతాను. ఏ లక్ష్యంలేని ఈ బ్రతు కెందుకా అనిపిస్తుంది. ఒక గురి లేదు. బొంగరంలా తిరుగుతున్నా కెంతకూ శాంతి లభించటంలేదు. రేపే వెడతాను" అంది.

కూతురెందు కింత త్వరగా ఒక స్థిరమైన నిశ్చయం చేసుకుందా అని ఆమె విస్తుపోయి తదేకంగా చూస్తోంది. వసంత అక్క చేతిని తన చేతిల్లోకి తీసుకుంది "బావ కలా ఉన్నంతమాత్రాన నీవు మాతృమూర్తివి కాబోతున్నావంటే మా కెందుకు సంతోషంగా ఉండ దక్కాయ్" అంది.

నిర్మల కళ్లు మూసుకుని అర్థరహితమైన నవ్వు నవ్వింది.

నిర్మల వస్తున్నట్లుగా ఉన్న టెలిగ్రాం చూచుకుని ఎవ్వరూ ఆశ్చర్యపడలేదు. నిర్మలలోని ఆరాటం, ఆవేదన అందరికీ తెలిసిందే. రాజారావుగారుమాత్రం

రావుబహాదూర్ గారు ఒక సారి టెలిఫోను పుచ్చుకుని ఆపరేటర్ ను అడగాల్సిన నెంబరు జ్ఞాపకం రాక టెలిఫోనును చేతిలోనే పట్టుకుని అటూ యిటూ ఆడిస్తూన్నారు.

అంతలో చెవిదగ్గర పెట్టుకుని టక్కున హుక్ మీద పెట్టేసి "యినె నల్లు" అన్నారు. అతని భార్య ఏమిటని అడిగింది "ఏమిటా?" ఆపరేటర్ "నువ్వు టెలిఫోన్ తో ఆడుకుంటున్నావని మీ అమ్మకి తెలుసా? బాబూ? అనడిగింది..." అన్నారు రావ్ బహుదూర్ గారు. "మా ఆవిడకి తెలుసునని చెప్పాల్సింది" అన్నది భార్య.

పి. శ్రీనివాస్

అన్నారు: "పాపం .... ఎక్కడ ఉన్నా శాంతిలేదు. ఇక్కడ ఉన్నంతసేపు మరొకచోట కావలసిన శాంతి లభిస్తుందేమోనని ఆశ—అక్కడి కెళ్లాక విఫలం అయిపోవటంతో తిరిగి రావాలని, ఇక్కడికొచ్చాక లభించని శాంతి కోసం ప్రాకులాట .... తరింపలేని తప్త హృదయం."

నిర్మల, స్వర్ణలత ఇంట్లోకొచ్చారు. నిశ్శబ్ద వాతావరణం కాస్త సడలింది. పాప అల్లరి, మాటలు అందరి హృదయాలలో నూతనోత్తేజాన్ని కల్గించినని.

నిర్మల కేం తోచటంలేదు. ఎం. ఏ. కు కట్టాలని ఆశించింది. మామగారితో మాటవరస కందివా రభ్యంతర పెట్టలేదు. ఒకవిధంగా వారి కెంతో సంతోషం కల్గింది కూడ. పుస్తకాల జాబితా అంతా తెప్పించారు. ఆవేళ బజారుకెళ్లి కొనవలసిన రోజు. డబ్బు పుచ్చుకుని నరసుతో బయలుదేరింది. కారులో కూచుంది.

మునుపటి నిశ్చలత, స్థిరసంకల్పంచేసుకున్నాక దాన్నుంచి వెమదిరిగిపోయేట్టి స్వభావంలేని నిర్మల ఇప్పుడు చంచల హృదయం గలదైంది. సడలిన మనో నిబ్బరంతో చంచలమనస్కురాలై ఆమె తన హృదయాన్ని దేనిపై కూడ పూర్తిగ కేంద్రీకరింపలేక పోయింది. బహుశః గర్భవతిగా నున్నందువల్లనేమో !

కొంతసేపటికి తిరిగొచ్చింది. వదినె రిక్తహస్తాలను ప్రశ్నార్థకంగా చూచింది మాలతి. "కొవలేదు మాలతీ! చదవ బుద్ధికాలేదు. బోలెడు పుస్తకాలు. చదవలేనని భయంవేసింది. తదేక దృష్టితో ఇప్పుడు చదివే స్థితిలో లేను.... పోనీయ్" అంది సోఫాలో కూచుంటూ. మాలతి అర్థవంతంగా చిరుగా నవ్వింది. నిర్మల పెద్ద భారం దిగిపోయినట్లుగా నిట్టూర్చింది.

రాజారావుగారు మాలతి ద్వారా సంగతి విని అంతా గ్రహించారు. ఎం. ఏ విషయం అందరూ పూర్తిగా మర్చిపోయారు.

నిర్మల గదులన్నీ పరీక్షగా చూస్తోంది. ఒక్కొక్క గదిలోని ఫోటోలు, ఫర్నిచర్, సామాన్లు ఆమె పరీక్షకు వస్తున్నాయి. నరసు ఆమె కుడి భుజం. పనికిరాని సామాన్లనంతా బయట వేయించింది. మాలి, నరసు తండ్రివాళ్లు కావలసినవి పట్టుకెళ్లారు. ఒక గదిలో అన్నీ పనికిరాని వస్తువులే ఉన్నాయి. విరిగిన కుర్చీలు, బల్లలు, చెక్కలు, ఫోటో ఫ్రేములు, పాత పుస్తకాలు, దుమ్ము, ధూళితో నిండిపోయి ఉంది. నిర్మల వాటన్నింటినీ బయట వేయిస్తోంది. కొంత సామాను ఖాళీ అయ్యాక ఆమె దృష్టి ఒక పొడవైన పెద్ద పెట్టెమీద పడింది.

కొంతదూరంలో కూచుని అంతా చూస్తూ, మధ్య మధ్య మాట్లాడుతున్న మాలతివైపు తిరిగి అంది నిర్మల "వీణ పెట్టెలా ఉందే. నీకు చెప్పించా రేమిటి ?"

"తెలీదా వదినా ? అమ్మ చాలా బాగా వాయిస్తుంది. కొన్నాళ్ళ నేనూ నేర్చుకున్నా. కానీ నా కెందుకో చదువుమీదే ఎక్కువ ధ్యాసగా ఉండి నిర్లక్ష్యం చేశాను. అమ్మకూడ నన్ను బలవంతం చెయ్యలా. ఇంతలో డయాబిటెస్ వచ్చింది. ఏడేళ్లుగా అలాగే పెట్టెలోనే ఉంది."

సామానులన్నీ బయట చేరవేశాక ఆ గది పూర్తిగా ఖాళీ అయినట్లే. వీణ పెట్టె మాత్రం వరండాలో పెట్టారు. నిర్మల మూత తీసింది, పైన పరచిఉన్న నీలపు సిల్కుగుడ్డను తొలగించింది. నిజంగానే ఆశ్చర్యపోయింది. నిన్న మొన్న కొన్నదిలా క్రొత్తగా నిగనిగ లాడుతోంది ఆ వీణ. చీమ దూరటానికి కూడ మార్గంలేని ఆ పెట్టె దాన్ని చాలా భద్రంగా కాపాడింది.

ఆ వీణను చూడగానే ఆమె హృదయం లేడి

పిల్లలా గంతులు వేసింది. మెట్లమీదగా వేలిని పైకి క్రిందికి పోనిచ్చింది. ఆ తంత్రులను వరుసగా మీటింది. వాటివాటి శృతుల్లో అవి టంగ్‌న మ్రోగాయి. నిర్మలకు తన హృదయ తంత్రులు మీటినట్లయింది. మగతగా నిద్ర వస్తున్న తన హృదయా స్వెవరో మేల్కొలిపారు. మోడు గులాబిమొక్క చిగిర్చినట్లు, ఎడారిలో వర్షించి నట్లుంది ఆ మృదుల మధురమైన శబ్దం. ఆమె రవ్వల దుద్దులు ఆమె ముఖ కాంతితో పోటీ పడ లేకపోయాయి.

వరసు పెట్టెను శుభ్రంగా తుడిచింది. పెట్టె మీద వీణ నుంచి మాలతిని శృతి చేయమని అడి గింది. మాలతి "సరిగ్గా రాదు" అంటూనే శృతి చేసింది.

నిర్మల క్రింద కూచుని వీణను తీసుకుని "వరవీణా మృదుపాణి" వాయిస్తోంది.

మాలతి వదినవైపు విస్తుపోయి చూస్తోంది. నిర్మల సగంలో ఆపేసింది.

"సమంగా రాలేదు కదూ" అంది తీగెలను మృదువుగా తాకుతూ.

"సరేగాని వదినా .... ఎప్పుడు నేర్చుకున్నావు?" అంది మాలతి.

నిర్మల నవ్వింది "మా కాలేజీలో సంగీతం లెక్చరర్ ఉండేవారు. ఆవిడకి వీణుండేది. నా కసలు గాత్రం రాదు కాని, వాయిద్యం నేర్చుకోవాలని ఎంతో అభిలాషగా ఉండేది. కాని అదికూడ మా యింట్లో సాధ్యంకాలేదు. ఆ లెక్చరర్‌కు నేనంటే ఎంతో ఇష్టం. రోజూ మధ్యాహ్నాలు సంగీతం గది కెళ్లి ఆవిడ దగ్గర కూచునేదాన్ని. అరగంట ఉండేదేమో టైం. మాట వరుసకి ఓసారన్నా 'నేర్పరా?'—అని. ఆవిడ మహదానందంతో నేర్పింది. కొన్ని గీతాల వరకు నేర్చుకున్నా. రోజూ సాధనచేసి ఎక్కువకాలం దానికోసం వినియోగించేందుకు సమయం లేదయ్యే. తక్కిన పనులు బోలెడన్ని. అసలావిడ ఒంటరిగా ఇల్లు తీసుకుని ఉన్నారు. నన్నెప్పుడూ తన దగ్గర వచ్చేఉండమని అడిగేవారు. కానీ వెళ్లలే దనుకో.... వెళ్లినట్లయితే నా కోర్కె ఫలించేదే ...."

"వదినా .... ఇప్పుడు మాత్రం ఏం ? నేర్చుకో రాదా ?" అంది మాలతి.

"అదే ఆలోచిస్తున్నాను. అత్తమ్మ నన్ను తన శిష్యురాలిగా స్వీకరిస్తుందా ?" అంది.

"ఏమో. అంత వోపిక లేనట్లుంది. అడుగుదాం రా, వదినా."

సంగతి విని సావిత్రమ్మ—చాల సంతోషించింది. ఆవిడ నేర్పలేదు. ఒకావిడను కుదిర్చారు. మాలతి కంఠం అతి మధురంగా ఉంటుంది. నిర్మల పట్టుబట్టటంతో మాలతి గాత్రం — నిర్మల వీణ మొదలెట్టారు. అదొక ఆనందం. ఉత్సాహంతో నేర్చుకుంటున్నారు. నెలరోజులన్నా నిర్మల ముచ్చట తీరలేదు.

మధ్యలోనే ఒక పెద్ద అవాంతరం ....

నిర్మల కావేళ కడుపులో తీరని బాధ వేసింది. ఆమె గర్భవతి అని అందరికి తెలుసుగాని ఎవరు కూడ ఆ విషయంలో మౌనాన్నే అవలంబించారు. ఆ విషయం తెలియందల్లా ఒక్క డాక్టరుకే. ఈమధ్య ఆవిడ అంత తరచుగా రావటంలేదు. నిర్మల తిరిగొచ్చాక ఇంతవరకు కామె రానేలేదు.

ఆవేళ కబురందింది. వెంటనే బయలుదేరింది డాక్టరు. నిర్మల సన్నగా మూల్గుతూ మంచంలో పడుకునిఉంది. మాలతి ప్రక్కలో విచారంగా కూచునిఉంది. సావిత్రమ్మ తల—దగ్గర కూచుని అప్పుడప్పుడు తల నిమురుతోంది.

ఆవిడ ఇంట్లోకి రాగానే సరసు ఆమెను నిర్మల గదిలోకి తీసుకువెళ్లింది.

"ఏమైంది ?" అన్నట్లు సావిత్రమ్మవైపు ప్రశ్నార్థకంగా చూచింది.

"కడుపులో బాధగా ఉందట."

మాలతి లేచి వెళ్లిపోయింది. డాక్టర్ శాంత తదేకంగా నిర్మల పొట్టవైపు చూచింది. అప్రయత్నంగా ఆమె కనుబొమలు ముడిపడినై.

"నిర్మలా .... ఎన్నో నెల."

"నాల్గు" అంది మూలుగుతూ. డాక్టరు ముఖంలోకి చూడలేకపోయింది. గొప్ప నేరం చేసిన దానికి మల్లే బాధపడ్తోంది. ఆమె గ్రహించింది కాబోలు ప్రక్కలో కూచుని కడుపుమీద చెయ్యి వేసింది.

"నొప్పి సంగతి అంతా సవిస్తరంగా చెప్పు." అందామె.

సావిత్రమ్మ వెళ్లిపోయింది. నిర్మల భారంగా కళ్లు తెరచింది. నొప్పితో వణుకుతున్న పెదవులు, ఎరుపెక్కిన కళ్లు, వేడి నిట్టూర్పులను చూచి ఆమె హృదయం జాలితో నిండింది. నిర్మల అంతా చెప్పింది. ఆమె శ్రద్ధతో ఆలకించింది. పరీక్ష చేసింది. సావిత్రమ్మతో అంది : "ఒకపని చేద్దాం. ఏమవుతుందో చెప్పలేను కాని, నే నిలా కూచుని ఉండేందుకు సమయంలేదు. నిర్మలను తీసికెడతాను. ఎప్పుడూ దగ్గరే ఉండే అవకాశం ఉంది. ఇక్కడైతే కష్టం." అందామె. ఎంత దాచిపెడదామన్నా ఆమె ఆందోళన దాగిందికాదు. సావిత్రమ్మ గబుక్కున ఆవిడ రెండు చేతులు పట్టుకుంది. "ఏం అపాయం లేదుకదా ?" అంది గాభరాగా.

"అబార్షన్ అయ్యేలా ఉంది. నిర్మల కేం ఫర్వాలేదు. కాని అలా జరక్కుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. చాలా ఇంజక్షన్లు యివ్వాలి."

నిర్మలతో మాలతి బయలుదేరింది. పనిది మంచం దగ్గరే కూచుంది. డాక్టర్ ఎన్నో మందులు ఇంజక్షన్లు వాడారు. రాత్రివరకు నిర్మల దగ్గరుండి, భోజనపువేళకు ఇంటికెళ్లింది మాలతి. నిర్మల దగ్గర వెంకాయమ్ముంది. సావిత్రమ్మ చూచి వెళ్లింది.

నిర్మలకు అబార్షన్ అయింది.

తెల్లవారి డాక్టరు నిర్మల దగ్గర కొచ్చింది. నిర్మల నిశ్శబ్దంగా ఏడుస్తోంది. డాక్టరుకు కూడ నిద్ర చాలలేదు. అలసటగా ఉంది. నిర్మల కిలా అయిందని బాధగానూ ఉంది. ఆమెకు కూడ కన్నీళ్లు తిరిగినై.

నిర్మలదగ్గర కూచుంది. ఓదారుస్తోంది.

నిర్మల నొక ప్రశ్న అడగాలని ఆమె హృదయం అవసరపడ్తోంది. ఇప్పుడు కాదు .... ఆమె హృదయం స్థిమిత పడ్డాక అడగాలని వాయిదా వేసుకుంది.


నాల్గురోజు లైంది. నిర్మల ఆవేళ ఇంటి కెడుతోంది. సామానంతా కారులో సర్దేశారు. నిర్మలను స్ట్రెచ్చర్‌లో పడుకోబెట్టారు. డాక్టర్ సైగతో అందరూ ఆ గది విడిచి వెళ్లిపోయారు.

నిర్మలను తదేకంగా చూస్తూ ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని మృదువుగా అడిగింది. "నిర్మలా ఇలా జరగాలని నీవే ప్రయత్నం చేయ లేదుగదా ?"

నిర్మలకున్న మత్తు, అలసట ఒక్కసారి ఎగిరి పోయాయి. కళ్లు పెద్దవిగా చేసి కొన్ని క్షణాలు ఆమెవైపు నిశ్చలంగా చూచి అంది. "లేదు డాక్టర్ ...... లేదు ..... ఎందుకిలా అడుగుతున్నారు ?" నిర్మల దుఃఖం వెల్లువలై పారింది. డాక్టర్ ప్రేమతో కన్నీరు తుడిచింది.

"అదిగో .... ఇక ఏడవకూడదు .... నిన్నిలా చూచారంటే ఇంట్లో అందరూ దుఃఖ సముద్రంలో మునిగిపోతారమ్మా .... ఊరుకో .... ఈ విషయాలు తర్వాత మాట్లాడుకుందాము."

నర్సులొచ్చి స్ట్రెచ్చర్‌ను కారు దగ్గరకు తీసు కెళ్లి నిర్మలను నెమ్మదిగా కారులో కూచో



బంగారు పంజరం

పెట్టారు. నిర్మల వెడుతుంటే డాక్టర్ దీర్ఘాలోచనలో పడిపోయింది.

నిర్మల గర్భం పండలేదు. వీణానాదం మరి ఆయింట్లో వినబడలేదు. అంతా శూన్యమే. ఆమె కన్నీ దూరమే అయ్యాయి. సకల సౌభాగ్యాలున్నాయి .... వాటిని చూస్తుంటే దూరంగా పారిపోవాలనిపిస్తోంది. తిరిగి అమవాస్యనాటి చీకటి ఆవరించిందా గృహంలో.

పారిపోవాలి .... పారిపోవాలి—ఎక్కడికి ? ఆమెను బంధిస్తున్నట్లున్న అత్తమామలు, పాప, మాలతి.... ముఖ్యంగా వారు .... తను వెళ్లలేదు.

ఇదొక బంగారు పంజరం. తనకు స్వేచ్ఛలేదు. ఆ చిలుకను చూచైనా ఆనందిస్తారు కానీ, తనను చూస్తే అందరికీ దుఃఖమే. విధి వ్రాత ఇలా ఉంది. ఆమె భరించలేదు. వెళ్లాలి. వెళ్లిపోవాలి. వెనక్కి తిరక్కుండా పరుగెత్తి వెళ్లిపోవాలి. ఈ వాతావరణం నుంచి, ఈ పంజరంలోంచి బయట పడాలి. ఒంటరిగా తనూ, పాప బ్రతకాలి ... ఈ సంకెళ్లను, ఈ బంగారు సంకెళ్లను విశృంఖలం చేసుకొని విడుదల పొందాలి.

నిర్మల కందరిమీద కోపంగా ఉంది. నడి సముద్రంలో చుక్కాని విరిగి, తెరచాప చినిగి తుఫానులో చిక్కుకున్న పడవలా ఉందామె జీవితం. దారి తెన్ను కానరాదు .... జీవితంలో లక్ష్యంలేదు. ఆటగాళ్ళు బంతిని తన్నినట్లు పరిస్థితు లామెను నలుమూలలనుంచి తన్నినలా ఉంది. బ్రతుకే దుర్భరమైంది.

ఆమెకు కోపం. ఎవరిమీద ? అందరిమీద ? పుట్టినట్లే పుట్టిపోయిన కొడుకుమీద మరీ కోపంగా ఉంది. ఏ విషయాన్ని తరచి చూచినా అన్నీ తనకు కీడు చేసేవిగానే ఉన్నాయి. పాప నాన్నను గూర్చి అడుగుతుంది. ఏమని చెప్పాలి .... అందుకే కోపం .... తన నెందు కింత దయతో ప్రేమగా చూస్తారు .... తిట్టి .... బాగా కేకలేసి తరిమెయ్యకూడదూ ? తను గూర్చి ఉదాసీనంగా ఉండరెందుకు .... వాళ్లంతా మంచివారా ? మంచివారైతే తనకెందు కిలాటి స్థితి కల్పించాలి భగవంతుడు ?

భగవంతుని అనేందుకు తన కేం హక్కుందని ? అసలు తనిలా ఎందుకైంది ? ఒకప్పుడు తనలో లేని యీ భావాలు, ఇప్పుడెందుకు పుట్టుకొస్తున్నాయి. చెడు చెబితే అంటుని, విమలమైన మనస్సే— ఇంత మార్పెలా వచ్చింది. కాల మహిమ కాబోలు. కాలం ఎలా మారుస్తుందో ఎవ్వరికీ తెలీదు. తనలో ఏదో విశిష్టత చూచి అందరూ మెచ్చుకొనేవారు. ఆ విశిష్టత ఏమైంది ? ద్వేషించని మనస్సు ఎందుకిలా ద్వేషిస్తోంది. తనను నమ్మినవా ళ్లందర్నీ అన్యాయంచేసి పారిపోవాలా ? ఛీ, ఛీ .... అన లిలాంటి ఉద్దేశం ఎందుకు కల్గాలి. ఆమె తన హృదయానికి కళ్లెంవేసి బిగబడుతోంది కానీకళ్లానికి ఆగగల్గితే ఆ హృదయం ఇంకేమి ? (సశేషం)

కార్యేషు మంత్రి

25-వ పేజీ తరువాయి

"హలో ఓల్డ్ ఫెలో, ఏమిటిక్కడ షికార్లు చేస్తున్నావు? నిన్ను కూడా పట్టాడా ముసలాడు?" ఎదురుగ్గా ఓ గుబురుమధ్య సిగరెట్ పొగల్లో అటుక్కుపోయినట్టున్న మొగ మొకటి మొలిచి పలకరించింది.

"నిజంగానే!" గోపాలం కళ్లు నులుముకుంటూ ఆశ్చర్యం వెలిబుచ్చాడు.

జయరాం! ఎక్కడో ఉండాల్సిన జయరాం! ఇక్కడి కెలా వచ్చాడు......? "పోనీలే, ఎలాగోలాగ వచ్చాడు. ఈ చీకట్లో ఆశాజ్యోతి, వెలుగు కిరణం మొదలైనవాటిలా తళుక్కుమన్నాడు!" ఆనందించాడు గోపాలం.

జయరాం, గోపాలం కుగ్రామంలో ఓ కూాం తోనే ఉండేవాళ్లు. జయరాం అనర్సు, గోపాలం లా. ఆ తర్వాత జయరాం ఓ పిల్ల—కాలేజిలో లెక్చరర్‌గా చేరాడు. అతగాడి కథంతా చెప్పాలంటే చాలా అవుతుంది. టూకీగా—

జయరాం చాలా తెలివైనవాడు. లెక్చరర్‌గా ఉన్న రోజుల్లోనే తనకన్న సీనియర్ లెక్చరర్ ఒకామె ని ఎంతో విశాల హృదయం చూపెట్టి పెళ్లాడేశాడు. ఆమెకి కాలేజిలో చాలా పెద్ద పేరుంది. కాబట్టి జయరాం పేరు కూడా అదే స్థాయికి పెరిగిపోయింది. అయితే రాగిణి పర్మనెంటు, జయరాం టెంపరరీ.

జయరాం ఈ మారుమూల పల్లెటూళ్లో కెలా వచ్చాడో గోపాలాని కర్థంకాలేదు. రకరకాల ఆలోచనలు ముసురుకున్నాయి. వాటన్నిటి మాటెలా ఉన్నా, సమయానికి, ఈ ఉన్న ఇబ్బంది అన్నిటి మధ్యా ఓ పాత ఆప్తమిత్రుడు, సానుభూతిగల ఓ హృదయంతో తారసిల్లడం ఎంత అదృష్టం!

పరమానందభరితుడై అమాంతం కౌగలించుకున్నంత పని చేశాడు గోపాలం.

"ఇక్కడెలా మొలిచావు జయరాం? రాగిణెక్కడికెళ్లింది? మీకు మగపిల్లాడని విన్నాను! ఎక్కడున్నాడు? నీ పోలికా, రాగిణి పోలికా? అన్నట్టన్నట్టు ఏన్నేళ్లు?..." గోపాలం ప్రశ్నలు పరంపరగా కురిపించాడు.

"ఒరేయ్! అన్ని ప్రశ్న లొక్కసారి అడిగితే ఎలాగరా? అవన్నీ అలాఉంచి, నా విడుపేదో నే నేడుస్తాను. దానిలో నీ క్కావల్సిన సమాధానాలు నీవు వెతుక్కో. నేను, రాగిణి ఆరేళ్లక్రితం పెళ్లి చేసుకున్న సంగతి నీకు తెలుసనుకుంటాను. టుప్పీకిప్పుడు అయిదేళ్లు!

"టుప్పీ ఏమిట్రా మరీ ఇంగ్లీషుదొరలాగ!"

"దొరా కాదు, ఏమీకాదు. ఆవిడ, ముందర వాళ్ల తాన్నపేరుపెట్టాలని పట్టుబట్టింది. ఆయన పేరు వెంకటప్పయ్య.....చెప్పేది విను. టుప్పీతర్వాత పిల్లల్లేరు. అయిందా! అక్కడి కది క్లోజు. రాగిణికి అమెరికాలో మూడు నెలలు కాలేజీలన్నీ తిరిగి రావడానికి

ఎవరో దిక్కుమాలినాళ్లు స్కాలర్‌షిప్ ఇచ్చారు. ఆవిడలా "విజ్ఞానయుగంలో లలిత-కళాబోధ చేయుటెట్లు" అనే బృహదంశంమీద పరిశోధించడానికి వెళ్తూ, టుప్పీని, ఓ అయిదువందల్ని నా మొగాన పడేసింది. నా ఉద్యోగం కాలేజి తెరుచుకున్నప్పుడు తెరుచుకుని, మూసేసినప్పుడు మూసుకుపోతుందని నీకు తెలుసనుకుంటాను. ప్రస్తుతం నిరుద్యోగి నన్న మాట...... ఈ రెండూ అలా ఉంచు. నేను రమ్మీలో అఖండ మేధావినన్న సంగతి నీకు గుర్తుండాలి. ఆవిడ వెళ్ళిపోయాక కాలక్షేపానికని రెండురాత్రులు, పగలూ క్లబ్‌లో కూర్చొని అదే పరసని ఆడితే, చివర్న జయుట పడ్డానికి ఈ అయిదువందలూకాక, మరో మున్నూట అప్పు పుచ్చుకోవాల్సొచ్చింది. 'ఏం దారిరా భగవంతుడా!' అని గజేంద్రమోక్షం పద్యాలు అప్పజెప్తూంటే ఈ ముసలాడి ప్రకటనొకటి పత్రికలో కనిపించింది. 'ఒత్తిబండ, మొద్దు, మొండి అయిన పదమూడేళ్ల కుర్రాడికి ట్యూషన్ చెప్పడానికి సమర్థుడైన ఉపాధ్యాయుడు కావలెను. ఇంటిదగ్గిరేఉండి కుర్రాణ్ణి జాగ్రత్తగా తర్ఫీదు చెయ్యాల్సుంటుంది. ఇష్టమైన వాళ్లు ఇక్కడికొచ్చి వివరాలు మాట్లాడుకోవచ్చు' అని. మనకన్నా సమర్థు డెక్కడుంటాళ్లే అని వచ్చేశాను".

"టుప్పీనేంచేశావు?"

"ఏదో అనాథ శరణాలయంలో చేర్పించేశాను!..... సర్లేగాని నాకు పోటీ ఏంరా నువ్వు?"

"నా ఖర్మగాలి, నాకు ట్యూషన్ గతేమిట్రా! నువ్వు ముసలాడనే పెద్దమనిషి చిన్నప్పుడు నా గార్డియన్—కమ్—మేనమామ. ఇప్పుడు మామగారు. ఆయనకి నే నొక్కడ్ని ఒక ముద్దులల్లుణ్ణి."

"ఎదట లేదు కాబట్టి ముసలాడని ఊరికే అన్నాను కాని, నిజంగా మీ దొడ్డ మనిషిరా! అంత మెత్తని మనసు, విశాల హృదయం.....మరి, ఇంకా అంత పెద్ద కళ్లు ఇంకెక్కడా చూడలేదనుకో?" జయరాం ఎందుకన్నా మంచిదని ప్లేటు ఫిరాయించాడు.

"ఏడికావులేగాని, ఇంతకీ ఎవడికిరా నువిక్కడ్డ చదువు చెప్పేది?"

"అతని పేరేదోఉంది. వెంకటసత్యవర వీర విజయబాల నరసింహ........ఇలాంటివే పదో పన్నెండో విశేషణాల తర్వాత మోహన్‌దాస్‌కరమ్‌చంద్‌గాంధి. కాని, అంతా 'నాని' అనిలా ఉంది పిలుస్తారు."

"నానీకా!" గోపాలం పెద్ద 'జోకు' విన్నట్టు గొల్లుమని పొవుగంట నవ్వి, "నానికిట్రా నీవు చదువు చెప్పేది! నీ చేతులు కాళ్లు పగ్గైరా ఇది వరకున్నన్ని ఉన్నాయాలేదో రోజా పొద్దున్నా సాయంత్రం చూసుకుంటున్నావా?"

"నువ్వంటున్న దెందుకో తెలుసుగాని, మేమిద్దరం శాంతియుత సహజీవనం అనే ఉన్నతాదర్శం ఆధారంగా ఓ ఒడంబడిక చేసుకున్నాం. అతని దారి అతనిది. నా దారి నాది. ఇద్దరంమొటుకు చాలా చక్కగా వెళ్తున్నట్టు ఆయనముందు కనబడాలి.....అన్నట్టే దంతా నువ్వాయనకి చేరెయ్యవుకదా! ఈ వెంన్నరా ఎలాగోలాగడిచిపోని య్యరాబాబూ! పుణ్యముంటుంది."

"నే నేం మా మామయ్య గూఢచారి ననుకున్నావేంరా నీ కబుర్లన్నీ చేరెయ్యడానికి; ఫూల్! నాని ఇప్పుడేమయ్యాడు, కనబడ్డేం?"

"ఇప్పుడు నాని, నేనూ కలిసి మీ మామయ్య దృష్టిలో ఇక్కడి కిటువైపు నాలుగుమైళ్ల దూరంలోఉన్న అక్విడక్ట్‌మీదకి విజ్ఞానయాత్రకి వెళ్లాం. కాని, నిజంగా, అటువైపు ఆరుమైళ్ళదూరంలోఉన్న

స్వప్న బాల

టి. రామకోటీశ్వరరావు

స్వప్నాలలో తేలిపోయేటి ఓ బాలా!
అందాల లోకాలు అందుకుండే వేళ
చిరునవ్వు మోముపై చిందుత్రొక్కే హేల
ప్రణయసుధ మోవిపై వెల్లివిరిసెడి లీల
నీలోన నీవేమొ పాడుకుంటే చాల?

అందాలు చిందేటి స్వప్నాల బాల
నా జీవితారామ పికమవై నావేల?
నా హృదయ వీణ నిటు మ్రోగింతువేల?
నాలోన నేనేమొ పరవశించే వేళ
సాక్షాత్కరింతువే నా ప్రేమగోల!

నా బ్రతుకు వెన్నెలా! నా మాట వినవా?
కన్ను తెఱచినమాత్ర కరగిపోయితివా!
చూపులో ప్రణయమా! పలుకులో మురిపెమా!
తీపి కారపు బ్రతుకు చూపింప నేస్తమా!
కన్ను తెఱచినమాత్ర కరగిపోయితివా!

ఓ తాటాకుల టాకీసులో ఇక్ష్వాకులనాటి టార్జాన్ మాట్నీ చూస్తున్నాడు వాని. అతడి పరువు నిల బెట్టడానికి మన మీగుబుర్లో అజ్ఞాతవాసం. అఫ్‌కోర్సు మన కిక్కు ఓ పుస్తకాల్తో బాగానే కాలక్షేపం అవుతూందనుకో!"

"ఏమిట్రా ఈ పుస్తకాలు! అగాథ క్రిస్టీని చదువుతున్నావని మామయ్యకి తెలిస్తే నీ వీపుమీద చాకిరేవు పెట్టేస్తాడు తెలుసా! వెర్రివేషాలెయ్యక జాగ్రత్తగా ఉండు."

"ఆ ముచ్చటా తీరింది. ఆయన కాస్తా ఓ సుప్రభాతాన కుమారరత్నం ఎంత అఖండంగా చదివేస్తున్నాడో అని మేడంతా ఎక్కి మనవాడి గదిలో జొరబడ్డాడు. అక్కడ ఇతగాడు టేబిల్‌మీద కాళ్ళుంచి, కుర్చీలో సాగిలబడి, లంక పొగాకు నాటుచుట్టతో చక్రభ్రమణం జరుగుతుందా, లేదా! అని పరిశోధిస్తున్నాడు. ఇంకేముంది! ఆతన్నేం చేశాడో తెలియదుగాని, నన్ను పిలిచి ఒకటే వరసని పాఠం చెప్పాడు; అసలు నేసి మాట్లాడడానికి తావియ్య

కార్యేషు మంత్రి

కుండా. మొత్తానికి సారాంశం ఇది: మొదటిసారి కాబట్టి, ప్రాణాలు దక్కించుకున్నావు. ఇంకోసారిలా జరిగితే డొక్క చీరేస్తానని. అదలా ఉంటే, తను చుట్టలు, సిగరెట్లు కాలుస్తున్నట్టు తండ్రితో రిపోర్ట్ చేశానని ఇతగాడొచ్చి నామీద విరుచుకు పడ్డాడు......బలే ఉందోయ్, మొత్తానికి! ఏమైతేనేం కాని, ఇంకో నెలా పదిహేను రోజులు! ఆవిడ తిరిగొస్తుంది. అంతదాకా ఎలాగోలాగ తల కాపాడా వంటే బతికి బయటపడ్తాను. ఆ తర్వాత వెయ్యి జన్మలు వరసాగ్గా నీ కడుపున పుడ్తాను!"

తన సమస్యలన్నీ తీర్చిపారేస్తాడనుకున్న జయరాం మరో సమస్య చేర్చాడు. అసలు నాని బారినుంచి తనని కాపాడుకోలేక ఛస్తుంటే ఇతగాడు ఇందులోకే వచ్చి ఇరుక్కున్నాడు! ఇదేదో "హుష్ కాకి" అంటే ఎగిరిపోయే వ్యవహారంకాదు. ఎంతో మేధస్సు, అనుభవం వినియోగించాలి. రాధ నిందులో ఇరికించడం చాలా అవసరం.

"అరే జయరాం! ఎందుకైనా మంచిది. 'మిత్రరత్నాల' ని ఆయనతో ఏడవకు. నువ్వేదో గొప్పగా అనుకున్నా, నిన్ను వెంటనే నాలుగు తన్ని గెంటేయగలడు! ఆయనెదురుగ్గా నేను కనబడినా అసలెన్నడూ చూడనట్టు నడుచుకో." గోపాలం హితోపదేశం చేశాడు.

అన్నట్టుగా ఆదివారం దిగారు మంత్రిగారు. వెనకాల ఆయనకు కాబోయే అల్లుడు, ఇద్దరు ముగ్గురు గుమాస్తాలు, నలుగురయిదుగురు సేవకులు—అంతే సిబ్బంది.

మంత్రిగారి మకాంలానికి వెనకాల చిన్నమేడ పూర్తిగా ఇచ్చేసి, ఆయనకి మాత్రం తన గదిలోనే అన్ని యేర్పాట్లు చేశాడు మామయ్య.

మామూలు తతంగమంతా అయ్యాక ఉదయం తొమ్మిది గంటలవేళ గోపాలాన్ని రమ్మంటున్నారని పిలుపొచ్చింది.

గోపాలం వెళ్ళేసరికి, మంత్రిగారు, మామయ్య మతాల సమానత్వం, భాషా రాష్ట్రాలవల్ల నష్టం, కాంగో, నిరాయుధీకరణ మొదలైన జాతీయ, అంతర్జాతీయ విషయాలమీద ఏమేమిటో మాట్లాడు కుంటున్నారు. అవన్నీ గోపాలం తలమీద తాటిచెట్టుపైనుంచి పోతున్నాయి.

"ఇతనేనండి మా అల్లుడు. తండ్రి గడించి పెట్టింది వందేళ్ళకి సరిపడగా ఉంది. అందుకని ఎవడన్నా పుణ్యానికి నాలుగక్షరముక్కలు చెప్తానన్నా 'నాకు చదువెందుకని' ఎగ్గొట్టాడు. ఇప్పుడేదన్నా ఉద్యోగం చేసుకుని, నీ కాళ్ళమీద నువ్వు నిలబడ్డం నేర్చుకోరా' అంటే నాకు ఉద్యోగమెందుకంటాడు!" మామయ్య పరిచయం చేశాడు.

గోపాలం అంతటి ధీరుణ్ణి నేనే నన్నట్టు మందస్మిత వదనుడై నమస్కరించాడు.

"ఉద్యోగం పురుష లక్షణం అన్నారు నాయనా! గాంధీగారేమన్నారో తెలుసా! సోమరితనం అన్నది ఈ దేశంలో ఉన్నంతకాలం ఈ దేశానికి ముక్తి లేదన్నారు. ఆయన రాట్నం ఇచ్చిందందుకే. ప్రతి ఆడా, మగా—అంతా వయోభేదం లేకుండా ఏదో పని చేసి, ఈ సోమరితనాన్ని పారద్రోలాలి. అప్పుడే దేశానికి అభివృద్ధి, అభ్యుదయం .... ఈ నాడు చంద్రమండలానికి, యింకా పైకి రాకెట్లు, స్పుట్నిక్కులు పంపగలుగుతున్నారంటే ఎంచేతంటావు?" మంత్రిగారి ఉపన్యాసం నయాగరా జలపాతంలా సాగిపోతోంది.

గోపాలం నరకంలో శిక్ష అనుభవిస్తున్న వాడిలా, అలా చెవులు, గుడ్లు అప్పగించి కూర్చున్నాడు. కాసేపటికి మంత్రిగారు మామయ్యవైపు తిరిగి, మాట్లాడడం మొదలెట్టడంతో సంభాషణ బెర్లిన్‌గోడ, పగ్గైరాలమీదికి మళ్ళింది. గోపాలం నెమ్మదిగా 'హమ్మయ్య' అనుకుంటూ

వాళకుని తోటలో శరవ్యాసంగా నడవడం మొదు పెట్టాడు.

ఉన్నట్టుండి దభాల్న ఎవరో పెద్దశబ్దంతో మీదపడ్డం, తను వె(్రికేకకొకటిపెట్టి నేల కూలడం క్షణంలో జరిగాయి. దులుపుకుని లేస్తుంటే పకాలున నవ్వుతూ, వాని దూరంగా నిలబడ్డాడు.

"ఏం బావా! ఆ మునలాడికి నీకూ ముడేట్టే శిష్టుగా నాన్న .... పాపం! అక్కయ్య చెప్పిందిలే అంతా!"

"ఏడిశావు గాని, మరీ వెధవ మోట హాస్యాలు నువ్వూ! ఏమి(టా అలా మీదపడ్డం." గోపాలం మెత్తగా విసుక్కున్నాడు.

"నే నా చెట్టుమీంచి ఈ చెట్టుమీదికి తాడట్టుకుని జుమ్మని దూకడం (ప్రాక్టీసు చేస్తుంటే మధ్య నిన్నెవడు రమ్మన్నాడు."

"అది పోనీలే కాని, పాపేం చేస్తుందిరా, వాని!"

"అక్కయ్యనికూడా నీ దగ్గరికి రానీయకుండా చేశాడా నాన్న! అసలు వాన్నింత మరీ 'విలస'యి పోయాడేం, బావా!"

"ఆ ఏడుపేదో తర్వాత యుగళంగా ఏడుద్దాంలే కాని, అసలిప్పు డక్కయ్యెక్కడుందో చెప్పు."

"ఇంతపెద్ద హావేలీలో 'అప్టరాల్' ఓ అయిదడుగుల రెండంగుళాల మనిషి ఎక్కడుందంటే ఏం చెప్పను! అయినా నీ కీ కబుర్లన్నీ చేరెయ్య డానికి నేనేం నీ బ(్రోతు వనుకున్నావా!" వాని లెచ్చిపోయాడు.

గోపాలాని కేం తోచలేదు. కష్టాలన్నీ కలసి కట్టుగా వస్తాయంటారు; ఇదే కాబోలు!

ఆ సాయంకాలం.

మం(్రిగారి కాబోయే అల్లుడికి రమ్మీ అంటే ఎడతెగని మోజాటు. అతగాడి కాలక్షేపానికి ఇద్దరు గుమాస్తాలు, జయరాం ముక్కలు పంచు కూర్చున్నారు. ఈ అత్యాచారం కళ్లెదుట భరించ లేక, మామయ్య బయటెక్కడో వనుందని వంకబెట్టి వెళ్లిపోయాడు. అయినా, గోపాలానికి వాళ్లతో చేరడానికి దమ్ములు చాల్లేదు.

మం(్రిగారు పెద్దతోటలో విహారాని కెళ్లారు. మం(్రిగారు పూర్వా(శమంలో గొప్ప కవి, రసపిపాసి, కళారాధకుడు; (్రేమకథ లెన్నో రాసినవాడు. ఇప్పటికీ వికొద్ధిగానో రసప్పాదయుడు.

పెద్దతోట, మేడఉన్న చిన్నతోట వానుకుని వేరే పెద్ద కాంపౌండులోఉంది. నిమ్మ, బత్తాయి, దానిమ్మ, మామిడి, పనస వగైరా చెట్లెన్నో దాన్నిండా అడివిలాగున్నాయి. ఆతోటకంతకీ మధ్య ఓ పెద్ద మోట బావి. మోటబావిచుట్టూ రకరకాల పూల మొక్కలు. కొంచెం అవతలగా చిన్న బోమలాంటి గది. అందులో ఓ కోతిని పెంచుతున్నాడు మామయ్య; చాలా పొగరుబట్టిన కోతి. కనబడిన మనిషినల్లా పీకి పారేస్తుంది. ఆ (్రక్కన ఓ ఒంటిగది డాబా. ఆ డాబాపైకి క(్రమెట్లనిచ్చెనలాంటి దొకటుంది.

మం(్రిగారు విశాంతంకోసం, ఇంకెవర్నీ రానివ్వని ఒక్కరే అక్కడికివెళ్లి డాబామీద పేంసోఫాలో నీగిల బడి, మధురస్మృతుల్ని నెమరేసుకుంటున్నారు.

రమ్మీ జోరుగా సాగుతోంది. గోపాలం, మధ్య మధ్య వలపోలిస్తూ జయరాం ముక్కల్లోకి చూస్తు న్నాడు. ఇన్నాళ్లతర్వాత మళ్లీ ముక్కల్ని పట్టా డేమో జయరాం—ఇంక బయటి (్రపంచాన్నిమర్చి పోయి ఆడేస్తున్నాడు. రమ్మీలో దిగితే జయరాం పిడుగు నెత్తిమీదపడ్డా కదలడు, ముక్కల్ని వదలడు.

రాధ తలుపుచాటునుంచి గోపాలాన్ని రమ్మని సైగ చేసింది. ఆ మొగంలో ఏదో కొంపమునిగిందన్న ఆ(్రతం చూసి, తడబడి ఏం, ఏమిటంటూ ఇంగా రుగా అడుగుతూ వెళ్లాడు.

"మం(్రిగారు తోటలో ఒక్కరే ఉన్నారు. వానీ ఇప్పుడే అలా వెళ్లాడు. ఏం అఘాయిత్యం చేస్తాడో? మీ స్నేహితుణ్ణి కొంచెం జా(్రగత్తపడమనండి. లేకపోతే మీరైనా వెళ్ళండి"

గోపాలానికి వణుకు పట్టుకుంది. జయరాం చెవిలో రహస్యంగా పరిస్థితి వివరించబోయాడు. కాని, జయరాం బు(్రలో కేదీ జొరడంలేదు.

"పోనిద్దూ", "ఏడవనీ", "చావనీ", "డోంట్ కేర్", "హుష్, డిస్టర్బ్ చెయ్యకోయ్!" గోపాలం చెప్పిన విషయాలన్నిటికీ జయరాం అవే సమాధానాలు చెప్పాడు.

ఇంక చేసేదిలేక తనే బయల్దేరాడు గోపాలం. తోటలో కడుగుపెట్టేసరికి రకరకాల స్వరాలు వినబడుతున్నాయి. చెక్క భజనలా, రాక్ అండ్ రోల్ పాటలా, రేడియో జానపద గేయ (్రసారంలాగ రకరకాల ధ్వనుల్తో, శబ్దాల్తో, మేళవింపుల్తో, కేకలు, అరుపుల్లాంటివి వివిధ స్థాయిల్లో విన బడుతున్నాయి. ఏదో (్రాజెడి జరిగిందని పరు గెత్తాడు గోపాలం.

డాబామీద మం(్రిగారు వాల్ట్జు, ట్విస్ట్, కథా కళి వగైరాల మి(్రమాన్ని అభినయిస్తున్నారు పై ధ్యానులపాయింతో. మామయ్య ఇంతకాలం భక్తితో పెంచుకుంటున్న రామభక్త హనుమాన్ను ఆయనతో చెలగాటాలాడుతోంది. పక్కన దగ్గరగా వంగిన మామిడికొమ్మనుండి పెద్ద పెద్ద తేనెటీగలు లక్షలకి లక్షలు జుమ్మంటూ మం(్రిగార్ని చుట్టు ముట్టాయి. అంతా బీభత్సంగాఉంది.

డాబాకింద ఆయన కెదురుగ్గా నిలబడ్డ గోపాలానికి మం(్రిగారి గానం, నృత్యం చూసి నవ్వాగిందికాదు.

"చేసిందంతాచేసి, పళ్లికిలిస్తావేమోయ్! ఆ విద్య నెక్కడ దాచావో, తీసుకొచ్చిలా తగలెయ్యి!" మం(్రిగారు ఉ(్రగుడై ఉరిమారు.

చుట్టూ పరుగెత్తాడు గోపాలం. నిచ్చెన కన బడలేదు. ఇప్పుడే వస్తానుండండని ఇంటికొచ్చి నౌకర్ని మరో నిచ్చెనిచ్చి పంపేదాకా గతిలేకపోయింది.

* * *

"ఎలాగే పాపా! పాపం జయరాం ఉద్యోగం పోయి నట్టే! మామయ్య రాగానే, వాని చేసిన అల్లరంతా ఆయ నెలాగూ చెప్తాడు. జయరాం దెబ్బలు తగల కుండా తప్పించుకుంటే చాలు!......"

"ఆయనకేం ఫర్వాలేదు. ముందర మీ రిక్కా డ్నుంచి ఉడాయించండి. వాన్నొచ్చేలోపల."

"ఏం?"

"వాని ఆయనక్కనబడకుండాచేసి పారిపోయొ చ్చాడు. మీ రాయనెదటబడి నవ్వారు. ఆ అల్లరంతా మీరే చేశారనుకుంటున్నా రాయన."

"ఓరి బాబోయ్! అయితే, ఏం దారిప్పుడు!"

"ఎందుకంత ఇదయిపోతారు! దరి(్రదపు ఉద్యోగం పోగొట్టినందుకు కాస్తైనా కృతజ్ఞత చెప్పడం మానేసి! ......అంతా సిద్ధంగా ఉంచాను, ఇలా దొడ్డి దారిని వెళ్ళిపొండి."

"మరి నువ్వో!"

"ఈ సద్దంతా అణిగాక, నాన్నని కొంచెం శాంత పర్చి, వస్తాను"

గోపాలం హడావిడిగా రాధకి కృతజ్ఞతలా చెప్పాలో చెప్పేసి పారిపోయాడు. ★



జరుగుతాయి. ఈ "వేసాడి ఫరెన్సు" ప్రోస్టేట్ గ్రంధిని చీల్చేముందు దాని రెండు ప్రక్కల ఉన్న శుక్లపు తిత్తులనుంచి (సెమినల్ వేసికిల్స్) వచ్చే మరో నాళికతో (ఇదీ శుక్లపు తిత్తుల రెండువైపుల నుంచీ వస్తుంది) కలుస్తుంది. ఈ కలియికవల్లనే స్ఖలనమార్గం ఏర్పడుతుంది.

ఇక్కడ ఉన్న సెమినల్ వేసికిల్ అనే ఒక చిన్న గ్రంధి (గ్లాండ్) ఇంద్రియం రూపొన్నిపొందే ద్రవాన్ని కొంత ఉత్పత్తి చేస్తుంది. 12 మొదలు 22 వరకు ప్రోస్టాటిక్ నాళికలు మూత్రవాహక నాళికలోనికి విచ్చుకొని ఉంటాయి. ప్రోస్టేట్‌గ్రంధి వీనిని (మూత్రవాహికను) చుట్టి ఉన్నందువల్ల వీనిని "ప్రోస్టాటిక్ యురెత్రా" అంటారు.

ఇంద్రియం స్ఖలనమైనప్పుడల్లా, ప్రకృతిసిద్ధమైన ఏర్పాటువల్ల మూత్రకోశానికి, మూత్రనాళికకు ఉన్నమార్గం మూసుకుపోతుంది. ఇంద్రియంలో శుక్లకణాలు ఉంటాయి. అంతేకాదు. వీర్యద్రవం, ప్రోస్టేటిక్ ద్రవం కూడా ఉంటాయి. ఇంద్రియంలో ఎక్కువభాగం ఈ ద్రవమే ఉంటుంది. కనుక ఏదో ఒక పద్ధతిద్వారా శుక్లకణాలు ఉత్పత్తి కాకుండా చేసినా, లేదా యురెత్రాలోనికి అవి చేరకుండా చేసినా, సంభోగ సమయంలో శుక్లరహితమైన వీర్యద్రవం మాత్రమే స్ఖలనం చెందుతుంది. శుక్లయుక్తమైన వీర్యస్ఖలనంవల్ల ఎలాంటి ఆనందం, అనుభవం కలుగుతుందో, శుక్లరహితమైన వీర్యస్ఖలనంవల్ల కూడా అలాంటి ఆనందం, అనుభవం కలుగుతాయి. స్త్రీ, పురుష సంపర్కంవల్ల వచ్చేవి (1) సంతానోత్పత్తి, (2) రతిసౌఖ్యం. పురుషులకు శస్త్ర చికిత్స (వేసెక్టమి) వల్ల మొదటి ఫలితం (అంటే సంతానోత్పత్తి) ఆగిపోయి, రెండవ ఫలితం (అంటే రతిసౌఖ్యం) నిలిచి ఉంటుంది. అందువల్ల ఈ శస్త్రచికిత్సలో జరిగే పని ఒక్కటే. అదేమంటే, "వేసాడిఫరెన్సు" నుంచి శుక్లకణాలను ప్రవహించకుండా చేయడం.

ఈ "వేసాడిఫరెన్సు" అనేది ట్వయిన్‌దారంలాగా మందంగాను, చేతితో తాకి తెలుసుకునేందుకు వీలుగాను ఉంటుంది. కనుకనే పురుషులకు గజ్జలలో రెండువైపులా దీనిని కత్తిరించివేయడం మాత్రమే సంతాన నిరోధానికి మార్గం. ఇదే ఉత్తమమైన మార్గం.

ఇదే పద్ధతిని స్త్రీలకు కూడా చేయవచ్చు. అయితే ఇక్కడ శోణిత వాహికలకు (ఫెలోపియల్ ట్యూబులు) శస్త్రచికిత్స చేయవలసి ఉన్నది. పిండ నిర్మాణానికి మూలమైన శోణితకణాలు వీనిగుండా ప్రవహించి, గర్భకోశాన్ని చేరతాయి. ఈ వాహికలు గర్భకోశంవరకు వ్యాపించి ఉంటాయి. కనక ఈ వాహికలను విడగొట్టడం ద్వారా శోణితకణాలు ఈ వాహికలలో ప్రవేశించకుండా చేసినట్లయితే గర్భోత్పత్తి జరగదు.

స్త్రీలు బాలింతలుగ ఉన్నప్పుడు ఈ చికిత్స సులభంగా చేయవచ్చు. ప్రసవానంతరం మూడు

వేసక్టమీని గురించిన ఆధారంలేని అపోహాలు

20 వ పేజీ తరువాయి

రోజులకు ఈ చికిత్స చేయాలి. ఎందుచేతనంటే అప్పుడు స్త్రీల గర్భకోశం విస్తరించివుండి, శస్త్రచికిత్సకు వీలుగా ఉంటుంది. ఆ తర్వాత అయితే గర్భకోశం ముడుచుకుపోయి, మామూలుస్థితికివచ్చి, చికిత్స చేయవలసిన ప్రాంతం అందుబాటులో ఉండదు.

ఈ విధంగా సంతాన నిరోధానికిగాను స్త్రీ, పురుషులు చేయించుకోగల శస్త్ర చికిత్సలలో ఇవి రెండూ ఖచ్చితంగా పనిచేసే చికిత్సలు. వీనిని పురుషులకు అయితే, వేసెక్టమీ అని, స్త్రీలకు అయితే స్టెరిలైజేషన్ అని అంటారు. ఇందులో వేసెక్టమీకంటె స్టెరిలైజేషన్ కష్టమైనది. ప్రమాదభూయిష్టమైనది. దీనికి కారణం స్టెరిలైజేషన్ అనేది పెద్ద ఆపరేషన్. ఉదరాన్ని చీల్చి, ఈపని చేయవలసి ఉంటుంది. ఇందులో ప్రాణాపాయకరమైన వ్యాధి సంభవించే అవకాశం కూడా ఉంది. అంతేకాదు. పొత్తికడుపుమీద పెద్ద మచ్చ కూడా ఏర్పడుతుంది. చికిత్స జరిగిన తర్వాత పది రోజులవరకు ఆసుపత్రిలో వుండితీరాలి. కనకనే వేసెక్టమీతో పోలిస్తే, స్టెరిలైజేషన్ పెద్ద రకం ఆపరేషన్ అని చెప్పకతప్పదు.

పోతే వేసెక్టమీలో అలాంటి ప్రమాదాలులేవు కాని, ఇది చేయించుకున్నవారు ఒక సంగతి గమనించాలి. అది చాలా ముఖ్యమైన విషయం. "వేసాడిఫరెన్సు" చీలిన ప్రాంతాన్నిదాటి, వీర్యవాహికలో ఇదివరకే చేరివున్న శుక్లకణాలు, మరొక స్ఖలనం జరిగేవరకు అక్కడే ఉండిపోవడం సంభవం. అవి రెండు మూడు నెలలవరకు సజీవంగా ఉంటాయి. అందువల్లనే పురుషులు వేసెక్టమీ ఆపరేషన్ చేయించుకున్నతర్వాత సంభోగించినప్పుడు స్త్రీలు గర్భధారణ చేయడం పరిపాటి. అయితే ఈ ప్రమాదం ఒకటి, రెండుసార్లు సంభోగం చేయడంవరకు మాత్రమే పరిమితమై ఉంటుంది. అందువల్ల వ్యాసెక్టమీ చేయించుకున్న మగవారికి ఈ విషయాన్ని, వారికి శస్త్రచికిత్సచేసే డాక్టర్లు ముందుగా స్పష్టంగా తెలియజేయాలి. లేకపోతే అలాంటివారి సంసారాల్లో అనుమానాలు కలిగే ప్రమాదం ఏర్పడుతుంది. ఈ సందర్భంలోనే ఈ చికిత్స చేయించుకున్న మగవారికి మరొక సలహా కూడా ఇవ్వవలసివుంది. చికిత్స చేయించుకున్నతర్వాత సంభోగవాంఛ కలవారు, స్త్రీ ఋతుకాలంలో అనువైన సమయాలలోనే సంభోగించడం మంచిది. తొందరపాటుకలవారు, మొదటి రెండు, మూడు సంభోగకాలాల్లో గర్భనిరోధక సాధనాలు వినియోగించుకోవాలని చెప్పాలి. ఎందుచేతనంటే, స్త్రీలలో ఋతుకాలమంటే, శోణిత కణాలు పక్వదశలోఉండే సమయం. కనక శోణిత కణాలు పక్వం చెందని, లేదా పక్వంచెంది నిర్వీర్యమైపోయిన దశలో సంభోగించడం మంచిది. అప్పుడు పురుషుని శుక్లకణాలు స్త్రీ గర్భకోశాన్ని చేరినా పిండోత్పత్తికి దారితీయవు. దీనినే అనువైనకాలము అంటారు. ఆ కాలంలోనే సంభోగించడం శ్రేయస్కరం.

గర్భోత్పత్తి అనేది శుక్ల, శోణిత కణాలు రెండూ సంయోగమైనప్పుడు సంభవిస్తుంది. కనుక కుటుంబ నియంత్రణకుగాను భార్యాభర్తలలో ఒకరు శస్త్రచికిత్స చేయించుకుంటే సరిపోతుంది. స్త్రీ ఆరోగ్యం బాగుండకపోయినా, క్షయ మొదలైన దీర్ఘ వ్యాధులతో ఆమె తీసుకుంటున్నా, దీర్ఘకాల గర్భధారణంవల్ల తల్లి ప్రాణానికి అపాయస్థితి ఏర్పడుతున్నా, భార్యకు ఈ శస్త్ర చికిత్స జరగడం మంచిది. అలాగే పురుషులలో కూడా ఆరోగ్య కారణాలవల్ల శస్త్రచికిత్స శ్రేయస్కరం. ఎందుచేతనంటే అతనివల్ల రోగగ్రస్తమైన సంతానం పుడుతుంది. వేసెక్టమీ జరిగినప్పుడు ఇది నివారించబడుతుంది. అదీకాక, తండ్రుల ద్వారా పిల్లలకు సంక్రమించే వ్యాధులు చాలా ఉన్నాయి. ఉదాహరణకు, రెటినైటిస్ పిగ్మెంటోజా, హన్‌టింగ్‌టన్స్‌కోరియా, హెమోఫైలియా మొదలైన వ్యాధులు ఈ తెగకు చెందుతాయి. కనకనే ఈ వ్యాధిగ్రస్తులైన తండ్రులు విధిగా వ్యాసెక్టమీ చేయించుకోవాలి.

కొన్ని అపకారాలు

కుటుంబ నియంత్రణకోసం జరిగే ఇలాంటి చికిత్సలవల్ల కొన్ని రకాల అపకారాలు కూడా సంభవిస్తున్నాయి. అందులో కొన్నింటిని వివరిస్తాను.

1 అవినీతి:— నేను ఇంతవరకు దాదాపు వెయ్యికిపైగా వ్యాసెక్టమీ ఆపరేషనులు చేశాను. అందువల్ల ఈ విషయం అనుభవపూర్వకంగా చెబుతున్నాను. ఇరవై — పాతిక సంవత్సరాలమధ్య వయస్సు ఉన్న పడుచువాళ్ళు నానా అబద్ధాలు చెప్పి, వ్యాసెక్టమీ చేయించు కుంటారు. తర్వాత పట్టి తిరుగుబోతులవుతారు. అందువల్ల సంసారాల్లో కలతలు పుడుతున్నాయి. ఇటువంటివారిని మనస్తత్వవేత్తల దగ్గరికి పంపించి, వారి బుద్ధి మళ్లేటట్టు చేయవలసి ఉంటుంది.


ఇక సంతాన నిరోధ కార్యక్రమం కొనసాగుతున్న కొద్దీ, అవినీతి, విడాకులు, దావాలు మొదలైనవి పెరిగి, కుటుంబ జీవనంలో అవ్యవస్థ ఏర్పడడం సంభవం. ఇటువంటి సమస్యలు ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాలి.


2 పునఃసంతానప్రాప్తి:— ఒకసారి పురుషుడు శస్త్ర చికిత్స చేయించుకున్నతర్వాత, మళ్లీ సంతాన ప్రాప్తిని అతను పొందాలంటే మరొక పెద్ద శస్త్రచికిత్స చేయవలసి ఉంటుంది. ఆ శస్త్రచికిత్స చాలవరకు జయప్రదంగా చేయవచ్చుకాని, అందువల్ల అంతా అనుకున్నట్టు జరుగుతుందనుకోడానికి వీలులేదు. ఇది వేసెక్టమీ అంత తేలికైన శస్త్ర చికిత్స




వేసెక్టమీ ఆపరేషన్ చేసేపద్ధతి










వాస్‌ను మడచి, ముడివేసి, ముడిపైన భాగాన్ని కత్తిరిస్తున్నప్పుడు కనపడే వాస్. 5



కాదు. అందువల్లనే అంత ఫలితం కూడా కనిపించదు. ఈ కారణంచేతనే స్త్రీలకుగాని, పురుషులకుగాని సంతాన నిరోధ చికిత్స చేసేముందు ఈ విషయాన్ని గురించి వారు జాగ్రత్తగాను, సుదీర్ఘంగాను ఆలోచించుకోవలసి ఉంటుంది. అందుకనే ప్రభుత్వంవారు కూడా ముచ్చటగా ముగ్గురు పిల్లలు పుట్టిన తర్వాతనే శస్త్ర చికిత్స చేయించుకొనడం ఉత్తమం అంటున్నారు. ఇది బాగానేఉంది. నా దగ్గర చికిత్స పొందిన చాలామంది తల్లిదండ్రులు కూడా ఈ ఆలోచన బాగానే ఉందన్నారు. కాని, పుట్టిఉన్న ముగ్గురు పిల్లలు బ్రతికి బట్టకడతారనే నమ్మకం ఎక్కడ? నా అనుభవంలో రెండు కేసులు ఉన్నాయి. వారికి నేను చికిత్స చేశాను. కాని, ఆ తర్వాత వారి సంతానం పూర్తిగా గతించిపోయింది. ఆ తల్లిదండ్రులు నా దగ్గరకువచ్చి, ఒకే ఒక శిశువుఅయినా కలిగేమార్గం ఏదైనావుంటే చెప్పమని ప్రాధేయపడ్డారు. ఇది హృదయ విదారకమైన సన్నివేశం. కనుకనే సంతాన నిరోధ శస్త్ర చికిత్స చేయించుకొనేవారు తిరిగి ఆపరేషన్‌ద్వారా సంతానప్రాప్తి పొందవలసే సందర్భంలో ఇవన్నీ గుర్తుంచుకోవాలి.

3. సాంకేతిక సమస్యలు:—ఈ శస్త్ర చికిత్స చేయడంలో సాంకేతికంగా పడవలసిన జాగ్రత్తలు కొన్ని ఉన్నాయి. ఈ చికిత్స చేసేటప్పుడు "వేస్"అనే నాళికను రక్షించుకోవలసి ఉంటుంది. పురుషాండాలకు రక్తాన్నిచేర్చి, బలాన్ని చేకూర్చేసాధనం ఈ వేస్ నాళిక. దీనికి అపాయం జరిగి, రక్తం సరిగా సప్లయి కానప్పుడు పురుషాండానికి ప్రమాదం సంభవిస్తుంది. రక్తం అందక, అది శుష్కిస్తుంది. టెస్టోసెరాన్ అనే ద్రవాన్ని ఉత్పత్తిచేసే గ్రంథులు నాశనమైపోతాయి. అప్పుడు పురుషునికి సంభోగ సుఖం ఉండదు. ఇలాంటి కేసులు కూడా కొన్ని వచ్చాయి. దీనికి మానసిక పరిస్థితులు కారణమని కొందరు వాదిస్తారు. కాని, వారితో నేనెంతమాత్రం ఏకీభవించను.

శస్త్ర చికిత్స చేయడంలో వేస్ నాళికకు, పురుషాండాలకు అనుబంధం కల్పించే రక్త వాహికలను విచ్ఛిన్నం చేసినట్లయితే, పురుషాండాలకు రక్తం అందదు. దానితో సంభోగసుఖం నిలబెట్టడానికిగాను శస్త్ర చికిత్సద్వారా చేసే ప్రయత్నమంతా వృథా అయిపోతుంది. ఏ శస్త్ర చికిత్సకుడైనా ఇలాంటి తప్పు చేయవచ్చు. దానిని బయటపెట్టకపోవచ్చు. కాని, శస్త్ర చికిత్స చేయించుకున్న పురుషుడు స్త్రీలో పూర్వసుఖాన్ని అనుభవించలేకపోతున్నామని తప్పక తెలుసుకుంటాడు. పరమదుఃఖితుడై పోతాడు. ఇందువల్ల షండత ప్రాప్తించినట్టు భార్యాభర్తలు గ్రహిస్తారు. ఇలా వైద్యునిలోపంవల్ల చికిత్స పూర్తిగా పాడై, స్త్రీ, పురుషులకు ఎన్నోసమస్యలను తెచ్చిపెట్టడం కూడా కద్దు. అందువల్లనే ఈ వైద్యం చేస్తున్నవారికి నే నొక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. చికిత్స చేసేటప్పుడు చిత్తశుద్ధితో చేయండి. ఎన్ని జాగ్రత్తలు

వేసక్టమీని గురించిన ఆధారంలేని అపోహలు

అవసరమో అన్ని జాగ్రత్తలు తీసుకోండి. చికిత్స పొందుతున్నవాడు మీ సొంత సోదరుడు అనుకొని చికిత్సచేయండి. అలా చేసినప్పుడే సంతాన నిరోధానికి, తద్వారా జనాభా అభివృద్ధిని అరికట్టడానికి మనం చేసుకున్న జాతీయప్రణాళిక జయప్రదమౌతుంది.

సంతాన నిరోధానికిగాను స్త్రీలకు జరిగే శస్త్ర చికిత్సలలో ఇలాంటి ఇబ్బందులు లేవు. అజాగ్రత్తగా చికిత్స చేసినప్పుడు పురుషులకు మాత్రమే షండత వస్తుంది. అటువంటి సందర్భాలలో, ఆ పరిస్థితికి గురైనవ్యక్తిని "టెస్టోస్టెరోన్" ఇంజక్షన్లు తీసుకోవాలని సలహా ఇవ్వాలి. ఇది కూడా వ్యయ ప్రయాసలతో కూడిన పనే అని చెప్పక తప్పదు.

పురుషునికి శస్త్రచికిత్స చేసినప్పుడు, ఒక్కొక్కప్పుడు అది విఫలం అవుతూ ఉందంటే, అందుకు కారణం "వాస్"ను సరిగ్గా గుర్తించకపోవడం జరిగిన దన్నమాట. అటువంటి అనుమానం వచ్చినప్పుడు పాథాలజిస్టును సంప్రతించడం మంచిది.

"వాస్" ను గుర్తించడానికి ఈ క్రింది విషయాలను బాగా గమనించాలి.

1. వృషణకోశాన్ని తడిమి చూచినప్పుడు, ఈ వాస్ అనేది ముతక దారంలాగా చేతికి తగులుతుంది.

"వాస్"ను కత్తిరించినప్పుడు, కత్తిరించిన చివళ్ల ద్వారా వాస్ పడునుగాఉన్న ఇంద్రియకణం మెరుస్తూ కనిపిస్తుంది. వాస్‌యొక్క ప్రవాహమార్గం (లూమెన్) కనిపించదు. ఎందుచేతనంటే దాని అంచులు చిన్న చిన్న మాంసపు పీచులతోను, రబ్బరువంటి పీచులతోను నిండిఉంటాయి. అందువలన "వాస్" యొక్క ప్రవాహమార్గం ఎప్పుడూ కనిపించకుండానే ఉంటుంది. నే నింతవరకు ఎప్పుడూ "వాస్" పడుమనరంధ్రము పడడం నా అనుభవంలో ఎప్పుడూ చూడలేదు. అలా కనిపించినట్టయితే, లింప్ ద్రవము (శరీరంలోఉండే ఒక రకమైన పచ్చని ద్రవం. ఎర్రకణములు లేని పల్చని రక్తంగా దీనిని భావించవచ్చు. ఇది లింఫాటిక్ నాళముల ద్వారా రక్తంలో ప్రవేశిస్తుంది.) తీసుకువచ్చే నాళికనో, లేక రక్తవాహికనో కత్తిరించారని అర్థం.

సంతాన నిరోధ చికిత్సను ఆడవారు చేయించుకోవడం మంచిదా, మొగవారు చేయించుకోవడం మంచిదా అని కొందరు తటపటాయిస్తూ ఉంటారు. అందుకు మా సలహా ఇది. మగవారు వేసెక్టమీ చేయించుకోవడం మంచిది. ఈ చికిత్స చాలా తేలిక అయింది. చికిత్స చేయించుకున్న వెంటనే ఇంటికి వెళ్ళవచ్చు. తేలిక పనులు కూడా చేసుకుంటూ ఉండవచ్చు. శస్త్రచికిత్స సరిగ్గా జరిగింది లేనిదీ ఇంద్రియ ద్రవంలో వీర్యకణాలు పూర్తిగా లేకుండా పోవడం మీద ఆధారపడి ఉంటుంది. సరైన కేసులను తీసుకుంటే, చికిత్సలో ఎటువంటి కష్టమూ ఉండదు.

పురుషునికి శస్త్ర చికిత్స జరిగిన తర్వాత ఒకటి రెండు రోజులపాటు పూర్వంకంటె ఎక్కువ ఉత్సాహంతో స్త్రీ సంపర్కం నెరపాలనే కోరిక కలిగినట్లు చికిత్స పొందినవారిలో కొంతమంది నాకు చెప్పారు. ఇందుకు శాస్త్ర దృష్ట్యా సాక్ష్యమేమీ లేదు. కాని ఇందుకు కారణమేమిటో, నాకు తెలిసింది చెబుతాను. చికిత్స జరిగిన తర్వాత పురుషాండాలు ఇరుక్కున్నట్లవుతాయి. శుక్లకణాలు నిరోధించడమేకాక, అంతకుముందే ఉత్పత్తి అయిన టెస్టోస్టెరోన్ ఇప్పుడు మరీ అధికంగా విడుదల అవుతుంది. అందువల్లనే ఈ కోర్కె కలుగుతుంది.

ఇంకా కొంతమంది తాము చికిత్స చేయించుకున్న తర్వాత లావెక్కినామని, బరువు ఎక్కినామని అంటారు. మరికొందరు తాము తొందరగా అలసిపోతున్నామంటారు. కాని నావద్ద చికిత్స పొందినవారెవరూ ఇటువంటి మాట అనలేదు. వారికి చికిత్స చేసిన వైద్యులు తగినంతగా జాగ్రత్త పడలేదని చెప్పవలసి ఉంటుంది. చికిత్సా విధానంవల్ల పురుషాండాలకు రక్తం అందకపోవడమనేది, అండాలు శుష్కించి పోవడమనేది సంభవించి ఉంటుంది. అంటే చికిత్సకుని పొరపాటువల్ల అండక్షీణత ఏర్పడి ఇలాంటి పరిణామాలను తెచ్చిపెడుతుంది.

చికిత్సవల్ల లాభాలు

కొంతమందికి మత సంబంధమైన భావాలవల్ల ఈ చికిత్స పరమ అసహజంగా కనిపిస్తుంది. ఇది ప్రకృతికి విరుద్ధమని వారి అభిప్రాయం.

కనుకనే ఈ చికిత్సవల్ల కలిగే లాభాలు ఏమిటో ఇప్పుడు చెప్పుకుందాము. ఈ చికిత్సవల్ల స్త్రీ పురుష సంపర్కానికి ఏవిధమైన అంతరాయము కలగదు. ఒక్క గర్భధారణ విషయంలో మినహా సంభోగ సుఖం ఉంటుంది. ఈ చికిత్సకు కాగల ఖర్చులను ప్రభుత్వం భరిస్తుంది గనుక ఖర్చులు భరించలేని స్థితి అనేది లేదు. దీనివల్ల దేశ ఆహార సమస్యను పరిష్కరించవచ్చు. అనంతమైన వ్యయంతో విదేశాలనుంచి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవలసిన స్థితి తప్పుతుంది. భిక్షాటనం పాపంతో సమానం కదా! అటువంటప్పుడు దేశంలోఉన్న అశేష జనానికి ఆహారం సమకూర్చే నిమిత్తం మన ప్రభుత్వం, మన నాయకులు ఇతర దేశాలను ప్రాధేయపడేటట్టు చేయడంకంటె, సంతాన నిరోధం ద్వారా జనాభా పెరుగుదలను అరికట్టి కుటుంబ జీవనానికి సంబంధించిన సర్వ సుఖాలను మనం ఎందుకు పొందకూడదు ?

పురుషులకు వేసెక్టమీవల్ల కలిగే నష్టమేమీ లేదు. ఇందులో ఉన్న త్యాగం కూడా బహు అల్పమైనది. మన దేశంవంక, మన జనాభావంక చూస్తే ఇది ఉత్తమమైన మార్గంగా కనిపిస్తుంది. ★

బాలయ్య

10-వ పేజీ తరువాయి

తెల్లారేసరికల్లా నిన్ను హీరోను చేస్తాను" అన్నాడు కృష్ణమూర్తి అదే ధోరణిలో.

"ఇది కేల్వాకా—గిండీనా ?" అన్నాడు బాలయ్య చిరాగ్గా.

"ఏండీ ! .... లేదు బాలయ్యా—నీవు హీరోగా అద్భుతంగా ఉంటావు."

"చాలు ఊరుకో. ఎవరన్నా విన్నారంటే మనిద్దరికీ కూడా పిచ్చే నంటారు—" అని బాలయ్య చరచరా వెళ్లిపోయాడు.

కృష్ణమూర్తి ఈ వ్యవహారాన్ని అంత తేలిగ్గా పోనివ్వలేదు. అతనికి కొన్ని సినిమా స్టూడియోలతోనూ, కొందరు సినిమా వ్యక్తులతోనూ పరిచయం ఉన్నది. దాంతో అతను బాలయ్య గురించి అక్కడా అక్కడా చెప్పాడు. బాలయ్య వొద్దంటున్నా వినక—అతనికి మేకప్ వేయించి 'స్టిల్స్' తీయించాడు. మరో నాలుగు రోజుల్లో ఆ 'స్టిల్స్' దర్శక నిర్మాత ప్రసాద్‌గారి టేబిలుమీద కనిపించాయి.

* * *

అసలు చిత్రమేమిటంటే—చిత్రాల్లో వేషాల కోసం తెగ తిరిగేవాళ్లు ఉంటారు. సినిమాల్లో కనీసం చిన్న వేషమయినా వేదామనే కోరిక గల వాళ్లు ఉంటారు. వీళ్లకు వేషాలు దొరుకుతాయో లేదో కూడా ఎవరూ చెప్పలేరు. సాధారణంగా జరిగే తంతు ఏమిటంటే—వాళ్లకు వాళ్లే చిత్రాల్లోకి రావాలని ప్రయత్నిస్తారు. కాని—బాలయ్యలో మాత్రం ఇది అడ్డంతిరిగి కనిపిస్తుంది. ఆ ఉత్సాహమూ, కోరికా ఏమాత్రంలేని బాలయ్యను ఆ 'సినిమాఛాన్సు' ఎక్కడో వెన్నంటి ఉన్నదన్నమాట ! ......

* * *

బాలయ్య గుంటూరు తాలూకా చావపాడు గ్రామంలో 9—4—1930 వ తేదీన జన్మించాడు. వాళ్లకు ఆ ఊళ్లో వ్యవసాయం ఉన్నది. అతని సోదరులు, తల్లిదండ్రులూ ఇప్పటికీ అక్కడే ఉండి వ్యవసాయం చూసుకుంటున్నారు. ఆ గ్రామములో కనీసం వీధి—బడైనా లేదు. అందుకని బాలయ్య చదువు—ఆ ప్రక్క గ్రామంలో సాగింది. అక్కడ అతను రెండోఫారం స్థాయి వరకూ చదువుకొని, 1942 వ సంవత్సరంలో గుంటూరు హిందూ కాలేజి హైస్కూల్లో మూడోఫారంలో చేరి—అక్కడే స్కూలుఫైనలులో ఉత్తీర్ణుడయ్యాడు. అంతవరకూ బాలయ్యకు తన చదువేదో తనేదో తప్ప—నాటకాలు వెయ్యటంగాని, ఇతర కార్యకలాపాల్లో పాల్గొనటంగాని, వాటిలో ఉత్సాహం చూపించటంగాని చెయ్యనేలేదు.

గుంటూరులాంటి మహాపట్నంలో ఉంటూ అతను సంవత్సరానికి నాలుగు, ఐదు సినిమాలు చూసేవాడంటే ఎవరికయినా ఆశ్చర్యం వేస్తుంది. స్కూలు ఫైనలులో ఉత్తీర్ణుడయిన తర్వాత, బాలయ్య మద్రాసులోని లయోలా కాలేజీలో 'ఇంటర్' లో చేరాడు. ఈ చేరటం కేవలం మార్కుకోసమూ, 'స్టాండర్డ్' కోసమూ, లోకజ్ఞానం కోసమూనూ.



మహేంద్రా పిక్చర్సు వారి "కృష్ణప్రేమ" లో బాలయ్య, గిరిజ.

ఇంటర్‌లో మొదటి తరగతిలో ఉత్తీర్ణుడయాక—బాలయ్యకు మెడికల్ కాలేజీలోనూ, ఇంజినీరింగు కాలేజీలోనూ సీట్లు వచ్చాయి. ఒతే అతను 'ఇంజనీరింగ్' మీద అభిలాష ఉన్నవాడవటంవల్ల—ఇంజనీరింగ్ కాలేజీలో చేరాడు. అప్పుడే—అక్కడే—నాటకంలో ప్రథమంగా నటించటమూ, అవీ జరిగాయి.

దర్శక నిర్మాత శ్రీ ప్రసాద్‌గారి దగ్గర్నుంచి బాలయ్యకు ఉత్తరం వచ్చింది—'ఇంటర్వ్యూ'కు రమ్మని. ఈ ఉత్తరం చూచి బాలయ్య పొంగిపోలేదుగాని—కృష్ణమూర్తిమాత్రం పాలు పొంగినట్టు పొంగిపోయి "చూశావా—నా ప్రజ్ఞ" అన్నట్టు చూశాడు. ఇదంతా ఎందుకు జరుగుతున్నదో బాలయ్యకు అసలు అర్థం కాలేదు. ఐనా కృష్ణమూర్తి తోసినట్టుగానే అతను వెళ్ళి ప్రసాద్‌గారిని కలుసుకున్నాడు. ఆయన బాలయ్యను పరిశీలించి, "అవసరం వచ్చినప్పుడు



కళాప్రపూర్ణ వారి "ఇరుగుపొరుగు"లో రామారావు, కృష్ణకుమారి, బాలయ్య.

నేను కబురు చేస్తాను. నీవు బాగా నాటకాలు వేస్తూ ఉండు. ఎప్పుడేనామాత్రం నన్ను చూస్తూ ఉండు" అన్నారు. సరేనని బాలయ్య వెళ్ళిపోయినాడు.

కాలేజిలో 'పరివర్తన' నాటకం ఆడటానికి నిశ్చయించుకున్నారు. ఈ నాటకం బాగుండాలని—

బాలయ్య

బాగుండాలంటే ఎవరైనా అనుభవజ్ఞుడు దగ్గరుండి నడిపించాలని విద్యార్థులంతా అభిప్రాయపడి—తాపీ చాణక్యను ఆహ్వానించారు—నాటకాన్ని డైరక్టు చెయ్యమని. అప్పుడు చాణక్య 'పల్లెటూరిపిల్ల' చిత్రానికి సహాయ దర్శకునిగా పని చేస్తున్నారు. చాణక్య అంగీకరించి నాటకాన్ని డైరెక్టు చేశారు. అప్పుడే చాణక్యకూ, బాలయ్యకూ పరిచయం ఏర్పడింది. బాలయ్యలో 'స్పార్క్' ఉన్న సంగతి చాణక్యకు అప్పుడే అవగతమైంది. ఆయన కూడా బాలయ్యను నాటకాలు వెయ్యమని ప్రోత్సహించారు. తనకు ఇష్టం లేకపోయినా, ఇంతమంది తనను ప్రోత్సహిస్తూ ఉంటే తను ఎట్లా కాదనగలడు? తనలో అంతర్గతంగా ఉన్న ఆ కళామూర్తి తనకు కనిపించకపోయినా—ఇతరులకు కనిపిస్తున్నది! సరేనని బాలయ్య ఉత్సాహం తెచ్చుకున్నాడు. నాటకాల్లో బాగా నటించాలని, నటనలో బాగా కృషి చెయ్యాలని నిశ్చయించుకున్నాడు.

రెండో సంవత్సరంలో కాలేజివాళ్ళు 'ప్రగతి' వేశారు. ఇది కూడా చాణక్యే నడిపారు. తర్వాత రెండు సంవత్సరాల్లోనూ కూడా బాలయ్య నాటకాల్లో పాల్గొన్నాడు—'భేష్' అని పదిమందిచేతా అనిపించుకున్నాడు.

1952 లో బాలయ్య బి. ఇ. డిగ్రీ తీసుకున్నాడు. ఆ సందర్భంలో మద్రాసు వచ్చినప్పుడు ఎట్లాగూ ఇక్కడినుంచి వెళ్ళిపోతున్నానుగదా అని—ప్రసాద్ గారిని కలుసుకున్నాడు. అప్పుడాయన నిర్మాణ ప్రయత్నంలో లేరు. అందుకని—అవసరం వచ్చినప్పుడు పిలిపిస్తానని చెప్పారు.

1953 లో బాలయ్య ఉద్యోగంలో ప్రవేశించాడు. అది బ్రాడ్వేలోని సెంట్రల్ పాలిటెక్నిక్‌లో—మెకానికల్ ఇంజనీరింగ్‌లో అసిస్టెంట్ లెక్చరరు ఉద్యోగం! బాలయ్య ఈ ఉద్యోగం ఎనిమిది నెలలపాటు చేశాడు. అప్పుడతనికి మరో అవకాశం కూడా వచ్చింది. అతను ఎయిర్ ఫోర్సులో పైలట్ ఆఫీసరుగా సెలక్టు ఐనాడు. ఈ ఉద్యోగంఅంటే బంధువులు అందరికీ భయం వేసింది. ఎవరూ దానికి ఇష్టపడలేదు—బాలయ్య కూడా మానుకున్నాడు.

సెంట్రల్ పాలిటెక్నిక్‌నుంచి బాలయ్య కాకినాడ పాలిటెక్నిక్‌కు మారాడు. అక్కడ అతను రెండు సంవత్సరాలు లెక్చరరుగా ఉద్యోగం చేశాడు. అప్పుడే అతనికి వివాహం ఐంది!

ఈ ఉద్యోగాల్లో బాలయ్యకు తృప్తి కనిపించలేదు. అతనికి స్వతంత్రంగా పని చెయ్యాలని బుద్ధి పుట్టి—తానే స్వంతంగా ఒక వర్క్‌షాపు పెట్టుకుని నడుపుకుందామనుకున్నాడు. అనుకున్నవెంటనే ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేశాడు. వర్క్‌షాపు నడపటానికి కొంత అనుభవం అవసరం ఉన్నది గనక—అతను మద్రాసు సుందరం మోటార్సులో చేరాడు. ఆ రోజుల్లోనే ప్రసాద్‌గారు బాలయ్యను పిలిచి "మూవీ—టెస్ట్" జరిపారు. ఈ టెస్ట్ ఫలితాలు బాగున్నాయని బాలయ్య విని—సంతోషించాడు. నటన విషయంలో ప్రథమంగా సరైన సంతోషాన్ని పొందటం బాలయ్యకు ఇదే మొదటిసారి!

తను ఆశిస్తున్నట్టు కాక—తన జీవితం ఈ నటమార్గంలోంచి ప్రయాణం చేస్తుందా అనే ఆలోచన కూడా బాలయ్యకు కలిగింది. ఏమో—రాత ఎట్లాఉందో, అట్లా జరగాల్సిందేగద—అని సర్దిచెప్పుకున్నాడు. బాలయ్యకు 'చిత్రయోగం' ఉన్నది. ఆ సంగతి అతనికిగాని, ఇంకెవరికిగాని తెలియదు—




భాస్కర్ ప్రొడక్షన్స్ వారి "మోహినీ రుక్మాంగద"లో బాలయ్య, జమున.

ఆ యోగానికి తప్ప! అందుకనే అది బాలయ్యకు తెలియకుండా అతనిలో ప్రవేశించింది—సమయం వచ్చినప్పుడు రంగంలో దూకవచ్చునని!

ప్రసాద్‌గారు తీసిన మూవీ—టెస్ట్‌ను ప్రతిభా నిర్మాత కృష్ణమూర్తి చూశారు. అప్పుడాయన 'దొంగలున్నారు జాగ్రత్త' నిర్మించబోతున్నారు. ఆ చిత్రంలో నటించవలసిందిగా బాలయ్యను అడిగారు. ఇప్పుడే బాలయ్యకు చాలా ఆలోచనలు కలిగాయి. ఇన్ని సంవత్సరాలుగా తాను చేసిన కృషి, తాను చదివిన చదువు—అన్నింటినీ వదులుకొని ఈ సినిమా రంగంలో దూకటమా, మానటమా అనే సందిగ్ధంలో పడ్డాడు. ఏమో! ఇది ఇవాళ ఉంటుంది. రేపు ఉండకపోవచ్చును. గ్యారంటీ ఏమిటి? అట్లాఐతే తాను రెంటికీ చెడిన రేవడల్లే బాధపడాలి. చిత్రాల్లో నటించటానికి బాలయ్య ఇష్టపడలేదు. ప్రతిభావారు బాలయ్యకోసం చేసిన ప్రయత్నమంతా వృధా ఐంది. ఇంత తతంగం జరుగుతున్నా—అతన్ని అంటిపెట్టుకునిఉన్న ఆ 'యోగం' ఇది సరైన సమయంకాదనుకున్నాదో ఏమో—నిశ్శబ్దంగా ఊరుకున్నది!

1957 వ సంవత్సరంలో బాలయ్య మళ్ళీ ఉద్యోగంలోనే చేరాడు. ఈసారి తిరుపతి యూర్



ప్రసూనా పిక్చర్సువారి "మమకారం"లో శివాజీ, సావిత్రి.



'[illegible] — [illegible]' లో [illegible]



కుంకుమ రేఖలో

బాలయ్య

వర్క్‌షాపులో అసిస్టెంటు ఇంజనీరు! తనూ, తన ఉద్యోగమేతప్ప—కనీసం ఈ చిత్రాల విషయం ఆలోచించనుకూడా లేదు. ఆ సంవత్సరమే బాలయ్యాకు మళ్లా పిలుపు వచ్చింది. ఈసారి తాపీ చాణక్యనుంచి! బాలయ్య చాణక్యగారిని కలుసుకుని, తన అయిష్టాన్నే వ్యక్తం చేశాడు. కాని—చాణక్యగారు వదల్లేదు: ఆయన బాలయ్యకు బాగా ధైర్యం చెప్పారు—వాళ్ళ పెద్దవాళ్ళకు ఉత్తరం రాస్తానన్నారు. అప్పటికీ బాలయ్య ఒప్పుకోకపోగా ఇంక లాభంలేదని—లోపల పొంచిఉన్న ఆ చిత్రయోగం ఒక్కసారి లేచి, కళ్ళు నులుముకుని—ఒళ్ళు దులుపుకుని—బాలయ్యకు ఉషారిచ్చి అతన్ని పురిగొల్పింది. బాలయ్య ఎంత మొండి కేసినా, ఇంక లాభం లేకపోయింది—అప్పుడే అతను 'ఎత్తుకు పై ఎత్తు' చిత్రంలో నాయకుని పాత్రకు నిర్ణయింపబడ్డాడు!

ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేసి—బాలయ్య చిత్ర జీవితంలో అడుగుపెట్టాడు. ఆ 'అడుగు' భయంగానే కనిపించింది. కాని— ఆ'యోగం' మాత్రం ధైర్యం చెప్పింది. తన జీవితం ఈ విధంగా మారుతుందని బాలయ్య ఏనాడూ అనుకోలేదు. ఇంజనీర్గా ఎక్కడో ఉండవలసిన తను — ఇట్లా నటునిగా మారానని అనుకున్నప్పుడల్లా అతనికి ఆశ్చర్యం వేస్తుంది.

ఇదీ బాలయ్య కథ! ఆశించిన విధంగా జరగని కథ!

ఆ విధంగా చిత్రాల్లో ప్రవేశించిన బాలయ్యకు—'ఎత్తుకు పై ఎత్తు' ఆఖరిదశలో ఉండగా, మరో అవకాశం వచ్చింది. భాస్కర్‌వారి 'పార్వతీ కల్యాణం'లో శివునిగా బుక్ అయినాడు. ఆతర్వాత అతను 'మనోరమ', 'భాగ్యదేవత', 'గుళ్ళో పెళ్ళి', 'కుంకుమ రేఖ', 'చివరకు మిగిలేది', 'మోహినీ రుక్మాంగద', 'కృష్ణప్రేమ' చిత్రాల్లో నటించాడు.

బాలయ్య నటించిన 'తల్లీ బిడ్డలు' పూర్తయి, విడుదల కాబోతున్నది. అతను ప్రస్తుతం 'ఇరుగు పొరుగు', 'బొబ్బిలియుద్ధం' మున్నగు చిత్రాల్లో నటిస్తున్నాడు.

బాలయ్యకు హాబీలు అంటూ ఏమీ లేవు. వీలున్నప్పుడు ఏదయినా చదువుకోటం, లేకపోతే మిత్రులు. కాకపోతే తన ముగ్గురు పిల్లలతోనూ కాలక్షేపం చేస్తాడు.

బాలయ్యను చూసిన వాళ్ళకు—అతను ఏదో పెద్దవాడన్న భావం కలగదు. 'సింపుల్'గా, మంచిగా, నెమ్మదిగా, అందరితోనూ ఒకేలా ఉండాలన్న భావం మాత్రం అతన్ని చూసినప్పుడు ఎవరికయినా కలుగుతుంది!

'సు'

★

హరివంశము

[illegible]

నాయిక పురస్సరముగ ఆచార్యులకు స్వాగతమిని నరపి నటియును..... ......"

"ఏమాట పలుకుదో ఎరుగనేని మహారాజా!"

"మరియు నీ యొక్క శిష్యులు గూడ వచ్చి యున్నారుగదా! వారిని చేయి సంబాళించవలెను. వారలు తార పురుషులనికదా ప్రతీతి. వారిని నీవు, వారికి మేలయిన్ను సంబాళించుకొనవలయును"

"మహారాజా!"

"ఏమి హామాక్షీ!"

"అన్నము [illegible]!"

అని మధురముగ మందహాసము చేసినది హామాక్షి.

మిత్రవింద సిగ్గుపడినది.

"అవును. మరి [illegible] బాలికలు సమర్పించగలరు కాదా" అన్నది హామాక్షి.

శ్రీ [illegible] మధుర స్వరముతో వేదమునందలి స్వార్థ ప్రేయోక భావకములను వెన్నెలో ఉదాత్తానుదాత్త స్వరూపముగ వాల పించుట వినవచ్చె.

మహారాజు అదిరాడు.

"హామాక్షీ!"

"మహారాజా!"

"ఆచార్య పాదములను [illegible]!"

"హాంది! మహారాజా! ఏమిటి నాకు భయము!"

"భయము! [illegible] జయమును ఇప్పటికి తలంచుకొని వచ్చితివి. నీకు భయ మెక్కడ! ఆచార్య పాదాలకి [illegible] అక్షతాంబులను సమర్పించరా."

మహారాణియు, మిత్రవిందయు కలిసి నవ్విరి.

సుదాముడు వచ్చెను. [illegible] విలపించెను.

హామాక్షి మహారాజు [illegible] మధుర లజ్జతో ఒదిగిపోయినది.

"అబ్బో! సిగ్గు!" అన్నాడు మహారాజు.

సుదాముడు ప్రేమించుచున్నాడు.

శ్రీపతి నుండి గట్టిగా వచ్చిన పాంచ మధు వనములు కొన్ని మంగళగానములతో వారిని గరిసి. వారు తమ్ము చూడగా, లజ్జావశంగతమూర్తి, తెల్లని గరుత్తులు సల్లార్చి, ఎర్రని పాదములు ముందుకు సాగించి, పదపడి నారయు మందముగాగా, అపుస్తుతికి తామే నవ్వుకొన్నట్లు, విచిత్ర ప్రేంకారములు చేయుచు, హంసలన్నీ నగరి శ్రీపతిలో ప్రాలి మంకెన పూలను పిరసింప సంతోషములతో చెక్కలను సరస్సులను ప్రకమ్మనుపి

శ్రీపతి గలగల నవ్వెను

మహారాజు గట్టిగ నవ్వెను.

శ్రీపతిందు పిపిన ఒక్క మందపవనము అంతలో త్వరనుభజించి, శ్రీపతి కాటీరముల కొప్పులతో దుసికింతలుగా విచి సంగిత తూర్యములను సోని ధ్వనుల చేయుచు, ప్రసన్నవి తాలలుగా అర్ధనారీశ్వరుడైన మహాకాళనాథుని దివ్యవనములో తొల్య ప్రతిక ములు ప్రసాదించినది. ★



"సువ్వా—జీవా"లో రాజశ్రీ, గిరిజ.

తెనుగు బయస్కోపులు

11—వ పేజీ తిరగావాయి

అసలు తెనుగు నిర్మాత గ్యారంటీగా అంటే, బాక్సాఫీసులు బద్దలు కొడుతుంది అనే హామీ లేనిదే సినిమాతీయ సంకించడా ? అనిపిస్తోంది. ఈ కథ పంగుకుగుద్ది ప్రజలను మెప్పిస్తుంది. దీనికి అరవంలో తాళిదులు లభ్యంలా లభించాయి. ఇది తీసిన వాడు తెనుగువాడు (?) అనాలి.

అరవంలో మనవాడు తీశాడా, అనో లేదా బెంగాలీలో "దీన్ని తీశారు. అమ్మేస్తామంటున్నారు. గ్యారంటీ యిస్తున్నారా" అనో తెలిస్తే గాని మన నిర్మాతలు దాన్ని చేతగొట్టి పట్టి తెర కెక్కించటం లేదు.

అబ్బ ! ఇంత హామీ కావాలా ? తెనుగు సినిమా తీయాలంటే ? అనిపిస్తుంది. తెలుగు ప్రేక్షకుడు సినిమాను ఒకసారి చూస్తే నిర్మాతకు లాభాలు రావు. రెండు మూడు సార్లు చూడాలి. గనుక ఏ కథ మీదనా రిసెర్చి జరగాలి. అనక దాని అసలు 'స్క్రీన్‌ప్లే' కొనుక్కోవాలి. తెనుగుతారలను బుక్ చెయ్యాలి. తియ్యాలి.

అప్పుడు సినిమాలు బాగుంటాయి. జనం విరగబడతారుగాని కేవలం ధనమూలమిదం సినీజగత్ అని మనలో కొంద రూరుకోరుగా .... మనకి అఖిల భారతస్థాయి రాలేదు. మన కళకి గుర్తింపు రాలేదు. మన(పరి) శ్రమకి రాణింపు రావే లేదు. తెనుగులో మంచి సినిమాలన్నీ తర్జుమా, కాపీ కాపీరైటును కొనుక్కున్నవి అని బాధపడతారు.

మేం సినిమాలు తీయగం కళారాదనకాదని అనకే పర్మాలకని అనే నిర్మాతల 'హాయిస్' మసం కాదన లేంకాని తెలుగు ఫీల్డు మీద అన్యభాషా చిత్రాల 'ఇన్వేషన్' యమ్మ కాదా కాదనలేం. మరి యీ చిత్రాలకు కీర్తి, డబ్బూ రెండు వస్తున్నాయి. అరవంలో డబ్బు చేసుకుని తెనుగులో 'డబ్' చేసు కుంటేనే అమ్ముడైన కథ అన్య భాషాభాషలో కీర్తి, డబ్బు చేసుకొవ్వదన్న నిత్య సత్యాన్ని మనం బయటికి ఒప్పుకోలేమేమోగాని లోపల లోపల అను కుంటే తప్పేం లేదుకదా .... తెనుగువాళ్ళంతా రాష్ట్రేతరులే తీగాని రాణించరనే అప్రథ తెనుగు చిత్రరంగంలో ఒక ట్రేడ్‌మార్కుగా ఉందికదా!

తెనుగు కథలు తెనుగులో హిట్లై అవాస్ని లేందుకు తెచ్చుకోకూడదూ ? అన్నదే బాధ. మంచి చిత్రాలను అసలు సిసలు కథలను తెనుగు ప్రేక్షకు డాదరించడా? ఈ అప్రథ అతని నెత్తిని చుడతారా ? లేక నిర్మాతలకు కూడ ఇందులో కొంతభాగ మున్నదా ?

కథను ఏ భాషలో మొదట కనుక్కున్నారన్నదే ముఖ్యంగాని అరవంలోనూ హిందీలోనూ తెనుగు వారే తీశారా? తెనుగు ప్రతిభయే వెలిగిందా ? అన్నది కానేకాదు ప్రశ్న ...." పక్కా తెనుగు అసలు కథలతో చిత్రస్థాయి రాష్ట్రాల పొలిమేర దాటుతుందా ? లేదా? ఇదో ప్రశ్న. ★

విశాల నేత్రాలు

19వ పేజీ తరువాయి

గలువైపుల కార్చిచ్చులా వ్యాపించింది. శ్రీరంగంలో రంగమధ్యంలో నిలబడుతున్నాడన్న వార్త వినగానే వేలకొలది పౌరు లాతని చుట్టు జేరి చాతుర్యం పరిశీలించి ముక్తకంఠాలతో అభినందించారు. ఐశ్వర్యవంతులు కొందరు బంగారు అంగుళీయకాలు, ముంజేతి కడియాలు, ముత్యాలహారాలు మొదలయిన అమూల్య భూషణాలు కోకొల్లలుగా బహూకరించారు. ఆ విధమయిన సంపాదనలో అతడు చాలా భాగం శ్రీవైష్ణవ మఠానికి సమర్పించాడు. మిగిలిన దానితో అతని మనుగడ ఏవిధమయిన కొదవ లేకుండా హాయిగా గడిచిపోయింది.

అయితే హేమసుందరి నొక మనోవ్యాధి రాత్రిం బవళ్లు దేవనిగా పట్టుకుని పీడించింది. రంగనాయకుడు ఇతరత్ర తాను గడించిన ధనంలో చాలాభాగం శ్రీవైష్ణవ మఠానికి సమర్పిస్తున్నాడు. అయినా హేమసుందరి దాని కేమాత్రము మధనపడలేదు. ఏదోవిధంగా తమ కే లోటు లేకుండా సుఖంగా గడిచిపోతున్నది గదా, అని సమాధానపడింది. కాని రంగనాయకునిలో అంతకుమును పెన్నడు కని విని ఎరగని ఒక వింతవైఖరి ఏర్పడింది. పొద్దస్తమానము అతనికి మఠంమీదే ధ్యాస! కొంచెం తీరిక చిక్కితే చాలు! రామానుజుని సందర్శనానికి బయలుదేరి వెళ్లిపోయేవాడు. క్రమక్రమంగా అత డర్ధరాత్రి దాకా ఇంటికి చేరుకోలేదు! ఒక్కొక్కనా డంతకంటె కూడా ఎక్కువ ఆలస్య మయింది.

త్వరగా ఇంటికి చేరుకోవలసినదని హేమసుందరి అనేకపర్యాయాలు ప్రతిమాలుకొన్నది. అత డలాగే అని బయలుదేరేవాడు! కాని పూర్వంకన్న బాగా ఆలస్యంగా వచ్చి వీధితలుపు తట్టేవాడు! అనాటి కానాటికి ఆమెకు మఠంమీద బాగా అక్కసు బయలుదేరింది. ఆ ధోరణి రంగనాయకుని కేమాత్రము నచ్చలేదు! 'నేను రామానుజుల సందర్శనానికి వెడుతున్నాను గాని ఇంకెక్కడికి వెళ్లడం లేదు గదా! ఇంతమాత్రానికే రుసరుస లారంభిస్తే ఎలాగ?' అని లోలోపల విసుక్కున్నాడు. ఇన్నాళ్లనించి ఇరుగు పొరుగు అతని ఎడల బాగా సుభావంగా ఉన్నారు. అందుచేత హేమ కంటబడగానే అతనికి ప్రాణం లేచివచ్చిన ట్లనిపించింది. ఇక ఇప్పుడు హేమ కూడా రుసరుస లారంభించడంతో అతని కీ లోకంలో తా నొక్కడే ఏకాకి అయినట్టు స్ఫురించింది. ఆ విధమయిన గుండె బరువుతో రామానుజ యతిని సందర్శించగానే అతని ముఖం బాలభాస్కరుని వైపు తిరిగిన పొద్దుతిరుగుడు పువ్వులా వికసించి కలకల లాడింది! ఆ యతీశ్వరుని వాగమృతధార వీనుదోయిలో ప్రవేశించగానే అతని శరీరం నిలువునా పులకరించింది. కంఠం ప్రగాఢ గద్గదికతో సంస్తంభించింది.

యథాప్రకారంగా రంగనాయకు డొకనాటి సాయంకాలం రామానుజ సందర్శనానికి బయలు

చేరాడు. హేమసుందరి మరి ఓరిమి వహించలేక అతని దారి కడ్డుపడింది:

'ప్రతిదినము ఎప్పుడు తిరిగి వస్తారని మిమ్మల్ని అడగడము—అపరాత్రిదాకా ఇంటికి రాకపోవడము ఒక అలవాటయిపోయింది. అయినా మళ్ళీ అడుగుతున్నాను. తిరిగి ఎప్పటి కింటికి జేరుకుంటారు?'

లోలోపల అణగించి వేసుకున్న ఉడుకుబోతుదనంతో, డగ్గుత్తికతో హేమ కంఠస్వరం గజగజ వణికింది. అతనికి ఆ మంకుపట్టుదల కెక్కడ అర్థంకాని, కారణం కాని కనబడలేదు. భరించలేని విసుగుదలతో, చిరాకుతో ముభావంగా అంటీ అంటనట్టు ముక్తసరిగా సమాధానం చెప్పాడు :

"ఏమో చెప్పలేను !'

'అయితే నే నొకత్తెని ఈ దిక్కుమాలిన కొంపలో పడిఉండలేను. ఇక మీ రక్కడికి వెళ్ళడానికి వీలు లేదు !'

ఆమె ధుమధుమ లాడుతూ అతని దారి కడ్డంగా నిలుచున్నది. రంగనాయకుని కిక ప్రాణం విసిగిపోయింది. అయినా అతికష్టంమీద ఆ ధోరణిని గ్రహించుకొని కొంచెం నెమ్మదిగా బ్రతిమాలు కొన్నాడు:

'హేమా ! నేను రామానుజుల దర్శనం కోసం వెడుతున్నాను గాని ఇంకెక్కడికి వెళ్ళడంలేదు గదా ? ఇదికూడా ససేమిరా వల్లకాదంటే ఎలాగ?'

అయినా ఆమె శాంతించలేదు. రుసరుస లాడుతూ గొంతు కొంచెం హెచ్చించింది:

'ఇంకెక్కడికయినా వెళ్ళినా బాగుండును ! అలాగ కావేరి వీధికి వెళ్ళి కాంతామణి నొకసారి పలకరించరాదూ ! నా ప్రాణానికి అదే నయమని పిస్తోంది !'

ఆ ప్రత్యుత్తరం విని రంగనాయకుడు నిలువునా విర్హాంతపడ్డాడు:

'ఇదేమిటి హేమా ! ఈవేళ ఇలాగా మాట్లాడుతున్నావు !'

ఆమె మరి ప్రతి సమాధానం చెప్పలేదు. చీర చెరగుతో ముఖం కప్పుకుని సన్నగా జాలిగా విలపించింది.

ఆ గొంతు సవ్వడి వినగానే అతనికి కొంచెం జాలి కలిగింది. నెమ్మదిగా బుజంమీద చెయ్యివేసి తిరిగి బ్రతిమాలుకొన్నాడు:

'ఎందుకు హేమా ! అనవసరంగా కంట నీరు పెట్టుకుంటావు! ఇందులో తప్పేమిటి చెప్పు ! పోనీ నువ్వుకూడా నాతోబాటక్కటిడికి రాకూడదా ?'

అలా గన్నాడే గాని తీరా వస్తానంటే ఆమె నక్కడికి వెంటబెట్టుకుని పోవచ్చునో, పోకూడదో అన్న సంశయం పట్టుకుని పీడించింది. అంతలోనే హేమ తటాలున కొంచెం దూరంగా తొలగి తిరిగి ధుమ ధుమలాడింది:

'సరి ! సరి ! అన్నీ బాగానే ఉన్నాయి ! ఇక నేనొక్కత్తినే అక్కడికి రావడం తరువాయి !'

'ఏం వస్తే తప్పా ! నేను వెళ్ళడంలేదా ? ఆయన ఎంతటి కృపార్ద్రహృదయులో నీకు తెలియదు ! .... ఒకసారి దర్శనం చేసుకుందువుగాని రా! వారివల్లనే కదా మన కీ మాత్రం ఉపాధి దొరికింది!"

అయినా ఆమె మరి ప్రతిసమాధానం చెప్పలేదు. అలాగే తల వంచుకొని నిలుచున్నది.

'ఏదో ఈమధ్యన కాస్త సుఖంగా ఉన్నా నను కున్నాను. ఇంతలోనే ఈ బెడద ఒకటి వచ్చి పడింది ! నా ప్రాణాల కీ సన్యాసు లొకళ్ళు దాపరించారు !'

ఆమె చెక్కిళ్ళమీద వేడివేడి కన్నీటి బిందువులు జలజల రాలాయి. ఆ దుస్సహ దైన్యస్థితి రంగనాయకుని గుండె కదిలించివేసింది. దగ్గిరికి వెళ్ళి మృదువుగా కౌగిలించుకొని నుదురు ముద్దు పెట్టుకుని బ్రతిమాలుకొన్నాడు:

'హేమా ! నేనీ మధ్యన నీ మనస్సెంతో కష్టపెట్టాను ! ఏమిచెయ్యను. ఆయన కెదురుగా కూర్చుని ప్రసంగా లాలకిస్తూ ఉంటే మరి నా కింటిమాటే జ్ఞాపకం రావడంలేదు. త్వరగా తిరిగి వద్దామనే అనుకుంటాను. కాని రాలేక పోతున్నాను. ఏమిచెయ్యను. ఇక ఈవేళనించి ఆలస్యం చెయ్యనులే !'

ఉసూరుమని ఒక వేడి నిట్టూర్పు విడిచి పెట్టాడు రంగనాయకుడు. ఆవేళ మాత్రం దీప దీపాలవేళకే ఇంటికి తిరిగి వచ్చాడు. కాని ఆ మరునాటి నించి తిరిగి వెనకటి కథే ప్రారంభమయింది ! అయినా హేమసుందరి రెండు మూడు రోజుల దాకా ఓపిక పట్టింది. ఆపైన ప్రాణం విసిగి మఠానికి బయలుదేరుతున్న సమయంలో తటాలున ఎదురుగా వెళ్ళి అతని కడ్డుపడింది:

చాలాదూర దేశం నుంచి పరమానందయ్య మద్రాసులో మకాం వేసి తన స్నేహితుణ్ణి సినిమాలలో వేషం ఇప్పించమన్నాడు.

"వేషం సంగతి ఎలావున్నా, ముందు నువ్వు ఇలాంటి వెధవేషా లెయ్యకుండా ఇంటి కెళ్ళు" అని సలహా ఇచ్చాడా మిత్రుడు.

సౌజన్యం, (సారంగధర మెట్ట)

"మీకేమో క్షణమయినా ఇంటిదగ్గిర కాలు నిలవడంలేదు. పొద్దస్తమానము నే నిక్కడ ఒక్కత్తిని పడిఉండలేక చచ్చిపోతున్నాను! ఎంతకాలమని నన్నిలాగ వేధించుకుని తింటారు! ఇక నేనీ యాతన భరించలేను.'

రోషావేశంతో ఆమె కంఠస్వరం బాగా రెచ్చిపోయింది.

'అయితే నన్నేమి చెయ్యమంటావు ?'

మరి భరించలేక రంగనాయకుడు గట్టిగా గద్దించాడు.

'మీ రీవేళ సాయంత్రనించి ఇక అక్కడికి వెళ్ళడానికి వీలులేదు ! ఒకవేళ అంతగా వెళ్ళాలని అనుకుంటే పట్టపగలే వెళ్ళండి !'

'చీకటిపడిన తరువాతే ఆయన కొంచెం తీరికగా ఉంటారు. మిగిలిన వేళలలో వారి కొక్క క్షణమయినా తీరుబడి ఉండదు.'

'ఉండకపోతే అసలు వెళ్ళడమే మానివెయ్యండి! ప్రతిదినము అగ్గగ్గలాడిపోతూ ఆ మఠంలో పడిగాపులు పడి కూర్చోవలసినంత అగత్యం ఏమి వచ్చింది ?'

రంగనాయకుని కిక సహించలేనంత చిరాకు తల కెక్కింది. మరి ప్రతి సమాధానం చెప్పక, దురుసుగా హేమ నొక పక్కకి నెట్టి చరచరా వీధిలోకి వెళ్ళిపోయాడు ! ఆ తోపుతో ఆమె తటాలున నేల మీద కూలబడిపోవలసిందే ! కాని పక్కనున్న ద్వారబంధంమీద ఆనుకోవడంవల్ల ఆ ప్రమాదం తప్పింది. ఆ తరవాత రెండు మూడు రోజులవరకు వా రొకరొకరితో అంతగా మాట్లాడుకోలేదు. రంగనాయకు డేది అడిగినా హేమ మూతి ముక్కు ముడుచుకుని ముభావంగా సమాధానం చెప్పింది. అయినా అతని ధోరణిలో మార్పేమి కనబడలేదు. రెండు మూడు రోజులపాటు ఆ వైఖరి గమనించి మరి ఓరిమి వహించలేక ఆ మరునాటి సాయంకాలం ఇనుమడించిన అక్కసుతో అతని దారి కడ్డుపడి కస్సుమని బుసకొట్టింది:

'ఆనాటికానాటికి మీ రింటిలో అడుగు పెట్టడమే గగన మయిపోతూంది ! నా కిక్కడ కాలక్షేపం కాక బొత్తిగా మతి పోతూంది. ఎందు కిలాగ రాసి రంపాన పెట్టి వేధించుకుతింటారు ! నేను మీకంత బరువైతే చెప్పండి ! మళ్ళీ నిచుళాపురం వెళ్ళిపోతాను. పొద్దస్తమానము మన కిద్దరి మధ్య ఎందుకింత రభస ?'

విపరీత వేదనతో పట్టరాని అక్కసుతో ఆమె చెక్కిళ్ళెర్రబడ్డాయి. నేత్రాంతాల నుండి వేడివేడి కన్నీరు బొట బొట ప్రవహించింది. ఆ పరుషప్రతి సమాధానంతో రంగనాయకుని హృదయం భగ్గుమని ప్రజ్వలించింది. ఒళ్ళెరగని దురాగ్రహావేశంతో కస్సుమని విరుచుకుపడ్డాడు:

'అంత యాతనగా ఉంటే వెంటనే వెళ్ళిపోవడమే మంచిది ! లోలోపల ఇష్టం లేకపోయిన తరవాత ఊరికే పట్టుకుని వేళ్ళాడితే మాత్రం లాభం ఏమిటి ? ఇక నువ్విక్కడ ఒక్క క్షణమయినా ఉండనక్కరలేదు. ఇప్పుడే బయలుదేరి వెళ్ళిపో !'

దుస్సహమయిన దురాగ్రహావేశంతో రంగనాయకుడు గజగజ వణికిపోయాడు! హేమ నిమేషకాలం నిశ్చల విస్ఫారిత నేత్రాలతో అతని రూక్షవైఖరి పరిశీలించింది ! లోలోపల నుండి పెల్లుబికిన వేడివేడి కన్నీటి బిందువులతో ఆమె చూపు ఆనలేదు:

'ఏది ఏమయినా సరే. ఇక మీ రక్కడకు వెళ్ళడం మానరన్నమాట ! అంతేనా ? .... '

విపరీత గాద్గదికతో ఆమె కంఠం స్తంభించింది. మరి మాట్లాడలేక చీరచెరగుతో చెక్కిళ్ళపై కన్నీరు తుడుచుకొన్నది. రంగనాయకుడిక ప్రతి సమాధానం చెప్పలేదు. గిరుక్కున వెనక్కి తిరిగి ఒక్క అంగలో వీధిలోకి వెళ్ళిపోయాడు.

ఆ దారుణ తిరస్కారం హేమ గుండెలో వాడివాడి బల్లెంలా నాటుకొన్నది! దుస్సహ దుఃఖభారంతో నేలపై కూలబడి నీరవ స్వరంతో కుమిలి కుమిలి దుఃఖించింది. ఉసూరుమని నిట్టూర్చి 'ఎలాంటి మనిషి ఎలాగ మారిపోయారు !' అని రవంతసేపు విర్హాంతపడింది. ఆమె కా సమయంలో రంగనాయ

విశాల నేత్రాలు

కుని తొలి వలపు, ఒకొక్కనాడు తన సందర్శనం కోసమై పడిన ఎడతెగని ఆరాటము మొదలయినవి ఒకటొకటే జ్ఞప్తికి వచ్చాయి. శ్రీరంగంలో గడిచిపోయిన దివసాలన్ని విచిత్ర మనోజ్ఞ స్వప్నాలవలె స్ఫురించాయి !

వాస్తవానికి రంగనాయకుడు అరరాత్రి వరకు రామానుజ మఠంలో నిలిచిపోతున్నందుకు హేమ అంతగా ఖేదపడలేదు. ప్రజ మెచ్చుకొని బహూకరించిన కానుకలలో చాలా భాగం మఠాని కర్పించినా ఆమె ఆ విషయమే తలపెట్టలేదు. కాని క్రమక్రమంగా రామానుజుని యెడల ఇనుమడిస్తున్న భక్తితో రంగనాయకు డిక తన మాటే తలపెట్టక యతిగా మారిపోగలడేమో అని చాలా భయపడింది. ఒక్క బ్రాహ్మణులే కాక శేషించిన వర్ణాలవారు కొందరు ఆచార్యుని కంతేవాసులై సన్యాసులైన సంగతి ఆమె ఇరుగు పొరుగమ్మల ద్వారా అనేక పర్యాయాలు కర్ణాకర్ణిగా విన్నది. రామానుజుల యెడల రంగనాయకుని భక్తి ప్రపత్తు లెక్కువయినకొద్దీ ప్రతిదినము ఆమె గుండెలో ఒక పెద్ద రాయి పడింది. విపరీతమయిన ఆందోళనతో మఠానికి వెళ్లవద్దని మాటి మాటికి అడ్డుకొన్నది. కాని రవంతయినా ప్రయోజనం కలగలేదు! పైగా వెళ్లవద్దని నిర్బంధించిన కొద్దీ రంగనాయకుడు మరింతగా మితిమీరి బిర్ర బిగుసుకుపోతున్నాడు. ఆ పరిస్థితిలో మరి మార్గాంతరం గోచరించక తిరిగి నిచుళాపురం వెళ్లిపోగలనని బెదిరించి చూసింది. అంతేగాని, ఆమె కెన్నడు అటువంటి సంకల్పమే కలగలేదు. వాస్తవానికి ఆ మాట తలుచుకోగానే భరించరాని ఏహ్యభావంతో ఆమె శరీరం జలదరించింది.

ఎన్నెన్ని విధాల ప్రయత్నించినా రంగనాయకుని మఠాభినివేశ మేమాత్రము సడలలేదు. అయితే ఇక ఇప్పుడేమి చెయ్యాలి! ఎంతసేపాలోచించినా ఆమె కేమి పాలుపోలేదు. పోనీ రామానుజయతీశ్వరుల నొకమారు సందర్శించి తన గోడు వెళ్లబోసుకొంటే ? అందువల్ల తన కోరిక తప్పక నెరవేరవచ్చును. రామానుజుని యెడల రంగనాయకుని భక్తిప్రపత్తు లట్టివి. ఈ విషయంలో మాత్రం అత డింకెవ్వరి మాట రవంతయినా చెవికెక్కనీయడు. అయితే తనవంటి వేశ్య నా మఠంలో అడుగుపెట్టనిస్తారా ? ఒకవేళ ఎలాగో అలాగ లోపలికి వెళ్లి మొరపెట్టుకుంటే మాత్రం ప్రయోజనమేమిటి ? సర్వసంగపరిత్యాగం చేసిన రామానుజుల వంటి యతీశ్వరులు తనవంటి వారాంగన మాట పాటించి ఆర్ద్ర దృష్టితో ఆదరించి ఆదుకొంటారా ! తన కేవిధంగాను మనఃఖేదం కలిగించవద్దని రంగనాయకుని కాజ్ఞాపిస్తారా ! హేమసుందరి కేమాత్రము ధైర్యం కలగలేదు. అంతలోనే ఆయన కరుణార్ద్ర హృదయులని రంగనాయకు డన్నమాట తటాలున స్ఫురించింది. 'పోనీ ఒకసారి వెళ్లి వారి ఎదటపడి నా ఘోష వెళ్లబోసుకుంటాను. అనుకున్నపని జరిగితే జరుగుతుంది లేకపోతే లేదు! ఇంతమాత్రంలోనే మునిగిపోయేదేది లేదుగదా !' అని లోలోపల నిశ్చయించుకొన్నది. ఇక మాటి మాటికి మఠానికి వెళ్లవద్దని అదేపనిగా రంగనాయకునికి అడ్డుపడడంవల్ల రవంతయినా ప్రయోజనం లేదని నిశ్చయించుకొన్నది. అందుచేత అత డింటికి తిరిగివచ్చినప్పుడిక ఆ విషయమే తలపెట్టలేదు. రంగనాయకుని కామె తటస్థవైఖరి మరింత ఆశ్చర్యం కలిగించింది.

23

తన ఉదాసీన వైఖరివల్ల రంగనాయకునిలో కొంత కాకపోయినా కొంతయినా మార్పు రాగలదని హేమసుందరి ఎంతయినా ఆశించింది. ఎంతగా విసుగుదల చూపించినా ఎంతో ఓరిమి వహించి ప్రసన్నముఖంతో అలతి నగవుతో ప్రతి సమాధానాలిచ్చింది. అయినా ఆవంతయినా ప్రయోజనం కనబడలేదు. ఆనాటి కానాటికి రంగనాయకుని

"అయ్యా! నేను చాలా సినిమాల్లో పాటలు పాడనండీ! దయచేసి మీరు ఒక అవకాశం ఇప్పించండి" అని మొర పెట్టుకున్నాడు ప్లేబాక్ గాయకుడు సంగీత దర్శకునితో. తను పాడిన సినిమాల లిస్టుకూడా అప్పగించాడు. "నే నెక్కడా వినలేదయ్యా నీ పాట!"

"సెన్సారు వాళ్లు కట్ చేశారండి నా పాటను!" బిక్కమొహం వేశాడు గాయక శిఖామణి.

రాజారావు, (కర్నూలు)

పరధ్యానం మితిమీరింది. రామానుజుల పేరుచ్చరించినంతలోనే అతని కటాక్షాలలో కన్నీరు నిలిచింది. రంగనాథస్వామిఎదట నిలబడి సాము గరిడీ లారంభించినప్పు డిక అతని శరీర స్పృహ సడలిపోయింది. హేమసుందరి గొడవ పెట్టడం మానినప్పటినుండి అత డెప్పుడు ఆమెనొక్క పల్లెత్తుమాటయినా అనలేదు. ఎంతో ఆత్మీయతతోనే ప్రసంగించాడు. అయితే ఎల్లవేళల రామానుజుని గూర్చిన ఘోషే తప్ప అతని నోట వేరొక్క మాటే వెలువడలేదు! సాయంకాలవేళ స్వామిని సందర్శించి తిరిగి వచ్చినప్పుడు కేవలం మతి చలించిన మనిషిలా ఎడతెగని తన్మయతతో ఏదో ఆలోచిస్తున్నట్టు కనిపించాడు.

ఆ మరునా డుదయమే లేచి హేమసుందరి వంటయింటిలో ప్రవేశించింది. ఇటీవల కొంతకాలం నుంచి రంగనాయకుడు ఆమె సాహాయ్యం కోసం ఒక పరిచారిక నేర్పాటు చేశాడు. అయినా ఏమి తోచక, కాలక్షేపం కోసం హేమసుందరి ముఖ్యమయిన పనులన్ని తానే చక్కబెట్టుకొన్నది. కాని ఆమె మనస్సు మాత్రం సర్వదా రంగనాయకుని గూర్చిన ఎడతెగని మథనతో సతమతమయింది.

ఇంచుమించుగా జాము పొద్దెక్కినా దట్టంగా కమ్ముకొన్న పొగమంచుతో ఇంకా బాగా తెల్లవారినట్టే కనిపించలేదు. నేలమీద కాలూనడంకోసం సూర్యకిరణా లాకాశంలో తెలితెలి మంచుతెరలతో ఎడతెగని పోరాటం కొనసాగిస్తున్నాయి. వీధులలో అస్పష్టంగా ప్రజ్వలిస్తున్న చలిమంటల చుట్టు జేరిన బాలబాలికల నీలినీడ లటుఇటు కదలాడుతున్నాయి. చెట్ల ఆకులమీద నుండి దిగజారిన మంచుబిందువు లొకటొకటే వాన చినుకులవలె నేలమీద రాలుతున్నాయి. పక్షు లక్కడక్కడ రెక్కలల్లల్లాడించి మీదపడిన మంచునీటి బిందువు లొక్కుమ్మడిగా తొలగించుకొని పైపై కెగిరిపోవలెనని ప్రయత్నిస్తున్నాయి. దూరదూరంగా శ్రీరంగనాథ దేవాలయంలో ప్రాతఃకాల మంగళ తూర్యధ్వని ఆ పరిసరంలో అంతట మంద్ర మంద్రంగా మారుమ్రోగింది.

ఆ సవ్వడి విని రంగనాయకుడు స్వామి ఊరేగింపులో తనమల్ల వినోదాల ప్రదర్శనం కోసం బయలుదేరాడు. హేమసుందరి అది గమనించి తన వంటపని మధ్యలోనే నిలిపివేసి చిలక కొయ్యమీద వేసిన సరిగంచు ఉత్తరీయం తీసి అతనిచేతి కందించింది. 'ఎంతసేపటికి తిరిగి వస్తారు ?' అన్నట్టు అతని వైపు చూచింది.

'మధ్యాహ్నం మూడు జాముల వరకు ఊరేగింపు పూర్తికాదేమో ! ధనుర్మాసోత్సవాలు జరుగుతున్నాయి మరి. అందాకా నాకోసం కనిపెట్టుకుని ఉండక్కరలేదు.'

అన్నాడు రంగనాయకు డెంతో ముభావంగా.

'ఏనాడు లేనిది ఎందుకింత ఆలస్యం !'

హేమ కొంచెం ఆశ్చర్యపడి అడిగింది.

'ఏమో మరి నాకేం తెలుసును !'

'పోనీయండి ! అంతవరకు కనిపెట్టుకుని ఉంటాను. తగుదునమ్మా అని మీకంటె ముందే భోంచేసి నే నిక్కడ వెలగబెట్టే రాచకార్యమేమి ఉంది ?'

హేమ కంఠంలో రవంత డగ్గుత్తిక తొణికిసలాడింది.

'సరే, నీ ఇష్టం !'

అంటే అంటనట్టు సమాధానం చెప్పి రంగనాయకుడు ఒక్క అంగలో వీధిలో పడి స్వామి దేవాలయంవైపు సాగిపోయాడు. హేమసుందరి మరికొంతసేపటివరకు తన కన్నులే నమ్మలేకపోయింది. 'చూస్తూ ఉండగానే నామీద ఎంతటి విసుగు, చిరాకు బయలుదేరాయి. ఇంతకి నేనేమి చేశానని ఈ రుసరుసలు! మఠానికి వెళ్లవద్దని అన్నాననేగా ! నేను చేసుకున్న కర్మ ఇలాగ ఉన్నప్పుడు ఒకరి ననవలసిన పని ఏమి ఉంది ! నానాటికి ఈయన వెర్రి తలదాటి పోతూంది. ఇక ఆలస్యం చేస్తే లాభంలేదు!' అని ఉసూరుమని నిశ్వసించింది. మరికొంతసేపటివరకు అలాగే దిగాలుపడి నిలబడి త్వరగా వంట పూర్తిచేసి, ఇప్పుడే వస్తా

ఖని వనిమనిషితో చెప్పి రామానుజ మఠానికి బయలుదేరింది.

హేమ మఠావరణంలో అడుగుపెట్టిన సమయంలో లోపల దేవరాజస్వామి కర్చన జరుగుతున్నది. రామానుజుడే స్వయంగా, యధావిధిగా ఆ పూజ నిర్వర్తిస్తున్నాడు. దేవరాజస్వామి రామానుజ మఠం దైవం. ఆ విశాల భవనంలో వెనుక భాగంలో ప్రత్యేకించిన గదిలో ఆ స్వామి అర్చామూర్తి సన్నిధిని వెలువడిన వేదమంత్ర ఘోషతో మేళవించిన ద్రావిడ పాశురాల ధ్వని ఆ ప్రాంతంలో అంతట ప్రతిధ్వనిస్తున్నది. మధ్యమధ్యన తామర పూలతో, కలవలతో రూపొందించిన మామిడి తోరణాలతో మఠ ద్వారాలన్ని కలకల లాడుతున్నాయి. సింహద్వారాని కిరువైపుల వేర్వేరు వర్ణాలతో చిత్రించిన పెద్ద పెద్ద శంఖచక్రాలు పొద్దుటి ఎండపడి అపూర్వ సౌందర్యంతో తరళిస్తున్నాయి. ఎర్రని పూలగుత్తులతో గాలిలో కదలాడుతున్న కరవీరాల కొమ్మలకు కట్టిన కాషాయ వస్త్రాలటు ఇటు కదలాడుతున్నాయి. మఠానికి పైపైన సమున్నతకేతనంపై గరుత్మంతుని మూర్తి నిశ్చల పక్షాలతో సమున్నత చంచువుతో అమృతకుంభం కోసం అమరలోకంవైపు సాగిపోతున్నట్టు గోచరిస్తున్నది.

శిరస్సోకించుక వంచుకొని నెమ్మది నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ హేమ లోపల ప్రవేశించగానే అంతేవాసులు కొంద రెంతో ఆశ్చర్యపడి కొంచెం దూరంగా తొలగిపోయారు. మఠానికి అపరిచితులెవరయినా వచ్చినప్పుడు వారి సగౌరవాదరణ దాశరధి విధి. అందుచేత ఒక బ్రహ్మచారి త్వరగా లోపలికి వెళ్ళి అతనికి ఆ విషయం నివేదించాడు. మరికొంతసేపటికి దాశరధి అక్కడికి వచ్చి ఆమెనెంతో గౌరవించి మహిళలకోసం ప్రత్యేకించిన ఒక విశాలమయిన గదిలో విశ్రమింపజేసి రామానుజు లిప్పుడు దేవరాజస్వామి నర్చిస్తున్నారు. పూజ అయిపోవచ్చింది. ఇక ఎంతోసేపు పట్టదు. అంతవరకు మీ రిక్కడ వేచి ఉండండి. నే నిప్పుడే తిరిగి వస్తాను' అని చెప్పి లోపలికి వెళ్ళిపోయాడు.

హేమఅంతకుపూర్వ మెన్నడు మఠంలో అడుగుపెట్టలేదు. అందుచేత ఆమె రాక దాశరధికి రవంత ఆశ్చర్యం కలిగించింది. ఇక హేమసుందరికి ఆ భవంతి అంతా ఎంతో వింతగా కనబడింది. అంతకుమును పెన్నడు కని విని ఎరగని ఒక కొత్త లోకంలా స్ఫురించింది. గంభీర స్వరంతో మారు మ్రోగుతున్న శ్రీ సూ క్త పు రు ష సూక్తాల పారాయణం ఆమె హృదయాని కొకింత ప్రశాంతి కలిగించింది. క్రమక్రమంగా ఆ సవ్వడి మందగించింది.

అయిదారు నిమిషాలు గడిచిన తరువాత దాశరధి అక్కడికి తిరిగి వచ్చి హేమసుందరిని రామానుజుని సన్నిధికి తోడుకొనిపోయాడు. ఆ యతీశ్వరుని కనుసన్న గ్రహించి స్వామి ప్రసాదం పళ్ళెరంతో ఆమె ముందుంచి తిరిగి ద్వారాని కవతల నిలుచున్నాడు. హేమ తన కేర్పరచిన చిత్రాసనంమీద కూర్చోడానికి కొంచెం సంకోచించింది.


'అలాగ నిలబడిపోయావేమిటమ్మా! భయం లేదులే! కూర్చో తల్లీ!' అని రామానుజుడు ఉట్టిపడుతున్న వాత్సల్యంతో హెచ్చరించిన తరవాత ఎంతో కుంచించుకుపోయి నెమ్మదిగా కూర్చున్నది. రవంత ప్రసాదం నోట బెట్టుకొన్నది. కాని ఆ యతీశ్వరుని ఆర్ద్రానురోధంతో ఆమె కది పూర్తిగా స్వీకరించక తప్పలేదు. రామానుజుని అనునయ ప్రసంగం విని వినగానే కన్నతల్లి ప్రేముడి ఎటువంటిదో మొట్టమొదటగా అప్పుడే ఆమె కవగత మయింది. కంఠం గద్గదికతో తొణికిసలాడింది. చీర చెరగుతో నేత్రాంతా లద్దుకొని కొంచెం శిరస్సు పైకెత్తి రామానుజుని ముఖవైఖరి పరిశీలించింది. గభీర కరుణతో సంచలిస్తున్న ఆ యతీశ్వరుని వెడద కనుదోయి వైపు చూచి అస్పష్ట స్వరంతో ముస్ముందుగా తన సంగతి వెల్లడించి రంగనాయకుని విషయం ప్రస్తావిం చబోయింది. మరి మాటాడలేక లోలోపల నుండి ఉవ్వెత్తుగా ఉప్పొంగుతున్న దుర్భర దుఃఖావేగంతో వివశురాలై ఒక్కమారుగా వలవల విలపించింది. రామానుజ యతి ఎంతో ఆప్యాయంగా చల్లని పలుకులతో ఆమె నోదార్చినా ప్రయోజనం కలుగలేదు. హేమసుందరి శోకోద్వేగం ఒక్కుమ్మడిగా కట్టలు తెంచుకొన్నని రోదన స్వరంతో ఎడతెగని కన్నీటి రూపంలో పరవళ్ళు తొక్కింది:

దాశరధి నిలువునా నిర్ఘాంతపడి ఆమె నిరంతర పరిదీన రోదన ధ్వని ఆకర్ణించాడు. కొత్తగా ఆచార్యుని సందర్శించినవారిలో కొంద రొక్కొక్కప్పుడు అవిధంగా ఉవ్వెత్తుగా ఉప్పొంగిన దుఃఖోద్వేగంతో ఆక్రోశించడం అత డనేక పర్యాయాలవలోకించాడు! వారి హృదయాంతరాళా దుస్సహ దుఃఖభావా లెన్నెన్నో అణగిమణగి ఉంటాయి. అటువంటివారికి తమ గోడు ఆలకించి ఆర్చేవారోతీర్చేవారు ఎవ్వరు కనబడరు! వా రా నిరవశోకాలలాగే ఎడతెగని ఓరిమితో భరిస్తారు. రామానుజునివంటి కరుణార్ద్రమూర్తిని సందర్శించగానే ఆ దుర్భర వేదనాభారా లొక్కమారుగా కట్టలు తెంచుకొని ప్రవహిస్తాయి. ఆచార్యుని సందర్శించగానే హేమసుందరి కదే విధమయిన అనుభూతిక లిగి ఉండవచ్చును! 'అయ్యో! లోకంలో మానవుల గుండెలలోతులెంతటి దుస్సహ యాతనలతో, కాలి కాలి కుమిలి పోతున్నాయోగదా!' అని ఆలోచించి దాశరథి ఉసూరుమని ఒక వేడి నిట్టూర్పు విడిచిపెట్టాడు. అంతలోనే రామానుజుని కృపార్ద్రకంఠం మంద్ర మధురంగా ప్రతిధ్వనించింది:

'అమ్మా! నీవు చెప్పదలుచుకున్నదేదో నెరుగుదును! అయితే మాటిమాటికి అదేపనిగా విలపించి నందు వల్ల ప్రయోజన మేమిటి? మనస్సు నిలవరించుకో! ఇంతకి పెద్దబెడద ఏదిరాలేదుగదా! మరి ఎందుకు నీ కింతటి మథన? కొంచెం ధైర్యం తెచ్చుకుంటే క్రమక్రమంగా అన్ని అవే సానుకూల పడతాయి.'

హేమసుందరికా చల్లని ఓదార్పు మాటలతో కొంచెం ధైర్యం కలిగింది. ఒక్క చూపులోనే తన రాక అంతరార్థం గ్రహించిన ఆయన అపూర్వశక్తికెంతో అక్కజపడింది. చీరకొంగుతో చెక్కిళ్ళమీద ధారకట్టి ప్రవహించిన కన్నీరు తుడుచుకొన్నది. ఆచార్యుని ముఖంమీద ఏకాగ్రదృష్టి నిలిపి ఎడతెగని డగ్గుత్తికతో తన గోడు వెళ్ళబోసుకొన్నది:

"స్వామీ! మీవంటివారి దగ్గర నే నేమని విన్నవించుకోగలను! నా అన్నవాళ్ళ నందరిని కాదని వారి



వెంట పడి ఇక్కడికి వచ్చాను. కొంతకాలం వరకు నా కే లోటు కనబడలేదు. వారు వచ్చేంతో ఆప్యాయంగా కళ్ల కద్దుకుని ఆదరించారు. కాని ఇటీవల వారి కింటమాటే పట్టడం లేదు. ఎన్నెన్ని విధాల మొత్తుకున్నా నామాట చెవి కెక్కనీయడం లేదు. పొద్దస్తమానము మీమీదే వారి దృష్టి. తండ్రి వంటి మీలాంటివారితో కాక నా కష్టసుఖా లింకెవరితో మనవి చేసుకోగలను! ఇక వారు నామానాన నన్ను విడిచిపెట్టి మఠంలో చేరిపోతారేమో అని భయపడుతున్నాను. తమ రొక్కసారి వారిని కొంచెం మందలిస్తే చాలు! నా కింతకన్న విన్నవించుకోవలసినదేది లేదు.”

తన అభ్యర్థన విని రామానుజయతి ఏకాగ్ర దృష్టితో ఏదో ఆలోచిస్తున్నారని హేమసుందరి గ్రహించుకొన్నది. కోరిక నెరవేరకపోదని కొంచెం ధైర్యపడింది. అంతలోనే రామానుజుని ప్రశాంత గంభీర కంఠధ్వని వినిపించింది:

“ఇక్కడ ఉన్నంతసేపు అతడు నా శిష్యుల దగ్గర ద్రావిడ పాశురాలు కొన్ని నేర్చుకొంటున్నాడు. ఇక మిగిలిన సమయాలలో స్వామిని సేవించుకొంటూ అందరిచేత భావానిపించుకొంటున్నాడు. ఇందుచేత ఇంటిదగ్గర ఉండడాని కతనికి బొత్తిగా తీరిక చిక్కడంలేదేమో!.... పోనీ నీ మీద బొత్తిగా ఇష్టం లేదనుకొన్నప్పుడు ...... తిరిగి నిచుళాపురం వెళ్లిపోవచ్చునుకదా! ఇంటిదగ్గర నీకే విధమయిన లోటు ఉండదుగదా! మరి ఎందుకింత ఆందోళన?’

ఆ ప్రశ్న విన్న తరువాత హేమసుందరి గొంతెండిపోయింది. మాట తడబడింది! ఏమేమో వెళ్లబోసుకోవాలని ఎంతయినా ఆత్రపడింది. కాని ఏమాత్రము సాధ్యపడలేదు. రంగనాయకుని విడిచిపెట్టి తిరిగి ఇంటికి వెళ్లిపోవలసినదని ఆజ్ఞాపిస్తున్నారని గ్రహించుకొన్నది. అతనిని ఒక్కసారి మందలించి మంచిబుద్ధి చెప్పవలసినదని ప్రాధేయపడింది. కాని అవంతయినా ప్రయోజనం కలుగలేదు. ‘అయ్యో! పుట్టెడాశతో ఇక్కడికి వచ్చానే! రామానుజు లెంతో జాలిగుండె కలవారని ఆయన అన్నారే! ఇదేమిటి? చిట్టచివరి కింత కఠినంగా మాట్లాడుతున్నారు!’ అని రవంతసేపు మథన పడింది. అకస్మాత్తుగా ముంచుకొని వస్తున్న దుఃఖావేశం గుండెలోనే చిక్కబట్టుకొని లోలోపలే అణగించివేసుకొన్నది. దోసిలికట్టి తిరిగి దీనాతిదీన స్వరంతో ప్రాధేయపడింది:

‘మీవంటి మహనీయులే ఈవిధంగా సెలవిచ్చిన తరవాత మరి నే నేమని విన్నవించుకోగలను. ఇక వేరే దిక్కులేక మీ పాదాలే నమ్ముకొని గంపెడాశతో ఇక్కడికి వచ్చాను. అన్ని తెలిసిన తమ సన్నిధిని నేనేమని మొరపెట్టుకోగలను! తమ దయ

విశాలనేత్రాలు

వల్ల వారికి తిరిగి నామీద ఆదరం కలిగితే సరేసరి! లేకపోతే నేనిక నిచుళాపురం పోదలుచుకోలేదు. వారికే బరువైనప్పుడు మరి నేను బ్రతికిఉంటే మాత్రం ప్రయోజన మేమిటి? తమవంటివారికే దయ కలగనప్పుడు ఇక నా కావేరి తల్లి ఒక్కటే దిక్కు!’

ఆ ప్రతి సమాధానం విన్న మరికొంతసేపటి వరకు ఆ యతీశ్వరుని నోట మాటే వెలువడలేదు. తిరిగి నిశ్చలదృష్టితో ఆమె ముఖవైఖరి పరిశీలించి చల్లని పలుకులతో సమాశ్వాసించాడు:

‘తప్పు! తల్లీ! అలాగ మాట్లాడకూడదు! ఇంతకి ఆ శ్రీరంగశాయి సంకల్పం ఎటువైపు తిరుగుతున్నదో ఎవరు చెప్పగలరు? కొంచెం ఓరిమి వహించి ప్రతిదినము సాయంకాలం స్వామిని సేవించుకొని మనసారా ధ్యానించుకో! ఆ కృపానిధి

కొత్తగా హైదరాబాదు వచ్చి డబుల్ డెక్కర్ లో ప్రయాణం చేయబోయిన ఒక అమాయిక పాటకజనుని ప్రశ్న
“ఈ కింది బస్సు యాడికి బోతదీ. మీాదది యాడికి బోతది_”
పి. వి. కృష్ణమూర్తి, (సికింద్రాబాదు)

పాదపద్మా లాశ్రయించినవారి కెన్నడు అశుభం కలగలేదు. అనవసరంగా ఆరాటపడి కుంగి కృశించి నందువల్ల ప్రయోజనమేమి ఉన్నది!’

ఆ ఓదార్పుతో హేమసుందరి కొంచెం తేరుకొన్నది. కాని ఆయన కొంచెం మందలిస్తే రంగనాయకుడు బాగా దారిని పడగలడని ఆమె ఎంతో ఆశించింది. అదే నిరీక్షతో అక్కడికి వచ్చింది. కాని ఆయన నోట అటువంటి మాటే వెలువడలేదు! అందుచేత కొంచెం తలవంచుకొని బాగా తటపటాయిస్తూ తన లోలోపలి కోరిక వెల్లడించింది:

‘తప్పక ప్రతిదినము స్వామిని సేవించుకొంటాను. అయితే తమ రొక్కసారి వారిని కొంచెం మందలిస్తే ......’

అంతలోనే రామానుజుని పెదవులపై దరహసితం తరళించింది:

‘అమ్మా! మానవమాత్రులం, మనవల్ల ఏమవుతుంది? అంతా ఆ స్వామి దయ! ఇంతకి ఏది ఎలాగ జరగవలసి ఉంటే అది అలాగ జరుగుతుంది. అయితే ఇక్కడ అనవసరంగా కాలక్షేపం కానీయవద్దని అతనితో అంటానులే. దానికేమి!’

రామానుజుని ముఖతః హేమ మనసారా ఆశించిన ప్రతిసమాధానం రాలేదు. ప్రతి మాటా బాగా తూచి తూచి వాడిన, ‘ఇక్కడ అనవసరంగా కాలక్షేపం కానీయవద్దని అతనితో అంటానులే దానికేమి!’ అన్న ప్రత్యుత్తరం మాత్రమే వెలువడింది. అది ఆమె కేమాత్రము సంతృప్తి కలిగించలేదు! అయినా మరి చేయగలిగినదేది లేక ఉసూరుమని విశ్వసించి రామానుజుని కెంతో భక్తితో సాగిలపడి నమస్కరించి సెలవు తీసుకుని తన భవంతికి తరలిపోయింది.

ఆమె అక్కడికి రాకపూర్వమే రంగనాయకు డింటికి చేరుకొన్నాడు. వీధిగుమ్మంలో హేమ కనబడకపోయేసరికి అతనికి కొంచెం ఆశ్చర్యం వేసింది. అంతలోనే దాసి అతనిని సమీపించి ‘ఇప్పుడే వస్తానని చెప్పి అమ్మగా రెక్కడికో వెళ్లారు బాబూ! ఎందుచేతనోగాని ఇంకా రాలేదు మరి!’ అన్నది.

‘మిట్టమధ్యాహ్నవేళ ఇరుగుపొరుగుల ఇళ్లకు వెళ్లడం హేమ కలవాటులేదే! ఎక్కడికి వెళ్లింది చెప్మా!’ అని వితర్కించుకొన్నాడు రంగనాయకు డెంతో ఆశ్చర్యపడి.

మరికొంతసేపటికి హేమ ఇంటిలో అడుగు పెట్టింది. రంగనాయకుడు ఆమె కెదురుగా వెళ్లి కొంచెం తటపటాయిస్తూ ఎంతో ఆత్రంగా అడిగాడు:

‘ఎక్కడికి వెళ్లావు హేమా!’

‘పొద్దుటినించి ఏమీ తోచక ఒకసారి మఠానికి వెళ్లి రామానుజుల దర్శనం చేసుకుని వచ్చాను.’

హేమసుందరి తల వంచుకొని ఎంతో ముభావంగా సమాధానం చెప్పింది. తమ కుటుంబం గొడవ హేమ ఆయన దగ్గర వెళ్లబోసుకొని ఉండవచ్చునని రంగనాయకు డనుమానించాడు. కాని ఆ భావం రవంతయినా వ్యక్తం కానీయలేదు. పైగా ఆత్మీయత ఉట్టిపడుతున్న ప్రసన్న వైఖరితో ప్రశ్నించాడు:

‘నాతో రమ్మంటే ఎప్పుడు వచ్చావు కాదుగదా! .... సరేలే, దీనికేమిగాని ఇంతకి ఏమన్నారాయన?’

మఠంలో జరిగిన వివరాలన్ని తెలుసుకోవాలని అతడెంతో ఆత్రపడ్డాడు. అనేక విధాల ప్రశ్నించాడు. అయితే హేమ ఆ వివరాలేవి రంగనాయకుని కెరిగించలేదు.

‘అనడానికేమి ఉంది? వారి దర్శనం చేసుకుని ప్రసాదం తీసుకున్నాను. ప్రతిదినము సాయంకాలం స్వామి దర్శనానికి వెళ్లమన్నారు. అంతే!’

రంగనాయకుని కా ప్రత్యుత్తరం కొంతవరకు సంతృప్తి కలిగించకపోలేదు. అందుచేత దినదినము తప్పక దేవాలయానికి వెళ్లవలసినదని ప్రోత్సహించాడు. ఆనాటినించి అతని రాకపోకలను గురించి ఆమె ఎన్నడు ప్రశ్నించలేదు. లోలోపల ఎంతగా మథనపడుతున్నా పైపైకి చిరునవ్వు తొంగలింపులతోనే ప్రత్యుత్తరా లిచ్చింది. హేమ

కొండంత ఆశతో రామానుజయతిని సందర్శించింది. ఆయన ఏ సంగతి ఇదమిత్థమని విస్పష్టంగా తేల్చి చెప్పలేదు. అందుచేత రంగనాయకు డిప్పటి కయినా తనని దిక్కులేనిదానిని చేసి తన దారిని తాను తరలిపోగలడేమో అని లోలోపల చాలా భయపడింది. అందుచేత ఏవిధంగా నయినా అతని మనస్సు నొప్పించడంవల్ల వ్యవహారం మరింతగా ముదిరి చెయ్యిదాటి పోగలదేమో అని ఆందోళన పడింది. కనకనే స్వామిని సేవించుకోవలసినదన్న రామానుజుని ఆనతి అక్షరశః శిరసావహించింది. ప్రతిదినమూ ఫల పుష్పాలతో అర్చన జరిపించింది. అర్చకులందరు వెళ్లిపోయేవేళ సమీపించినా స్వామి సమక్షంలో ప్రగాఢ భక్తితో సాగిలపడి దోసిలికట్టి తన దుర్భర మనోవేదన వెళ్లబోసుకొన్నది. దిక్కులేని దీనురాలికి రవంత దారి చూపించి ఆదుకుని కాపాడవలసినదని ప్రార్థేయపడింది.

—ఇంకా ఉంది.



రాజధాని కబుర్లు

16—వ పేజీతరువాయి

పుడుతుంది. అలాంటి సౌకడలేమి హైదరాబాదు పట్నంలో గోచరించటంలా. రోజురోజుకు రోత పుట్టిపోతోంది. డ్రైనేజ్ లేని పట్నాల్లో ఉన్న అసహ్యాపు దృశ్యాలన్నీ కనబడుతున్నాయి. ఏదో శాస్త్రం చెప్పినట్టు ఇక్కడుండేవాళ్ళు, ఏవో కారణాలు చెప్పుకుని సరిపెట్టుకున్నా, బైటనుంచి వచ్చేవాళ్ళు యీ పట్నాని చూసి ఏమనుకుంటారో అనే బాధ కలుగుతోంది. అయితే దీనికి బాధ్యత కేవలం మునిసిపాలిటీవారిదీ, ప్రభుత్వంవారిదీ అని సంతృప్తిపడితే లాభంలేదు. పౌరులమీద కూడా ఈ గురుతరమైన బాధ్యత ఉంది. మూలంగా పట్నంయొక్క ఆకృతి అందంగానూ, నిర్మలంగానూ ఉంచటానికి తగిన ప్లాను వెయ్యాలసిన బాధ్యత మునిసిపాలిటీవారిమీద, ప్రభుత్వంవారిమీద ఉన్న మాట వాస్తవమే! ఎన్ని బందోబస్తులు చేసినా పౌరులు తమది కూడా బాధ్యత ఉన్నదని గుర్తించిన నాడే ఇది సాధ్యం అవుతుంది. కాని దురదృష్ట వశాత్తు, 'సివిక్‌నెస్సె'లేదు; క్రమశిక్షణా లేదు. ఎవరో మనకు కనుపించని వ్యక్తులు చెయ్యాలసినవిగా—తమ బాధ్యతల్నే అనుకుంటారు. ఇది కేవలం ఎవరిమీదా దూషణ కాదు. స్వాతంత్ర్యానంతరం నల్లవాళ్ల పాలనలో ఏర్పడ్డ దుస్థితి.

ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంలో హైదరాబాద్ 'రెడీమేడ్ కేపిటల్' అని అందరూ మురిసిపోయిన మాట వాస్తవమే! ఉన్న సౌకర్యాలను సద్వినియోగపర్చుకుంటూ, లోపాల్ని సరిదిద్దుకుంటూ, ఇంకా కొత్త కొత్త అభివృద్ధుల్ని సాధించాలనే దీక్షతో ఉంటే, పట్నం యొక్క స్థాయి, ప్రత్యేకతలు నిలుస్తాయి. చూడతగ్గ దృశ్యాలు ఎన్నో ఉన్నాయి. ఫలక్‌నామా భవనం ఉంది. మక్కామసీదు, చార్‌మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం ఉన్నాయి. ఇవన్నీ పట్నంలోనే; పట్నందాటి వెళితే గోలకొండ శిథిలాలు చరిత్రప్రసిద్ధమై ఉన్నాయి. టూరిస్ట్‌లను ఆకర్షించటానికి అనువైన ప్రదేశమే! వారికి తగిన సదుపాయాలు కలిగిస్తూ, పట్నాన్ని అందంగా, ఆకర్షవంతంగా ఉంచాలిగా మరి!

ఈమధ్య వచ్చిపడ్డ భారీ వర్షాలవలన కొన్ని మురికివాడలు కొట్టుకుపోయినాయి. చాలామంది నిరాశ్రయులయ్యారు. వీరిపట్ల సానుభూతి తెలుపుతూ పండిట్ నెహ్రూ, హైదరాబాద్‌కు 45,000 రూపాయలు పంపుతూ మేయర్‌గారి పేరిట లేఖ వ్రాశారు. మురికివాడలు కొట్టుకు పోవటంవలన ఇప్పుడొక సదవకాశము ఏర్పడింది. మళ్లీ అలాంటివాటి నిర్మాణానికి పూనుకోకుండా వాటి స్థానే గట్టిఇళ్ళు నిర్మించి, అవసరమయితే రెండు, మూడు అంతస్థులవైనా సరే—నిరాశ్రయులకు పునరావాసం కల్పిస్తూ, పిల్లలకు ఆట స్థలాలు మధ్యమధ్య నిర్మించాలని పండిట్ నెహ్రూ ఖచ్చితంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పట్నం అందంగా రూపొందాలంటే ఏవిధంగా ఉంటే బాగుంటుందో ఆయన సూచన చేశారు. మేయరుగారు కూడా విరాళాలకోసం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వారుకూడా దీనియందు శ్రద్ధ కనపరుస్తున్నట్లు ఉంది. ప్రజలు, ప్రభుత్వం తలుచుకుంటే సాధించలేని దేముంది కనక!

* * *

విదేశాల్నుంచి ఏ ప్రముఖ వ్యక్తి వచ్చినా, ఆయన 'టూర్ ప్రోగ్రాం'లో అటు బొంబాయి ఉంటుంది; ఇటు మద్రాసు ఉంటుంది కాని, మధ్యనున్న హైద్రాబాద్ మాత్రం ఉండదు. అదేంచిత్రమో మరి! ఎలిజబెత్‌రాణి ఈ దేశం సందర్శించినప్పుడూ, కెన్నెడీ సతీమణి వచ్చినప్పుడూ కూడా, ఈ పట్నానికి వారలను రప్పిద్దామని ప్రయత్నాలు జరిగినాయట. ఎందుచేతనో, వాళ్ళు రావటం మాత్రం పడలేదు. యూరీ గగారిన్ మన దేశం వచ్చినప్పుడు మాత్రం పట్టుబట్టి ఎట్లాగయితేనేం హైద్రాబాద్ తీసుకు వచ్చారు. తెల్లారి లేస్తే రకరకాల దేశాల్నుంచి ఎవరో ఒకరు ఢిల్లీలో వాలుతూనే ఉంటారు. వాళ్ళందర్నీ ఈ పట్నాలన్నీ తిప్పటం కూడా తలనొప్పిగానే ఉంటుంది.

అయితే ఒక దేశానికి అధినేత వచ్చినప్పుడు మాత్రం వారిని ముఖ్య—పట్నాలకు తీసుకువెళ్లటం, అక్కడి ప్రజలతో పరిచయం చేయటం కనీస ధర్మం. ఫలానా వ్యక్తి వస్తున్నారని తెలియగానే, ఆ వ్యక్తియొక్క ప్రాముఖ్యత, ఆ దేశంయొక్క విశిష్టత తెలియపరుస్తూ తగినంత ప్రచారం చేసినప్పుడే ఆయన రాకకు సార్థకం ఉంటుంది. ప్రజలు కూడా ఆనందాతిశయాలతో ఆహ్వానించటానికి తమంతట తామే ముందుకు వస్తారు. అంతేగాని, మలయా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ వస్తున్నారు; బేగంపేటకు స్పెషల్ బస్సులు కూడా వేశాము; ప్రజలు తండోపతండాలుగా వచ్చి, వారిని, వారి బృందాన్ని ఆహ్వానించమంటే ఏమంత ఆసక్తి రేకెత్తుతుంది! వారిని గురించి తెలిసినవారు, తెలుసుకున్నవారు ఎంతమంది! ప్రచారం—మాట అటుంచి, అడపా దడపా కొంతమందైనా బేగంపేట విమానాశ్రయానికి చేరుకునేవారే! అయితే ఇంకో అవాంతరం వచ్చింది. సాయంత్రం 3—30 గంటలకు వస్తారని ప్రకటనలో ఉంది. అయితే ఉదయం 11—45 గంటలకే విచ్చేశారు. వారి ప్రోగ్రాంలో ఏదో మార్పు వచ్చిఉంటుంది. ఇక్కడివాళ్లకు తెలీదు. సమయానికి కొంతమంది పత్రికా ప్రతినిధులు వెళ్లటానికే వీల్లేకపోయింది. పట్నమంతా హడావిడి చేశారు. ఆర్చిలు కట్టటమే కాకుండా, స్వాగత తోరణాలు వ్రేలాడదీశారు. అయితే చూద్దామనుకున్న ప్రజలు మాత్రం చూడలేకపోయారు.

మలయా ప్రధాని కమ్యూనిస్టుల వ్యతిరేకి. చైనా దురాక్రమణను తీవ్రంగా గర్హించారు. ఇంతవరకు మనమీద సానుభూతి ఉంది. మలయాలో లక్షదాకా తెలుగువారున్నారని వారితోపాటు వచ్చిన ఉద్యోగి ఒకరు తెలిపారు. వారికి మాతృభాషలో విద్య నేర్పించటానికి తగిన పాఠశాలలు కూడా ఉన్నాయని చెప్పారు. ఇది సంతోషించదగిన విషయమే! దూరదేశాన ఉన్నా, మాతృభాషపట్ల వారి ఆసక్తి, శ్రద్ధ మెచ్చుకోదగ్గవి. ఒక భాషా రాష్ట్రంలో ఇంకో భాష మాట్లాడేవారిని పరాయివారుగానూ, అనుమానాస్పదంగానూ చూస్తున్న మన దేశపు వాతావరణానికి, అక్కడి వాతావరణానికి ఉన్న అంతరం గమనించాల్సిందే! ★

యువ ప్రపంచం

స్త్రీవిద్య - దాని ప్రత్యేకత!

దేశములో ప్రతి సంవత్సరము కళాశాలలలో విద్యార్థినుల సంఖ్య ఎక్కువగుచున్నది. తలిదండ్రులు వేలకొలది ధనమును, స్త్రీలు వారి యొక్క కాలమును అనవసరముగా వ్యయము చేయుచున్నారు. నేటి కళాశాల విద్యయు, విశ్వవిద్యాలయముయొక్క విద్యయు స్త్రీలకు అనవసరము. ఎందుకనగా చాల మంది విద్యార్థినులు గృహిణులుగా మారిపోవుచున్నారు. సుమారు 4% మాత్రము ఉద్యోగములు చేయుచున్నారు. ఉద్యోగము చేయని స్త్రీలకు కళాశాలలో బోధింపబడు సైన్సు, ఎకనామిక్సు, కామర్సు, ఆర్ట్సు వృథాయే గాక, వారి సంసార జీవితములో నే మాత్రమును యుపయోగబడవు. ఇటువంటి నిరుపయోగమైన విద్యకొరకు శ్రమించుటకు బదులు ప్రత్యేక కళాశాలల్లో గృహశాస్త్రము, సంసార జీవితమును మరియు కుటుంబమును సమర్థవంతముగా తీర్చిదిద్దుకొను విద్యను నేర్పుటయవసరము. కళాశాలల్లో చదువుకొను స్త్రీలలో చాలమందికి కనీసము వంట చేయుటమైనను తెలియదు. అటువంటి స్త్రీలు సంసారములో ప్రవేశించి, కుటుంబ సంరక్షణ ఏమి చేయగలరు? అందుచేత స్త్రీలకు ప్రత్యేక కళాశాలల్లో వారికి భవిష్యత్తులో నుపయోగపడు విద్య నేర్పుట మంచిది.

కె. నర్సయ్య, (అమరవరము)

నేటి విద్యాస్థాయి ఒక విమర్శ


నేటి విద్యావిధానములో పూర్వపు విద్యావిధానము కన్నా చాలామార్పులు వచ్చినవి. ఆనాటి స్థాయి (Standard) కన్నా ఈనాటి స్థాయి తక్కువ. ఆనాటి స్కూల్‌ఫైనల్ చదువు, ఈనాటి బి. ఎ. సమానము! అవా దంత కట్టుదిట్టముగా, ప్రతి విషయము మనస్సునకు హత్తుకొనునట్లు బోధింపబడెడిదంటారు.

వేరెచ్చట జూచినను, ఇంగ్లీషు భాషకే ప్రాధాన్యము హెచ్చుగానున్నది. ఎచ్చటికి పోయినను, ఏ ఇతర భాషీయులతో సంభాషించవలెనన్ననూ పెక్కుమందికి తెలిసిన భాష ఇదియేకదా! వ్యావహారికమున గూడ నెక్కువగా నుపయోగించబడు, నుపయోగపడు భాష ఇదియేనని నా అభిప్రాయము. భాషయే ముఖ్యమా అందురేమో! ప్రస్తుత పరిస్థితులలో పెక్కుచోట్ల ప్రాముఖ్యముగ ఉన్న ది యాంగ్లభాషయే.

క్రిందటి సంచికలో ఒకరు వ్రాసినట్లు, ఆంధ్ర యూనివర్సిటీయందు ఇంగ్లీషు—బోధనాభాషా సమస్య జటిలముగనే యున్నది. సమగ్రమైన ఈ భాషాసాహిత్యము విద్యార్థుల కలవడుటలేదు. మొదటినుండియు తెలుగులోనే అన్నియు చదివి, ఒక్కసారిగా పి. యు. సి. కి రాగానే అన్నియు ఇంగ్లీషులోనే చదువవలసి వచ్చుటయు— అందును ఒకే సంవత్సరమున వివిధ శాస్త్రములు (Subjects) నేర్వవలయుననిన బహుకష్టము. మొదటి ఫారమునుండియు కొలదిగా ఇంగ్లీషు బోధింపబడుచున్ననూ, ఎస్. ఎస్. ఎల్. సి. వరకు పాఠ్య భాగములకు కలసినంత మాత్రమే బోధింపబడును గాని వ్యాకరణ సహితముగ సమగ్రమైనట్లు విద్యార్థులకు తగు విధముగ బోధింపబడుటలేదు. అట్లగా వ్యాకరణము అసలు బోధించుట లేదనికాదు. చెప్పినను, విద్యార్థులకు స్వంతముగా వ్రాయగల్గుటకు, సంభాషింప గలందుకు తగినంతగా ఉండదు. ఇట్లు పునాది బలములేనిదై, పై తరగతులకు (కాలేజీకి) వచ్చినమా, అచ్చట కూడ పాఠ్యభాగమునకు సంబంధించినంతవరకే బోధింపబడును గాని వ్యావహారిక పరిభాషాజ్ఞానమలవడుటలేదు.

మరియొక విషయ మేమనగా, నేడు బి. ఎ., బి. ఎస్‌సి. వంటి డిగ్రీలు తెచ్చుకొన్ననూ ఏ గుమాస్తాగిరియో, లేక బడిపంతులు ఉద్యోగము వంటివో చేయవలసి వచ్చుచున్నది. ఎన్నియో ఆశలు పెట్టుకుని డిగ్రీ సంపాదించినమా, ఈ ఉద్యోగములతో, చాలీ చాలని రాబడితో సంసారములు సాగించుట కష్టతర మగుచున్నది. ఇవియైనను అరుదుగ లభించును. ఇంకను పై చదువులు చదివినవారు కూడ, నిరుద్యోగ సమస్య హెచ్చుగా ఉన్న ఈ కాలములో, ఏదియో నొకటి దొరికిన చాలునని, ఏ ఉద్యోగము బనను చేయుచున్నారు. పైగా, చదివిన చదువునకు, చేయుచున్న ఉద్యోగమునకు ఒక్కొకప్పుడు సంబంధముండదు కూడ. కనుక నేటి ఈ దుస్థితి తొలగాలి.

ఎం. చెల్లాయి (ఒంగోలు) ★



"బి. జి. అనగా అంగరక్షకుడని అర్థం"

న్యూఢిల్లీ లేఖ

8-వ పేజీ తరువాయి

అమెరికాలో ఇప్పుడు భారతదేశంపట్ల శ్రద్ధ గత ఐదేళ్ల క్రిందటికన్న విపరీతంగా పెరిగినట్లు నాకు కన్పించింది. చాలామంది చైనా దురాక్రమణను భారత—నేపాల్ సంబంధాలనుగూర్చి—ఆ! అన్నట్లు కృష్ణమీనన్‌నుగూర్చి కూడా ప్రశ్నించారు. గోవా నించిపోర్చుగీస్‌పోయిందేఅని కంట తడిపెట్టేవాడొక్కడూ కన్పడలా అమెరికా మొత్తంమీద! కాని వాళ్ళ ఆవేదనంతా ఒక్క విషయంలోనే—ఏ పరిస్థితుల్లోనైనా శాంతిని, అహింసను విడనాడరాదని పాశ్చాత్య ప్రపంచానికి పాఠాలు నేర్పిన శ్రీనెహ్రూయే తమ పాఠాలకు వ్యతిరేకంగా నడుచుకున్నారే అని. భారత ప్రధాని మాటలకు, గోవా విషయంలో ఆయన చేతలకు పొలిక లేదనే వాళ్ళు బాధపడుతున్నారు.

అమెరికన్లు మొహమాటంలేని మనుషులు. మనం డల్లెస్‌పట్ల ఎలా విముఖులమో భారతీయుల్లో కొంతమందికి శ్రీకృష్ణమీనన్ ఎలాఇష్టుడుకాడోఅలాగే కృష్ణమీనన్ అంటే తమకు కూడా సద్భావం లేదన్న విషయం వాళ్లెప్పుడూ దాచుకోలేదు. ఆయన అనుసరించే పాశ్చాత్య వ్యతిరేకపద్ధతులు నచ్చనివాళ్ళు అమెరికాలో చాలామంది ఉన్నారు... ఆయన ఆచరణ అంతా భారతదేశ సంక్షేమానికే ఐతే సరిపెట్టుకుపోయే వాళ్ళమో. భారతదేశం తన పొరుగుదేశాలనుండి ఏకాకిగా ఉండటానికి బాధ్యులు కృష్ణమీనన్ అని వాళ్ళు అనుకుంటున్నారు.

అసలు భారతీయుల దృష్టి అంతసీ, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అనుమతిమీదనే కృష్ణమీనన్ భారతదేశంను పాశ్చాత్యులనుంచి దూరంగా విడదీయగల్గాడనీ, అలా జరక్కపోతేఅది భారత తాటస్థ్యానికే దారి తీస్తుందని కూడా వాళ్ళు నిర్మొహమాటంగా ఒప్పేసుకుంటారు.


మిగ్ విమానాల కొనుగోలు విషయంలోమాత్రం భారతదేశమంటే తమ దేశంలో తీవ్ర అసంతృప్తి ఉందన్న విషయాన్ని అమెరికనులు దాచుకోటంలేదు. ఐకాయిలు తీర్చే ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, గోధుమలు కావాలని, పంచదార అమ్మాలనుకున్నప్పుడూ అమెరికాను భారతదేశంఅర్థించేది. అలాగే ఇప్పుడు కూడా భారతదేశం శబ్దవేగాధి గామి విమానాలు అమ్మమని, వాటి ధర చెప్పమని అమెరికాను అడిగి ఉండాల్సిందని అనుకుంటున్నారు. భారతదేశంలో శబ్దవేగాధిగామి విమానాల తయారు చేయటమనేది అమెరికాకు కొంచెం ఇబ్బందిగా ఉంటుంది కనుకనే కృష్ణమీనన్ మిగ్ కొనుగోలు విషయాన్నంతగా ప్రస్తావించక, కేవలం భారత్‌లో మిగ్ విమానాల తయారీగూర్చి మాత్రమే హొక్కి చెప్పటం జరిగింది. అయితే భారత దేశంలో ఈ విమానాలు తయారయ్యేనాటికి అంటే రెండేళ్ళ తర్వాత సోవియెట్ యూనియన్ కూడా అంతకన్న మంచి విమానాలు సమకూర్చుకుంటుందన్న విషయాన్ని ఆయనపూర్తిగా మర్చిపోయారు. పైగా చైనా కూడా మిగ్ విమానాలనే వాడుతోంది. ప్రస్తుతం నేఫా ప్రాంతంలోని అలజడులు యుద్ధంగా మారితే చైనీయులకు మన విమానాల రహస్యం, తెలిసిపోతుంది.

భారత దేశానికి సహాయం చేయటమనేది అమెరికనులకు ఇంకో సమస్య. భారతదేశంలో మాదిరిగానే ఇక్కడా కొంతమంది కృష్ణమీనన్‌లు, కమ్యూనిస్టులు, తదితర పత్రికలూ ఉన్నాయి. కనుక ఓ స్వతంత్ర దేశమైన అమెరికాలో భారత వ్యతిరేకులైన సెనెటర్లు ఎక్కువగా ఉన్నారన్నా మనం బాధ పడకూడదు. అందుకే వాళ్ళకు, చాలామంది సెనటర్లు చేసిన మంచి పనులు, సెనెటర్ కూపర్ చేసిన పనులు కూడా అంతగా జ్ఞాపకం ఉండటం లేదు.

భారతదేశంతో సంబంధాలు ఇలా ఎగుడు దిగుడుగా ఉంటున్నా, అమెరికా తన మామూలు పద్ధతిలోనే భారతదేశానికి సహాయం చేస్తూనేఉంది. గత వసంత కాలంలో జరిగిన రాజ్యసభలో ప్రధానమంత్రి ప్రసంగంపై అమెరికా ప్రభుత్వంలోని ముఖ్య అధికార్లెవరూ వ్యాఖ్యానించలేదు.

ఇదే సమస్యను ఇంకో కోణంనుంచి పరిశీలించాల్సి ఉంటుంది. ప్రస్తుతం భారతదేశంను కించపరుస్తూ, చైనాపట్ల మొగ్గు చూపుతూ ఉన్న నేపాల్, ఇంకా అలాగే ప్రవర్తిస్తే, భారత ప్రభుత్వం నేపాల్‌కు పైవిధంగా నిర్నిరోధంగా సహాయం చేస్తుందా? అప్పుడు మన ప్రజలు పరిస్థితులకు తగినంతమాత్రమే సహాయాన్ని నేపాల్‌కు ఇవ్వమని అనవచ్చు. మరి, అమెరికా వ్యతిరేకత మనదేశంలో ప్రబలుతున్న రోజుల్లో కూడా అమెరికా అన్నిటికీ అతీతంగా నిలిచి భారతదేశానికి సహాయం చేసింది.

ఈ విషయంలో అమెరికాలో మన దేశంపట్ల సుహృద్భావం కలిగించి మన ఇప్పటి సహాయాలకు పునాది వేసేందుకు అక్కడి మన రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిర్విరామ కృషికి నిజంగా మనం కృతజ్ఞతను చెప్పుకోవాలి. తమ తమ ఉద్యోగ విధులను సక్రమంగా నిర్వర్తించి మన దేశానికి అనన్యమైన సేవ చేసిన మన రాయబారులు శ్రీయుతులు బి. కె. నెహ్రూ, కె. బి. లాల్‌లు ఇప్పుడు విదేశీ వ్యవహారాలకు దూరంగా ఉన్నారన్న విషయం గమనించదగ్గది. వాణిజ్య దృష్ట్యా మన వైదేశికశాఖ సేవలు అమోఘంగా ఉన్నాయి. ఎంత సేపో చెప్పలేంగాని, ఎగుమతుల వర్తకం పూర్తిగా అడుగంటిపోయింది. ఇంక ప్రచార శాఖంటారా! ఇది దానికన్న మహా ఘనమైంది. భారత దేశం ఏం చెప్తున్నదో ఎవరికీ తెలియటంలేదు! దౌత్య రీత్యా చూస్తే భారత దేశానికి చుట్టుపట్లలో మిత్రులేలేరు. మంచి ఖరీదుగల అమెరికన్, జర్మన్, బ్రిటీషు తయారీ కార్లలో తిరిగేవారిసేవ ఇలా ఉంది. అన్ని తరగతి మనుషులకు సవిచోసేవాళ్ళు చూపే మొహం మొత్తిందిట!



కొత్త సుడికట్టు-13

అడ్డం :

1. గడ్డి తిన్న తర్వాత ఏం చేస్తాయి ?
3. మీనము.
6. నక్షత్రక్రమములో ఒక కాలపరిమాణము.
8. సామ్యము.
9. తాలూకు !
11. అయిదయిదులు.
13. పూవులు తయారుచేసేది.
14. వానకు సంబంధించినది.
16. ప్రాయము.
19. ఒక రకం పుట్టం.
20. గ్రామంలో ఉత్సవం.
21. గులాబి చెట్టుకి ఉంటుంది.
22. దయ.

నిలువు :

2. మహిమమా ?
4. ఒకప్పుడు మొగ్గినవాడు.
5. మానె.
7. ఇంటిపైన ఉండవచ్చు.
10. రెక్క.
11. పిలక.
12. సంగాయుకి రుచి రావచ్చు !
13. కథను తీసుకురారు.
15. ముంచి దూరము !
16. కొండచిమిదులు.
17. సంకర మొదటి సీకు
18. విపరీధి !

12-వ కొత్త సుడికట్టుకు జవాబులు.

అడ్డం

1. మావటి, 3. ఆశ, 7. భవాని. 9. పదవి, 11. పురము, 13. దయ, 14. మామ, 15. ఏలిక, 17. పొదుపు, 19. గళాసు, 20. పుల, 21. వస్తువు,

నిలువు

2. విభవము, 4. ఆపద, 5. అడవి, 6. తూపు, 8. నిదపమగ, 10. పెద్ద పులి, 12. రక్కసుడు, 15. ఏసు క్రీస్తు, 16. కల్ల, 17. పొగరు, 18. పులుపు.

★

కథ కాని కథల రచయితలకు

విజ్ఞప్తి

రచయితలీ శీర్షికకు కేవలం 'హాస్య సంఘటనల'నే పంపుతున్నారు. నిత్యజీవితంలో చిత్రవిచిత్రాలైన సంఘటనలెన్నో తటస్థిస్తూ ఉంటాయి. వాటిని గురించి కూడా వ్రాస్తే బాగుంటుందని రచయితలకు మనవిచేస్తున్నాము.

చైనా దురాక్రమణ...

15-వ పేజీ తరువాయి

చిరునవ్వుతో ఎదుర్కోగల మన ధైర్యంగూర్చి చైనాకి ఇప్పటికి తెలియకపోతే బ్రిటన్‌ను అడిగి తెలుసుకోవటం మంచిది. అలాంటి భారత దేశానికి ఆయుధాలను నిర్నిబంధంగా బ్రిటన్, అమెరికా తదితర పాశ్చాత్య దేశాలు ఇచ్చి సహాయపడుతున్నాయంటే, చైనా లాంటి 'సామ్రాజ్యవాద కమ్యూనిస్టు' దేశం వల్ల తమ ఉనికికే ప్రమాదంవున్నదని భయపడుతున్నారన్నమాట.

మరి అలాంటి చైనా మన సరిహద్దులకు చేరువగా సైన్యాన్ని, సమీకరిస్తుంటే మన ప్రభుత్వం తగినంతగా ఆయత్తంకాక, సుమారు రెండువేలమంది దేశభక్తులను వీరస్వర్గానికి సులభంగా పంపింది. యుద్ధమనేది బంతులాటని ఎవరూ అనటంలేదు. సుమారు 60 కోట్లకు పైగా జనాభాగల దేశం పొరుగు దేశంతో తగాదా పెట్టుకున్నప్పుడు ప్రత్యర్థిదేశం తనసరిహద్దులను తగినంత బలగంతో కట్టుదిట్టం చేసుకోనక్కర్లేదా అనేదే ప్రశ్న. పైగా శత్రుశక్తిని తక్కువ అంచనా వేశాం అనటం ఇంకో అసందర్భం. అహింసఅంటే ఆత్మసంరక్షణ విసర్జన అనే అభిప్రాయాన్ని భారత దేశం ఎంతత్వరగా వదులుకొంటే అంత మంచిది. ఈనాటికైనా ప్రభుత్వం కనులు తెరిచి ఆత్మగౌరవమంటూ ఉన్న ప్రతివ్యక్తి భారతప్రభుత్వ బంగారు భవిష్యత్తు సర్వతంత్ర స్వాతంత్ర్య సంరక్షణకు కంకణం కట్టుకోవటం ఎంతైనా హర్షించదగ్గది. ఆత్మగౌరవమంటూ ఉన్న ప్రతివ్యక్తి భారతప్రభుత్వ వాదాన్నే బలపరుస్తాడనేది వివిధ దేశాల నాయకులు చేస్తున్న ప్రసంగాలవల్ల తేలిపోయింది.

చైనా ఏ ఉద్దేశ్యంతో మిత్రద్రోహానికి పాల్పడ్డా, భారత దేశం ఏ ఉద్దేశ్యంతో చైనా దురాక్రమణ వల్ల మనకు ఎన్నో ఉపకారాలు జరిగాయనిపిస్తున్నది.

దేశంలో మొట్టమొదటిసారిగా వివిధ రాజకీయపక్షాలు—ఆఖరికి దేశ విభజన కోరే డి. యం. కే. పక్షంతో సహా, తమ తమ భేదాలు మరిచిపోయి, ఇప్పుడు తన, మన ధనాలతో దేశాన్ని ప్రభుత్వానికి అండగా నిల్చే సదవకాశం కల్గింది.

భారతీయులు అహింస చెప్పటంలోనే కాదు. మాతృదేశ సంరక్షణలో కూడా సమర్థులని, కనికరమే గాక ప్రళయకాల రౌద్రం కూడా గల్గినవారని ప్రపంచానికి మరొకసారి హెచ్చరించే అపూర్వ అవకాశాన్ని కల్గించిన చైనాకు వీరోచితంగా కృతజ్ఞత చెప్పకొనేందుకు దేశంలో అందరూ వయోభేదంలేకుండా సైనికశక్తిగా రూపొందే ఉత్తేజంతో, ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు. ఇంతకన్నా మంచి మేలు ఇంకేం కావాలి?

మాతృదేశాన్ని సంరక్షించుకొనేందుకు భారతదేశ ప్రజలు తమ ప్రభుత్వానికి అండగావుంటారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభుత్వం ప్రభుత్వమే ప్రజలు. ఈ సత్యం నిరంకుశదేశం చైనాకు ఎలా అర్థం ఔతుంది? అలా అర్థం చెప్పాల్సిన బాధ్యత ప్రతి భారతీయుని మీద ఇప్పుడు ఉంది. ☆

నాగరాజ్.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Stree, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.